అమ్మవారికి కుంకుమార్చన

శ్రావణమాసం పురస్కరించుకుని వరలక్ష్మీవ్రతం సందర్భంగా ముందస్తుగా గురువారం త్రిపురాంతకంలోని శ్రీ బాల త్రిపురసుందరీదేవి అమ్మవారికి మహిళలు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. - త్రిపురాంతకం, ఆంధ్రజ్యోతి



పెద్దారవీడులో వైసీపీకి బీటలు

'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'కి 8 మంది సర్పంచులు, ఎంపీటీసీలు డుమ్మా

పెద్దారవీడు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో 2024 ఎన్నికలలో వైసీపీ గెలుపునకు కారణమైన పెద్దారవీడు మండలంలో వైసీపీకి బీటలు పడ్డాయి. ప్రతిపక్ష హోదా కూడా లేని వైసీపీ నాయకులు పథకాల అమలుపై ప్రజలలో వ్యతిరేకత తీసుకువచ్చేందుకు బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. అందులో భాగంగా వైపాలెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండలాల వారీగా పార్టీ శ్రేణులను సేకరించి నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేసేందుకు కార్యక్రమాలను రూపొందించారు. ఆయా కార్యక్రమాలలో భాగంగా గురువారం పెద్దారవీడులో 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. కానీ నియోజకవర్గంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ అనుచరులుగా ఉన్న వైసీపీ నాయకులకు, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వర్గీయులకు ఉన్న విభేదాల కారణంగా సుమారు 50 శాతం మంది నాయకులు కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. దీంతో కార్యక్రమం విఫలమైందని వైసీపీ నాయకులే విమర్శించుకోవడం చర్చనీయాంశమైంది.

8 మంది సర్పంచులు, నాయకులు గైర్హాజర్

పెద్దారవీడులో నిర్వహించిన బాబూ ష్యూరిటీ..మోసం గ్యారెంటీ కార్యక్రమం ఫ్లాప్ కావడంపై వైసీపీ నాయకుల్లో అంతర్మథనం ప్రారంభమైందని చెప్పవచ్చు. క్షేత్రస్థాయిలో వైసీపీ పథకాల అమలుకు కృషి చేసిన నాయకులకు, పార్టీలో పదవుల పేరుతో అధికార దర్పం ప్రదర్శించిన వారికి మధ్య నెలకొన్న అంతరంతోనే గురువారం జరిగిన కార్యక్రమం విఫలమైందని ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పెద్దారవీడులో గురువారం జరిగిన కార్యక్రమానికి వైసీపీకి చెందిన 8 మంది సర్పంచులు, పార్టీ నాయకులు, ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరుకావడం పార్టీ అధినాయకత్వంపై వారికున్న వ్యతిరేకత స్పష్టమవుతోంది. మండలంలోని 19 పంచాయతీలలో తోకపల్లి సర్పంచ్ తోకపల్లి మల్లేశ్వరి, తంగిరాలపల్లి సర్పంచ్ తోకల నాగమల్లేశ్వరి, కొత్తపల్లి సర్పంచ్ వెన్నా సంజీవరాణి, రేగుమానుపల్లి సర్పంచ్ పాలగిరి రామంజనేయరెడ్డి, పుచ్చకాయలపల్లి సర్పంచ్ వజ్రాల రామలక్ష్మమ్మ, సానికవరం సర్పంచ్ మూలా రమణారెడ్డి, కంభంపాడు సర్పంచ్ బెజవాడ ఆదాం సుంకేసుల సర్పంచ్ రమేష్ కార్యక్రమానికి ముఖం చాటేశారు. పెద్దారవీడు, సానికవరం, బద్వీటి చెర్లోపల్లి ఎంపీటీసీ సభ్యులు కూడా గైర్హాజరయ్యారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గొబ్బూరు చెందిన ఏలూరి వెంకట నారాయణరెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి తోకల ఆవులయ్య, మాజీ ఎంపీపీ ఏరువ చిన్నకోటిరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దుగ్గెంపూడి వెంకటరెడ్డి సైతం కానరాలేదు.



ఒంగోలులో గ్యాస్ ఏజెన్సీలో సిలిండర్ బరువును పరిశీలిస్తున్న జేసీ గోపాలకృష్ణ(ఫైల్)

ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

- నెలవారీ ముమ్మర తనిఖీలు
- జిల్లావ్యాప్తంగా రెవెన్యూ ఇతర శాఖల అధికారుల పరిశీలన
- నాలుగు నెలల్లో 800కుపైగా సంస్థల్లో తనిఖీ

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికార యంత్రాంగం దృష్టి సారించింది. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ నేతృత్వంలో గత నాలుగు నెలల నుంచి పలుశాఖల అధికారులు, సిబ్బందితో కలిసి ఆయా సంస్థలను అధికార యంత్రాంగం విస్తృతంగా తనిఖీలు చేస్తోంది. ఆ సమయంలో ఏమైనా లోటుపాట్లు గుర్తిస్తే సంబంధిత సంస్థల నిర్వాహకులను హెచ్చరిస్తున్నారు. ఆ విధంగా గత నాలుగు నెలల కాలంలో 800కుపైగా సంస్థలను తనిఖీలు చేశారు. గుర్తించిన లోపాలను సరిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా ప్రజలకు సేవలు అందించే రేషన్ షాపులు, గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోలు బంకులు, బియ్యం గోడౌన్లు, రైస్‌మిల్లులు, ఆర్వో ప్లాంట్లు, ఆర్టీసీ బస్టాండ్లు, సినిమా థియేటర్లు, హోటల్స్, ప్యాకేజీ డ్రింకింగ్ ప్లాంట్లు, బాణసంచా గోడౌన్లు, ఆర్టీసీ బస్టాండ్లలో పలురకాల దుకాణాలు ఇలా అన్నిరకాల సంస్థలను తనిఖీ చేస్తున్నారు. రెవెన్యూతోపాటు పౌరసరఫరాల శాఖ, ఫుడ్‌సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, జిల్లాలోని వినియోగదారుల మండలి సభ్యులతో కలిసి ఈ ప్రక్రియను ప్రతినెలా నిర్వహిస్తున్నారు.

నిబంధనల ప్రకారం లేకుంటే..

ప్రతినెలా చివరి వారంలో ఆయా సంస్థలను తనిఖీలు చేయడమే కాకుండా మిగతా 6లో...

అనుమతుల్లేవు.. అడిగేవారు లేరు!

- యథేచ్ఛగా అక్రమ లేఅవుట్లు
- జేబులు నింపుకొంటున్న రియల్టర్లు
- బోరుమంటున్న భూ కొనుగోలుదారులు
- క్రమబద్ధీకరణకు ముందుకురాని వైనం

వైసీపీ హయాంలో పట్టణాల్లో అక్రమ లేఅవుట్‌లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. వ్యవసాయ భూములు ప్లాట్లుగా మారిపోయాయి. నాడు అధికారాన్ని అడ్డు పెట్టుకుని ఆ పార్టీ నేతలు ఇష్టారాజ్యంగా భూదందాలకు పాల్పడగా, మరికొందరు రియల్టర్లు నిబంధనలు తొక్కిపెట్టి కొనుగోలుదారులకు కుచ్చుటోపీ పెట్టారు. మరోవైపు ప్రభుత్వ అనుమతులు లేని భూములను పక్కాగృహాలకు 'ప్లాన్' వేస్తూ జేబులు నింపుకొన్నారు. జిల్లాలో అక్రమంగా వెలుస్తున్న లేఅవుట్లతో ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండి పడుతోంది. అనధికారికంగా వెలిసిన వెంచర్లలో స్థలం కొనుగోలు చేసి, గృహాలు నిర్మించుకోవడానికి నిబంధనలు అడ్డురావడంతో కొనుగోలుదారులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

- ఒంగోలు కార్పొరేషన్, (ఆంధ్రజ్యోతి)



మంగమ్మకాలేజీ పక్కన నేతాజీ కాలనీకి వెళ్లే రోడ్డులో అనధికార లేఅవుట్‌లో వెలిసిన హద్దులు

అన్నీ అనధికార లేఅవుట్లే!

అక్రమ కట్టడాలు, లేఅవుట్ల క్రమబద్ధీకరణకు గతంలో టీడీపీ ప్రభుత్వం అవకాశం కల్పించింది. పదేపదే జీవోలు జారీ చేసింది. గత ఐదేళ్లలో వైసీపీ ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వంలో గతనెల 26న ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌ను పొడిగిస్తూ జీవో నెం.134 విడుదల చేసింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు పురపాలక శాఖ కల్పించిన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆదేశించింది. అక్రమ లేఅవుట్ రెగ్యులర్ చేసుకోవాలని అధికారులు ఓ వైపు పట్టుబడుతుండగా, సంబంధిత రియల్టర్లు, స్థల యజమానులు ససేమిరా అంటున్నారు. ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో సుమారు 500 వరకు అక్రమ లేఅవుట్లు వెంచర్లు, స్వతంత్ర స్థలాల రూపంలో ఉన్నట్లు అధికారుల అంచనా. మరోవైపు జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, పొదిలి, దర్శి, చీమకుర్తిలో అన్ని మున్సిపాలిటీలలో మరో 600 వరకు ఉన్నట్లు సమాచారం. అయితే అభివృద్ధి చెందిన పట్టణ పరిధిలోనే అక్రమ లేఅవుట్‌లు వేలల్లో ఉండగా, జిల్లావ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో విస్తరిస్తున్న రియల్ రంగం కారణంగా లెక్కకు మించి ఉన్నట్లు సమాచారం. అయితే ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో గడిచిన ఐదేళ్లలో 8 అక్రమ లేఅవుట్లను మాత్రమే తొలగించడంతో అధికారుల తీరుపై అనుమానాలు తలెత్తుతున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ఒంగోలు నగరంతోపాటు, మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, పొదిలి, దర్శి, చీమకుర్తి తదితర ప్రాంతాల్లోని రూరల్ ఏరియాల్లో పెద్ద సంఖ్యలో ఇలాంటి వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎలాంటి అనుమతులూ లేకుండా వ్యవసాయ భూముల్లో వెంచర్లు వేసి అమ్ముకుంటూ జేబులు నింపుకొంటున్నారు. వందల సంఖ్యలో వెలుస్తున్న అక్రమ లేఅవుట్‌లు క్రమబద్ధీకరణ చేసుకోకపోవడంతోపాటు, అధికారులు సైతం పట్టీపట్టనట్లు వ్యవహరించడంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగానే మిగతా 6లో...

బకాయిలకు మోక్షమెప్పుడో?

- టీచర్లకు రావాల్సింది రూ.90లక్షలు
- పరీక్షల నిర్వహణకు పైసా విదిల్చలేదు
- పేపర్లు దిద్దడానికి దిక్కులేదు
- 2వేల మంది ఎదురుచూపులు



ఒంగోలు విద్య ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిల చెల్లింపుల్లో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రభుత్వ వైఖరిపై టీచర్లు భగ్గుమంటున్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ, జవాబుపత్రాల మూల్యాంకనానికి సంబంధించిన టీచర్లకు చెల్లించాల్సిన రూ.90 లక్షలపైగా పట్టించుకోకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయులకు పీఆర్సీ బకాయిలు, సరెండర్ లీవుల చెల్లింపులు మర్చిపోయిన ప్రభుత్వం ఈ బకాయిలపై కూడా స్పందించకపోవడంతో టీచర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం పైసా విదల్చకపోయినా చీఫ్ సూపరిటెండెంట్లు తమ స్వంత డబ్బులతో పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ పరువు నిలిపారు. పరీక్షా పత్రాల మూల్యాంకనం కూడా నిర్వహించి తమ బాధ్యతలను నెరవేర్చారు. ఫలితాలు విడుదలై విద్యార్థులు పై తరగతుల్లో జాయిన్ అయ్యారు. అయినా ప్రభుత్వం ఇంత వరకు ఒక్క పైసా కూడా విడుదల చేయకపోవడంతో అధ్యాపకులు మండిపడుతున్నారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం పైసా విదల్చలేదు. జిల్లాలో 187 పరీక్షా కేంద్రాల్లో సుమారు 30వేల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. నిబంధనల ప్రకారం పరీక్షకు హాజరయ్యే ప్రతి విద్యార్థికీ రూ.10 చొప్పున ఆయా పరీక్షా కేంద్రాలకు కంటింజెన్సీ నిధులు విడుదల చేయాలి. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మౌలిక వసతులకు ఈ నిధులు వినియోగించాలి. అయితే పరీక్షల నిర్వహణకు అయ్యే మొత్తం వ్యయంలో ఈ నిధులు సరిపోవు. అయినా పరీక్షా కేంద్రాల చీఫ్‌లు తమ స్వంత డబ్బులు వ్యయంచేసి పరీక్షలు సజావుగా నిర్వహించినా రూ.36 లక్షల ఈ మిగతా 6లో...

రెమ్యూనరేషన్ ఊసేలేదు

పదవ తరగతి పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు, జవాబుపత్రాల మూల్యాంకనానికి సంబంధించి రెమ్యూనరేషన్ చెల్లింపు ఊసేలేదు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ, జవాబుపత్రాల మూల్యాంకానికి ప్రభుత్వం 2వేల మంది ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకున్నారు. పరీక్షల నిర్వహణ కోసం చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, ఇన్విజిలెటర్లు, ఫ్లయింగ్ స్కాడ్‌లు, సిట్టింగ్ స్కాడ్లు, ప్రశ్నపత్రాలను స్టోర్ పాయింట్లకు చేర్చేందుకు రూట్ ఆఫీసర్లను నియమించారు. జవాబు పత్రాల మూల్యాంకనానికి క్యాంపు ఆఫీసర్, డిప్యూటీ క్యాంపు ఆఫీసర్లు, అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్లు, చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, బార్ కోడింగ్ సిబ్బంది ఇలా రెండువేల మందిని నియమించారు. వీరికి రెమ్యూనరేషన్ కింద పబ్లిక్ పరీక్షలకు రూ.40 లక్షలు, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు రూ.5 వేలు చెల్లించాల్సి ఉండగా ఫలితాలు వచ్చిన తర్వాత కూడా పట్టించుకున్న పరిస్థితి లేకుండా పోయింది.



ఒంగోలులో చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఇతర నేతలు

చాయ్ పే చర్చలతో ప్రజా సమస్యలు వెలుగులోకి..

- చిన్నచిన్న ఘటనలు పెద్ద మార్పులకు నాంది
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటన

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్



ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చాయ్ పే చర్చల ద్వారా ప్రజా సమస్యలు వెలుగులోకి వస్తాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ స్పష్టం చేశారు. తద్వారా ఆయా సమస్యలను పరిష్కరించేందుకు సులభతరం అవుతుందని తెలిపారు. బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక విందు భోజనం వద్ద ఏర్పాటు చేసిన చాయ్‌పే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రజలను పలు రకాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది రైతులకు సంబంధించిన సమస్యలను కూడా ప్రస్తావించారు. ప్రధానంగా పొగాకు కొనుగోళ్లతో పాటు అపరాధ రుసుం తొలగింపు, ఆక్వా పంటకు మద్దతు ధర, ఇతర పంటలకు ధరలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇలా పలు రకాల సమస్యలపై ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆయా అంశాలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ చాయ్ పే చర్చ మిగతా 6లో...

సౌభాగ్య వరదాయిని 'వరలక్ష్మీ దేవి'

- యువతులు సైతం సంప్రదాయ వస్త్రధారణ
- రెడీమేడ్‌గా అమ్మవారి ప్రతిమలు
- పూలు, పండ్లకు పెరిగిన గిరాకీ
- నేడు వరలక్ష్మీ వ్రతం

7



కొనేవారు లేక.. పెట్టిన పెట్టుబడి రాక

- పొగాకు రైతుకు కునుకు కరువు

7

ఆవులను తప్పించబోయి అదుపుతప్పిన ఆటో

- ఒకరు మృతి
- మరో ముగ్గురికి గాయాలు

6

ఆక్రమణలని నిర్ధారణ అయితే కఠిన చర్యలు

- తహసీల్దార్ రవిశంకర్

6



సొసైటీ అధ్యక్ష, చైర్మన్‌లను అభినందిస్తున్న ఇన్‌చార్జి, నాయకులు

రైతులకు మెరుగైన సేవలందించాలి

● సొసైటీ సభ్యులకు ఎరిక్షన్‌బాబు సూచన

ఎర్రగొండపాలెం రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని అమానిగుడిపాడులో సొసైటీ అధ్యక్ష, చైర్మన్ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సీఈవో డీ మల్లికార్జునరెడ్డి అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, చైర్మన్లు గుండారపు చిన్న సుబ్బయ్య, గోపినేని గోవిందయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వారిని ఎరిక్షన్‌బాబు, నాయకులు అభినందించారు. సచివాలయంలోని పంచాయతీకి మంజూరైన ట్రాక్టర్‌ను నాయకులతో కలసి ఎరిక్షన్‌బాబు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మేనేజర్ షేక్ అహమ్మద్, పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, చిట్యాల వెంగళరెడ్డి, శనగ నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, చేవుల ఆంజయ్య, కంచర్ల సత్యనారాయణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రామారావు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతుల్లేవు.. అడిగేవారు లేరు!

(5వపేజీ తరువాయి)

గండిపడుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

క్రమబద్ధీకరణకు నిబంధనలు

నిబంధనల ప్రకారం భూమి కొలతలు ఆధారంగా, రిజిస్ట్రార్ వద్ద నిర్ణయించిన భూమి విలువ (డాక్యుమెంట్ రేటు)లో 14 శాతం ఓపెన్ స్థలం కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఈ క్రమంలో గతంలో శ్లాబ్ రేట్లను నిర్ణయించారు. 100 చదరపు గజాలకు ఒకరేటు, రెండు వందల చ.గజాలకు మరోరేటు, మూడు వందలకు.. ఇలా వేర్వేరుగా రేటును నిర్ణయించడంతో స్థల యజమానులకు భారమైందని భావిస్తున్నారు. తాజాగా అక్రమ లేఅవుట్‌లను క్రమబద్ధీకరించుకునేందుకు పెనాల్టీని నిర్ణయించారు. ఓపెన్ స్థలానికి చెల్లించే 14 శాతం రుసుముకు మరో 20 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంది. అయితే ఇదంతా కూడా ఒకేసారి చెల్లించే విధానం (వన్‌టైమ్ సెటిల్‌మెంట్) ఏర్పాటు చేయడంతో అధిక శాతం యజమానులు ఆసక్తి కనబరచడం లేదని తెలుస్తోంది. కొనుగోలు చేసిన వారు సైతం తమ స్థలంలో ఇంటి నిర్మాణానికి ప్లాను అనుమతులకు వెళ్లగా అక్రమ లేఅవుట్‌గా అధికారులు వెల్లడించడంతో నోరెళ్లబెడుతున్నారు. క్రమబద్ధీకరించుకోవడం కోసం స్థలం రేటుకు అదనంగా 14శాతం చెల్లించాలని తెలపడంతో అయోమయానికి గురవుతున్నారు.

లే అవుట్ నిబంధనలు ఇవీ..

- ప్లాట్ 2025 జూన్ 30లోపు రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి
- లే అవుట్/అనధికారకముగా విభజించిన స్థలంలో కనీసం ఒక ప్లాట్ ఈ ఏడాది జూన్ 30లోపు అమ్మకం జరిగి ఉండాలి.
- లేఅవుట్ రెగ్యులర్‌కు దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 26 నుంచి 90 రోజులలో చేసుకోవాలి.
- అనధికార లేఅవుట్‌లలో ప్లాట్ ఉన్నవారు అర్హులు
- గతంలో దరఖాస్తు చేయనివారు స్కీమ్‌కు అర్హులు
- వ్యవసాయ భూమి అయితే వ్యవసాయేతర భూమిగా మార్చి ఉండాలి.
- పంచాయతీ పరిధిలో అయితే పంచాయతీ అనుమతి ఉండాలి.
- పట్టణ పరిధిలో అయితే జిల్లా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డీటీసీపీ)/ టౌన్ ప్లానింగ్ అనుమతి పత్రం ఉండాలి
- లేఅవుట్‌లోని ప్రధాన రోడ్డు 40 అడుగులు కచ్చితంగా వదలాల్సి ఉంది.
- అంతర్గత రోడ్లు 33 అడుగుల వరకు వదిలిపెట్టాలి.
- ప్రజా అవసరాల కోసం లేఅవుట్ మొత్తం స్థలంలో 10 శాతం కేటాయించాలి.

వ్యాపారులు చేస్తుంది ఇలా..

- ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్ కోసం వెంచరు మొత్తం భూమిలో 40 శాతం వదలాల్సి ఉండగా అలాంటివేమీ పట్టించుకోవడం లేదు.
- అధికారులు లేఅవుట్ అనుమతి పత్రాలు, సర్వే నంబర్లు, వివరాలు, భూమి వివరాలను రిజిస్ట్రార్ కార్యాలయానికి పంపించకపోవడంతో అక్రమ లేఅవుట్‌లు సైతం అమ్మకాలు, రిజిస్ట్రేషన్‌లు యథేచ్ఛగా జరుగుతున్నాయి.
- ఇదే అదునుగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ రకమైన వ్యాపారాన్ని జోరుగా సాగిస్తున్నారు.
- వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవడం కోసం భూమి విలువలో 10శాతం చెల్లించాల్సి ఉంది. కానీ అవి రియల్టర్లు చెల్లించకపోవడంతో కొనుగోలుదారుడిపై అదనంగా ఆర్థిక భారం పడుతుంది.
- స్థల యజమాని చెల్లించాల్సిన 14 శాతం డబ్బులు విషయం ముందుగా చెప్పకుండా, స్థలాన్ని కట్టబెట్టి, లక్షలు ఆర్జిస్తున్నారు.

గ్రానైట్ క్వారీపై డీడీఎంఎస్ విచారణ

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వీర్లకొండ వద్ద ప్రమాదం జరిగి కూలీలు మృతిచెందిన గ్రానైట్ క్వారీని మూడు జిల్లాల డిప్యూటీ డెరెక్టర్ అఫ్ మైన్స్ సేఫ్టీ అధికారి జ్ఞానేశ్వర్ పరిశీలించారు. ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలించి నివేదికలను తయారు చేశారు. భద్రత పరంగా చేపటాల్సిన చర్యల గురించి సిబ్బందికి సూచనలు చేశారు. అన్ని గ్రానైట్ క్వారీల మేనేజర్లకు శిక్షణ ఇస్తామని ఈసంద్భంగా అయన తెలిపారు. ఈ పరిశీలనలో మైనింగ్ ఏజీ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల వైద్యానికి భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

విద్యుత్‌శాఖ మంత్రి రవికుమార్

అద్దంకి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో వైద్యం చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న కార్యకర్తలను గురు వారం మంత్రి రవికుమార్ పరామర్శించారు. అనంతరం సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం వద్ద మంత్రి అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో 16 మందికి వైద్య చికిత్సల కోసం సీఎంరిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.34 లక్షల విలువైన చెక్కులు, ఎల్‌ఓసీలను అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రా ష్ట్రం లో చేయని విధంగా మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.400 కోట్లు పంపిణీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తోందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసినట్లు తెలి పారు. 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నేతలు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

దొంగతనాలను నియంత్రించండి

అద్దంకి : దొంగతనాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి రవి కుమార్ అన్నారు. సంతమాగులూరు మండలం కుందుర్తిలో ఇటీవల వరుసగా రెండు చోరీలు చోటుచేసుకోగా, గురువారం వారు మంత్రి రవికుమార్‌ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంతమాగులూరు సీఐ వెంకట్రావుతో మంత్రి రవికుమార్ చర్చించారు. అదే సమయంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పెద్దఎత్తున చోరీలు జరుగుతున్నందున తగు జా గ్రత్తలు తీసుకోవాలన్నారు. చోరీలకు పాల్పడే దొంగలను పట్టుకోవడంతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని కాపర్ తీగ కొనుగోలు చేసే వ్యక్తులను గుర్తించి, వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ జరిగితే మరలా ఏర్పాటు చేసుకోవాలంటే రైతులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. చోరీలు జరగకుండా పోలీస్ అధికారులు అందరు కలిసి కట్టు గా పనిచేయాలన్నారు. అదే సమయంలో రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.

సామాజిక తనిఖీలో వెలుగులోకి అక్రమాలు

రూ.1.29 కోట్ల అవకతవకలకు పాల్పడినట్లు గుర్తింపు

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులకు సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనుల వివరాలను, జమా ఖర్చులను వివరిం చారు. డ్వామా పీడీ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన సభలో 2024-25 మధ్య రూ.12 కోట్లతో జరిగిన 645 పనులపై వినియోగించారు. ప్రజావేదిక సందర్భంగా గురువారం రాత్రి ఏడు గంటల సమయానికి 9 గ్రామాల ఆడిట్ పూర్తయ్యింది. ఇందుకు గాను రూ. 1.29 కోట్ల నిధులు దుర్వినియెగం అయ్యాయని అధికారులు గుర్తించారు .అలానే మరో రూ.62 లక్షలతో చేసిన పనులకు తనిఖీ చేయాల్సి ఉంది. మిగిలిన 6 గ్రామాల ఆడిట్ కూడా పూర్త యితే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది. ఉప్పుమాగులూరు ముక్తేశ్వరం, నక్కబొక్కలపాడు, బల్లికురవ, మల్లాయపాలెం, అంబడిపూడి, వైదన గ్రామాలలో పనులు చేయకుండానే నగదు డ్రా చేసినట్లు తనిఖీ బృందం గుర్తించింది. పను లకు కొలతలు లేకపోవటం ఫేక్ మస్టర్లు వేయటం, హార్టికల్చర్ ద్వారా వేసిన మొక్కలు లేకపోవడం, ఒకే పనిని రెండు సార్లు చేయ డం చేసిన పనులకు ఫొటోలు లేకపోవడం వంటి లోపాలు ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించింది. మల్లాయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో పెద్ద ఎత్తున పనులలో అవకతవక లు జరిగాయన్నారు. తన వద్ద అన్ని ఆధారాలున్నాయని ప్రజావేదికలో ఫిర్యాదు చేశారు.ప్రజావేదికలో హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్ క్వాలిటీ అధికారి సతీష్, ఎస్ఆర్పీ తులసినాయక్, ఏపీడీ కోటయ్యనాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో పాంగురంగస్వామి పాల్గొన్నారు.



సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డ్వామా పీడీ విజయలక్ష్మి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

అద్దంకిటౌన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్‌టీవో సీఐ ప్రసన్నకుమారి అన్నారు. గురు వారం రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎం.త్రిమూర్తులు సౌజన్యంతో కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం జీవనది గుండ్లకమ్మ పరిరక్షణ అనే అంశంపై జరిగిన వ్యసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లాజరస్‌బాబు, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శివధర పూర్ణచంద్రరావు, హరిప్రసాద్, శ్రీనివాసరావు, దేవపాలన, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, అంజాద్ బాషా, ప్రతాప్, వెంకటస్వామి , విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఇంకొల్లుకు జిల్లా రవాణా అధికారి

ఇంకొల్లు,ఆగస్టు 7,(ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా రవాణా అధికారి డి.సామ్రాజ్యం శుక్రవారం ఇంకొల్లు పర్యటనకు రానున్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచితబస్సు సౌకర్యాల ఏర్పాట్లు చేసేందుకు పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకోవడం, సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ఆమె ఇంకొల్లు మండలంలో పర్యటించనున్నారు.

చాయ్ పే చర్చలతో ప్రజా సమస్యలు వెలుగులోకి..

(5వ పేజీ తరువాయి)

ద్వారా చిన్నచిన్న సంఘటనలు పెద్ద మార్పులకు నాంది పలుకుతాయనేది రష్యాని చూస్తే అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే సమస్యలను తెలుసుకోవడం ద్వారా పరిష్కరించేందుకు కూడా సులభతరంగా ఉంటుందన్నారు. నలుగురు కలిసి ఒక చోట మాట్లాడుకోవడం ద్వారా అనేక అంశాలు వెలుగులోకి వస్తాయన్నారు. అటువంటి అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాజకీయ పరిస్థితులను కూడా తెలుసుకొనేందుకు దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయ అధారిత జిల్లా ప్రకాశం అని, అందువల్ల వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలు తన దృష్టికి వచ్చాయన్నారు. ప్రధానంగా పొగాకు పంటపై తన దృష్టికి వచ్చిన అంశంపై బాపట్లలో కూడా పొగాకు కొనుగోళ్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు కూడా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాల్సిన అవసరం కూడా ఉందని తెలిపారు. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందన్నారు. పొగాకు ఆరోగ్యానికి హానికరం అంటామని, కానీ పొగాకు వల్ల అనేక రంగాలకు వినియోగిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. దీనిలో మంచిచెడు రెండు ఉంటాయనే విషయాన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. తన దృష్టికి వచ్చిన పొగాకు, ఆక్వా తదితర అంశాలను కేంద్రమంత్రిత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈసందర్భంగా పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో పొగాకు రైతులు పొగాకు సమస్యలపై మాధవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 20 సూత్రల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నిడమానూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు, పార్టీ నాయకులు ఈదర మోహన్, పీవీ శివారెడ్డి, యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, శిరసగనండ్ల శ్రీనివాసులు, డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ఉన్నారు.

ఒంగోలులో భారీ ర్యాలీ

భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో భారీ ర్యాలీ నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆ పార్టీ నాయకులు పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముందుగా ఈ ర్యాలీని నిర్వహించారు. స్థానిక పాత కూరగాయాల మార్కెట్ సెంటర్ నుంచి కలెక్టరేట్, నెల్లూరు బస్టాండు మీదుగా ఎంఎస్ ఫంక్షన్ హాలు వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. వివిధ రంగాల కళాకారుల నృత్యాలతో ప్రత్యేక ఆకర్షణగా ఈ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎద్దులబండిపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పర్యాయం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహపూరితంగా ఈ ర్యాలీలో సందడి చేశారు. అంతకు ముందు లాయర్‌పేటలోని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆవులను తప్పించబోయి అదుపుతప్పిన ఆటో

● ఒకరు మృతి, మరో ముగ్గురికి గాయాలు



ప్రమాదంలో మృతిచెందిన వృద్ధురాలు

కంభం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కంభం మండలం జంగంగుంట్ల గ్రామ సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం జరిగింది. కంభం రైల్వే స్టేషన్ నుంచి జంగంగుంట్ల గ్రామానికి వెళ్తున్న ఆటో రోడ్డుకు అడ్డంగా వస్తున్న ఆవులను తప్పించబోయి అదుపుతప్పింది. ఈ ఘటనలో దూదేకుల సిద్దమ్మ అనే వృద్ధురాలికి తీవ్రగాయాలుకాగా మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలిస్తుండగా మృతిచెందారు. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ముగ్గురికి స్వల్పగాయాలయ్యా యి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం కంభం ఆసుపత్రికి తరలించారు. సమాచారమందుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కుమారుడు ముత్తుముల దివ్యేష్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకుని క్షత గాత్రులను పరామర్శించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదం సమయంలో ఆటోలో ఏడుగురు ఉన్నట్లు సమాచారం.



అసంపూర్తిగా ఉన్న దేవాలయ నిర్మాణ పనులు

దేవాలయ నిర్మాణానికి నిధుల మంజూరు

అద్దంకి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ రిజర్వాయర్ ముంపు గ్రామమైన పాత కొటికలపూడి పునరావాస కాలనీగా ఉన్న వేణుగోపాలపురంలో దేవాలయం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి రూ.1.39 కోట్లు మంజూరైనట్లు సర్పంచ్ పూనాటి విక్రమ్, మాజీ సర్పంచ్ కంచర్ల వెంకట్రావులు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక కృషితో కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఆంజనేయస్వామి, వేణుగోపాలస్వామి, గంగమ్మ, పోలేరమ్మ దేవాలయాల చుట్టూ ప్రహరీల నిర్మాణం, అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసే విషయమై గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వివరించగా వెంటనే ఉన్న తాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులు త్వరలో పూర్తయితే దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాసంక్షేమానికి అధిక ప్రాధాన్యం

(5వ పేజీ తరువాయి)

అక్కడ జరుగుతున్న పరిణామాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అక్కడ ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత సంస్థల వ్యక్తులతో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా కార్డుదారులకు పంపిణీ చేసే బియ్యం విషయమై రేషన్ గోడౌన్లే (ఎంఎల్ఎస్ పాయింట్లు) కాకుండా షాపులను కూడా తనిఖీ చేస్తున్నారు. ఇంకోవైపు గ్యాస్ ఏజెన్సీల ద్వారా వినియోగదారులకు సకాలంలో గ్యాస్ ఇస్తున్నారా? లేదా? ఏమైనా అదనంగా వసూలు చేస్తున్నారా? గ్యాస్ బండ బరువు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉందా? అన్నది పరిశీలిస్తున్నారు. అనుమానం ఉంటే తనిఖీ చేసి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకోవడంతోపాటు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

లోటుపాట్లు ఉంటే నోటీసులు

ఆయా సంస్థల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే వాటిని నమోదు చేసుకుంటున్నారు. ఆయా సంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. రికార్డుల నిర్వహణపై కూడా ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇలా ఏప్రిల్ నుంచి జూలై వరకు సుమారు 800కుపైగా తనిఖీలు నిర్వహించి వాటిల్లో గుర్తించిన లోపాలపై వందకుపైగా సంస్థలకు నోటీసులు జారీ చేసి వివరణలు కూడా తీసుకున్నట్లు సమాచారం.

బకాయిలకు మోక్షమెప్పుడో?

(5వ పేజీ తరువాయి)

నామమాత్రపు నిధులను కూడా విడుదల చేయని పరిస్థితి ఏర్పడింది.

● టీఏ, డీఏలకు దిక్కులేదు

పరీక్షల నిర్వహణకు, మూల్యాంకనానికి నియమించిన టీచర్లకు ఇవ్వాల్సిన టీఏ, డీఏ, సీఏ భత్యాలు కూడా చెల్లిస్తారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి చెల్లిస్తారు. కొంత మంది టీచర్లు వందల కిలో మీటర్లు ప్రయాణించి పుల్లలచెరువు, దోర్నాల, వైపాలెం, గిద్దలూరు, కొమరోలు, అర్ధవీడు తదితర మండలాల నుంచి పరీక్షలు, మూల్యాంకన విధులకు హాజరవుతున్నారు. వారు తమ సొంత డబ్బులతో ఒంగోలు వచ్చి ఇక్కడే మూల్యాంకనం ముగిసేవరకు లాడ్జిల్లో బస చేసి వేల రూపాయలు వ్యయంచేస్తున్నారు. టీఏ, డీఏ, సీఏల కింద టీచర్లకు సుమారు రూ.42 లక్షలు వరకు చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం ఇంతవరకు ఒక్కపైసా కూడా చెల్లించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు చెల్లించాలని టీచర్లు కోరుతున్నారు.



కంభంలో దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్‌ఐ నరసింహారావు

విశ్రాంత ఆర్మీ ఉద్యోగి ఇంట్లో చోరీ

● 2 తులాల బంగారం, రూ.50వేలు అపహరణ

కంభం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కంభం పట్టణంలో ఆల్ఫా పాఠశాల సమీపంలోని వేంకటేశ్వరనగర్‌లోని ఆర్మీ ఉద్యోగి ఇంట్లో 2 తులాల బంగారం, 20 తులాల వెండి, రూ.50వేల నగదును దొంగిలించిన ఘటన బుధవారం జరిగింది. ఆర్మీ ఉద్యోగి రవికుమార్‌రెడ్డి బుధవారం ఉదయం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెళ్లారు. ఇది గమనించిన దొంగలు బుధవారం రాత్రి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 2 తులాల బంగారు ఆభరణాలు, 20 తులాల వెండి వస్తువులు, రూ.50వేల నగదును చోరీ చేశారు. గురువారం ఉదయం పక్కంటి వారు తాళం పగులగొట్టి ఉండడం చూసి రవికుమార్‌కు సమాచారం ఇవ్వడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్‌ఐ నరసింహారావు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి ఒంగోలు నుంచి క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నెల వ్యవధిలో 4 ఇళ్లల్లో చోరీ

కంభం పట్టణంలో నెల రోజుల వ్యవధిలో తాళాలు వేసిన ఇళ్లల్లో దొంగలు పడి అందినకాడికి దోచుకున్నారు. వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. జూలై 11న పట్టణంలో పట్టపగలే ఇద్దరు మాజీ సైనికుల ఇళ్లల్లో దొంగలు బంగారం, నగదును అపహరించారు. జూలై 24న మద్దులూరి పుల్లయ్య ఇంట్లో పట్టపగలే తాళాలు పగులగొట్టి 25 తులాల బంగారు, రూ.45వేల నగదు దోచుకున్నారు. అలాగే పార్కు చేసిన 6 ద్విచక్ర వాహనాలను మాయం చేశారు. ఈ కేసులపై నేటికీ ఎటువంటి పురోగతిలేదు.

ఆక్రమణలని నిర్ధారణ అయితే కఠిన చర్యలు

- తహసీల్దార్ రవిశంకర్

కనిగిరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వాగు స్థలాల్లో నిర్మాణాలు ఆక్రమణలని నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రవిశంకర్ అన్నారు. 'వాగు స్థలాల ఆక్రమణ' శీర్షికన ఈనెల 5న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. వాగు, అలుగు, పోరంబోకు స్థలాల రికార్డులపై లోతైన పరిశీలన చేపట్టారు. అందులోభాగంగా సంబంధిత కట్టడాల నిర్మాణదారులకు, వెంచర్ నిర్వాహకులకు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. చెక్‌పోస్టు వద్ద ఉన్న వాగు వెంబడి స్థలాల్లో నిర్మిస్తున్న నిర్మాణదారులను గురువారం తహసీల్దార్ కార్యాలయంలో విచారించారు. తహసీల్దార్ రవిశంకర్ మాట్లాడుతూ వాగు వెంట నిర్మిస్తున్న భూమి పత్రాలను సంబంధిత వ్యక్తులు వెంటనే సమర్పించాలన్నారు. ఇందుకుసంబంధించిన భూమి పత్రాలను సమరిస్తామని తహసీల్దార్‌కు తెలిపారు. పట్టణంలోని 432 సర్వే నెంబరులో నిర్మిస్తున్న నిర్మాణంపై ప్రశ్నించగా, ఈ స్థలంపై కోర్టులో వివాదం నడుస్తుందని తెలిపారు. కోర్టు వివాదంలో ఉన్న వివరాలకు సంబంధించిన పత్రాలను కూడా అందజేయాలని తహసీల్దార్ కోరారు.

నిర్మాణదారులతో నిర్వహించిన విచారణ అనంతరం తహసీల్దార్ రవిశంకర్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ రెవిన్యూశాఖ నిర్వహించిన రికార్డుల పరిశీలన వివరాలను, నిర్మాణ దారుల వద్ద ఉన్న పత్రాలను జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తామని తెలిపారు. రికార్డుల ఆధారంగా నిర్మాణ దారులు, వెంచర్ నిర్వాహకులు ఆక్రమణకు పాల్పడినట్లు రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

కాగా, కనిగిరి మండలంలోని చిన్న నీటిపారుదల చెరువులు, వాగులు, అలుగు ఆక్రమణలకు సంబంధించి ఒంగోలు ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలపై గతంలో ఒకసారి సర్వే రిపోర్టును కోరినట్లు తెలిపారు. ఆసమయంలో పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించలేదని తెలిపారు. ఈనెల 5న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై తహసీల్దార్‌ను నివేదిక కోరనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. సర్వే రిపోర్టు ఆధారంగా ఆక్రమణలు జరినట్లు తేలితే జీవో నెం.188 ద్వారా పోలీసు, రెవెన్యూశాఖలతో కలసి ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేసి ఆక్రమణలను తొలగిస్తామని తెలిపారు.



తహసీల్దార్ కార్యాలయంలో నిర్మాణదారులను విచారిస్తున్న తహసీల్దార్ రవిశంకర్



ఎఫ్ఆర్‌వో పిచ్చిరెడ్డిని సన్మానిస్తున్న ఫారెస్ట్ సిబ్బంది

ఎఫ్ఆర్‌వోగా పిచ్చిరెడ్డి బాధ్యతలు

మార్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : అటవీ శాఖ కార్యాలయంలో మార్కాపురం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా ఎస్.పిచ్చిరెడ్డి విధుల్లో చేరారు. ఈయన నెల్లూరు జిల్లా రాపూరులో డిప్యూటీ రేంజర్‌గా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై మార్కాపురం ఎఫ్ఆర్‌వోగా బదిలీపై వచ్చారు. విధుల్లో చేరిన ఆయన్ని కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో నాగరాజు, ఎమ్.ప్రసాదరెడ్డి, ఎఫ్ఎస్‌వో వై.జాన్సన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అథ్లెటిక్స్‌కు ఎంపికయిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

అథ్లెటిక్స్‌కు దోర్నాల విద్యార్థుల ఎంపిక

పెద్ద దోర్నాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దోర్నాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పెంటన్న గురువారం ప్రకటనలో తెలిపారు. స్థానిక ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులు జే ధనరాజ్‌నాయక్ షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం, వీ మల్లికార్జున నాయక్ 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో రాణించారు. దీంతో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆయన చెప్పారు. ఈనెల 9,10,11వ తేదీల్లో చీరాలలో జరిగే 36వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. వారి విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు వీవీ తులసీనాయక్‌ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

11నుంచి డీఈఎల్ఈడీ పరీక్షలు

ఒంగోలు విద్య, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): డిప్లమో ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఎల్ఈడీ) విద్యార్థులకు ఈనెల 11వ తేదీ నుంచి 2వ సెమిస్టర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల ఇన్‌చార్జి సహాయ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనంపాడు జిల్లా విద్య శిక్షణా సంస్థలో ఈ పరీక్షలు ఉదయం 9నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయన్నారు. రెగ్యులర్, ప్రైవేటుకు చెందిన 177 మంది 2023-25, 2022-24 బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. 11న పేపర్1, 12న పేపర్2, 13న పేపర్3, 14న పేపర్ 4 పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.



సౌభాగ్య వరదాయిని 'వరలక్ష్మీ దేవి'

- యువతులు సైతం సంప్రదాయ వస్త్రధారణ
- రెడీమేడ్‌గా అమ్మవారి ప్రతిమలు
- పూలు, పండ్లకు పెరిగిన గిరాకీ
- నేడు వరలక్ష్మీ వ్రతం

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఎన్ని కోట్ల రూపాయల సంపద, ఎన్ని అంతస్తుల భవనాలు ఉన్నప్పటికీ మహిళలు కోరుకునే అసలైన సంపద 'సౌభాగ్యం'. స్త్రీల పాలిట సౌభాగ్యం అంటే కలకాలం నిండు ముత్తయిదువగా జీవించటం. తన భర్త ఆయురారోగ్యాలతో కలకాలం ఉండాలని ప్రతి మహిళ కోరుకుంటుంది. అటువంటి సౌభాగ్యాన్ని వనితలకు ప్రసాదించే వరదాయిని 'వరలక్ష్మీ దేవి' అని వారి ప్రగాఢ నమ్మకం. హిందూ పురాణాలు సైతం ఇదేవిషయాన్ని చెబుతున్నాయి. వరలక్ష్మీ దేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే వరాలను కురిపిస్తుందని నమ్మకం. అందులో ప్రథమమైనది నిండు సౌభాగ్యం. వరలక్ష్మీ దేవిని పూజించటానికి సంవత్సరం మొత్తంలో అత్యంత విశేషమైన నెల శ్రావణ మాసంలోని మంగళ, శుక్రవారాలు అయితే, ఆ శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చేటువంటి శుక్రవారం మరింత విశేషమైనది. ఆ రోజునే మహిళలు 'వరలక్ష్మీ వ్రతం'గా ఆచరించటం జరుగుతుంది. నేడు శ్రావణమాసం రెండవ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం.

సాక్షాత్తు పరమేశ్వరుడే చెప్పిన వ్రతం

స్కంద పురాణంలో ఈ వరలక్ష్మీ వ్రతం గురించి సాక్షాత్తు పరమేశ్వరుడే పార్వతీ దేవికి వివరించాడు. లోకంలో స్త్రీలు సకల ఐశ్వర్యాలు, పుత్రపౌత్రాదులు పొందటానికి ఏదైనా ఒక మంచి వ్రతాన్ని చెప్పమని పార్వతీదేవి కోరగా పరమేశ్వరుడు ఆమెకు వరలక్ష్మీ వ్రతం గురించి చెబుతాడు. ఈ సందర్భంగా ఆయన చారుమతీదేవి వృత్తాంతాన్ని వివరిస్తాడు. భర్తపట్ల అనన్యమైన ప్రేమాభిమానాన్ని, అత్తమామల పట్ల అనిర్వచనీయమైన గౌరవాన్నీ కలిగిన చారుమతి ఉత్తమ ఇల్లాలుగా పేరు తెచ్చుకుంటూ తన బాధ్యతల్ని నిర్వహిస్తుండేది. ఆమె మహాలక్ష్మీ దేవికి భక్తురాలు. నిత్యం త్రికరణ శుద్ధిగా మహాలక్ష్మీ దేవిని చారుమతి కొలిచేది. ఒక రోజు చారుమతికి అమ్మవారు కలలో కనిపించి శ్రావణ శుక్ల పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం తనను ఆరాధిస్తే సకల వరాలు లభిస్తాయని అనుగ్రహిస్తుంది. దీంతో చారుమతి ఆ రోజున వరలక్ష్మీ దేవిని కొలిచి సకల సంపదలు పొందిందని పరమేశ్వరుడు పార్వతీ దేవికి బోధిస్తాడు. దీంతో పార్వతీదేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించిందని స్కందపురాణంలో చెప్పటం జరిగింది. ఇక అష్టలక్ష్మీ స్వరూపాల్లో మిగిలిన రూపాలకంటే వరలక్ష్మీ రూపానికి ఒక ప్రత్యేకత ఉంది. సర్వమంగళ ప్రాప్తికోసం, సకల అభీష్టాలు తీరటం కోసం, నిత్య సుమంగళిగా వర్ధిల్లటం కోసం ఈ వరలక్ష్మీ పూజను చేయాలని పురాణాలు చెబుతున్నాయి. అందునా శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రమైన 'శ్రవణా' నక్షత్రం పేరిట ఏర్పడిన శ్రావణమాసంలో ఈ వరలక్ష్మీ వ్రతం చేయటం ఎంతో విశేషమైనది.

యువతుల్లోనూ ఆసక్తి

వరలక్ష్మీ వ్రతంపై కేవలం వివాహం అయిన గృహిణుల్లో మాత్రమే కాకుండా యువతుల్లోనూ ఎంతో ఆసక్తి ఉంది. వారు సైతం తమకు మంచి భర్త లభించాలని కోరుకుంటూ ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. ప్రస్తుత యువత మిగతా రోజుల్లో ఆధునిక వస్త్రధారణకు అలవాటుపడినప్పటికీ ఇటువంటి ముఖ్యమైన రోజు మాత్రం సంప్రదాయ వస్త్రధారణకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుండటం మనకు కనిపిస్తుంది. మన స్త్రీల సంప్రదాయ వస్త్రాలైన చీర, జాకెట్టు వైపు యువతులు ఎక్కువగా మొగ్గు చూపిస్తుండటంతో ప్రస్తుతం మార్కెట్లో రకరకాల చీరలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఈ శ్రావణమాసంలో ముఖ్యంగా వరలక్ష్మీ వ్రతం రోజున ఎక్కువగా పట్టు చీరను కట్టుకోవటానికి ఆడవారు మక్కువ చూపిస్తారు. దీంతో అనేక రకాల పట్టు చీరలు సైతం మార్కెట్లో ఉన్నాయి.

పూలు, పండ్లకు పెరిగిన గిరాకీ

ఇక పండగ అంటేనే పూలు, పండ్లు తప్పనిసరిగా అవసరమవుతాయి. అమ్మవారి అలంకరణకు, పూజకు అదేవిధంగా మహిళలు తలలో పెట్టుకోవటానికి ఇలా అనేక రకాలుగా ఈ వరలక్ష్మీ వ్రతం రోజున పూలు అవసరం. దీంతో ప్రస్తుతం వాటికి గిరాకీ పెరిగి ధరలు సైతం అమాంతం మిగతా రోజుల్లో కంటే రెట్టింపు అయ్యాయి. అదేవిధంగా అరటి, యాపిల్ , జామపండ్లు వంటి వాటి ధరలు సైతం గణనీయంగా పెరిగాయి. ఇక గతంలో అనేకమంది స్త్రీలు స్వంతంగానే వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకునే వారు. అయితే ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవటంతో చాలా మంది పురోహితులను పిలిపించుకుని వారి యాజ్ఞీకంలో వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకుంటున్నారు.

నేడు పలు చోట్ల సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

ప్రస్తుత జీవన విధానంలో తమ ఇంట్లో వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకోలేని మహిళల కోసం అనేక దేవస్థానాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఏర్పాటు చేస్తున్నారు. స్థానిక లాయర్‌పేట సాయిబాబా మందిరంలో, మంగమూరు రోడ్డు అచలానంద ఆశ్రమంలో, జయరాం సెంటర్‌లోని బాపూజీ గోశాలలో, కోర్టుసెంటర్ శ్రీ త్యాగరాజమందిరంలో ఇలా పలు దేవాలయాల్లో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఏర్పాటుచేశారు.

జిల్లాలో బీజేపీని బలోపేతం చేయాలి

- కేంద్రప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి
- రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి తద్వారా పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాలులో గురువారం బీజేపీ విస్తృత స్థాయి సమావేశానికి జిల్లా అధ్యక్షుడు శెగ్గం శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాధవ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. ఆయా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా పార్టీని బలోపేతం చేసుకోనేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈనెల 13నుంచి మూడు రోజుల పాటు అమృతకాలం పేరుతో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను రెపరెపలాడించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసిందన్నారు. అందువల్ల పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని సూచించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రం





సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ (ఇన్‌సెట్లో) గజామాలతో సత్కరిస్తున్న అభిమానులు

అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే ప్రాంతానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు స్వతంత్ర సంగ్రామంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఆంధ్రకేసరిగా గుర్తింపు పొందిన ప్రకాశం పంతులు ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రవిశంకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిడమానూరి సూర్యకళ్యాణ్ చక్రవర్తి, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, పార్టీ నాయకులు పీవీ శివారెడ్డి, శిరసనగండ్ల శ్రీనివాసులు, యోగయ్య యాదవ్, బోద్దులూరి అంజనేయులు, మాజీ ఎమ్మెల్యే దారా సాంబయ్య, పీవీ కృష్ణారెడ్డి, దయాకర్‌రెడ్డి, డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, జిల్లెలమూడి రమాదేవి, రాయపాటి అజయ్‌కుమార్‌తో పాటు జిల్లా నలుమూలల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



ఎన్టీఆర్ పార్కు అభివృద్ధి పనుల పరిశీలన

- మిగిలిన పనులు త్వరగా పూర్తి చేయాలి
- కమిషనర్ వెంకటేశ్వరరావు ఆదేశం

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు, కార్పొరేషన్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : నగరంలోని 37వ డివిజన్‌లో ఎన్టీఆర్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ కే. వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. పార్కు అభివృద్ధి కోసం సుమారు రూ.75లక్షలు ఖర్చు చేయగా, అందులో పిల్లల ఆట వస్తువులు, వాకింగ్ ట్రాక్, సోలార్ లైట్లు, అలాగే పార్కు ఆవరణంలో పచ్చదనం తదితర అభివృద్ధి పనులు చేపట్టారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి కాగా మిగిలిన పది శాతం చిన్న చిన్న పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని కమిషనరు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగర అభివృద్ధిలో భాగంగా పార్కుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని కమిషనరు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, డివిజన్ అధ్యక్షులు మేడికొండ మోహన్‌రావు, పార్కు అభివృద్ధి కమిటీ, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చెన్నుపాటి ప్రసాద్, కుర్రా భాస్కర్ రావు, గణపతి మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులను సత్కరిస్తున్న జేసీ గోపాలకృష్ణ

చేనేత ఉత్పత్తులను ఆదరించాలి

- జేసీ గోపాలకృష్ణ పిలుపు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేనేత ఉత్పత్తులను ఆదరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ అన్నారు. గురువారం చేనేత కార్మికులతో కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో జేసీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. స్వదేశీ ఉద్యమంలో చేనేత ఉత్పత్తులు కూడా కీలక పాత్ర పోషించాయన్నారు. కాల పరీక్షను ఎదుర్కొని నిలబడిన చేనేత రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చేనేత సొసైటీలకు ఆప్కో నుంచి రావాల్సిన బకాయిలు త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామని జేసీ హామీ ఇచ్చారు. ప్రతిసోమవారం కలెక్టరేట్‌లో జరిగే గ్రీవెన్స్ సందర్భంగా చేనేత ఉత్పత్తులను సొసైటీలు విక్రయించేలా అవకాశం కల్పిస్తామని జేసీ తెలిపారు. ఎల్‌డీఎం రమేష్ మాట్లాడుతూ చేనేతకారులకు ముద్ర రుణాలు త్వరగా మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు రఘునందన్ తదితరులు మాట్లాడారు. అంతకు ముందు ర్యాలీని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు ప్రారంభించారు. చేనేత, జౌళి శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వి. భీమయ్య, డెవలప్‌మెంట్ ఆఫీసర్ టి. వెంకటేశ్వర్లుతో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

కొనేవారు లేక.. పెట్టిన పెట్టుబడి రాక

- పొగాకు రైతుకు కునుకు కరువు





అమ్ముడుపోని పొగాకును చూపుతున్న మహిళా రైతు తిరుపతమ్మ (ఇన్‌సెట్లో)తర్లుపాడులో పొలాల్లోనే ఉంచిన బర్లీ పొగాకు బేళ్లు

మార్కాపురం రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : లక్షల పెట్టుబడులు పెట్టి సాగుకు చేసిన పొగాకు కొనేవారు లేక రైతులకు కునుకు పట్టడంలేదు. ఐటీసీ పొగాకు కంపెనీల ప్రతినిధులు, కింది స్థాయి సిబ్బంది పొగాకు కొనుగోలు చేస్తామని చెప్పి రైతులతో పొగాకు సాగు చేయించి పంట చేతికొచ్చిన తర్వా కొనేందుకు కంపెనీ వారు ముందుకు రావడం లేదని రైతులు విలపిస్తున్నారు. ఏం చేయాలో తెలియక ఇళ్లవద్దే సరుకు ఉంచి దిగాలుగా ఎదురుచూస్తున్నారు. ఆకు నాణ్యత లేదు, మేము చెప్పిన విస్తీర్ణంలో సాగు చేయలేదనే సాకులు చూపి పొగాకును కొనుగోలు చేయడం లేదని రైతులు అంటున్నారు. మార్కాపురం ప్రాంతంలో అధిక సంఖ్యలో రైతుల వద్ద పొగాకు నిల్వలు ఉన్నట్లు చెప్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి ఈ ప్రాంతంలో రైతుల వద్ద ఉన్న పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

నష్టాల ఊబిలో రైతులు

తర్లుపాడు : బీర్లీ పొగాకు రైతులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. మండలంలో సుమారుగా 1500 ఎకరాల్లో బర్లీ పొగాకును సాగు చేశారు. విపరీతమైన పెట్టుబడి ఖర్చులు, గిట్టుబాటు ధరలు లేకపోవడంతో భారీగా నష్టపోయారు. 2 నెలల నుంచి బర్లీ పొగాకును కొనుగోలు చేయకపోవడంతో ఇళ్ల వద్దే నిల్వలు పేరుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి సుమారు రూ.40వేల వరకు నష్ట పోయామని రైతులు చెప్తున్నారు. తర్లుపాడు, బొడిచర్ల, తాడివారిపల్లె, నాయుడుపల్లె, సీతానాగులవరం గ్రామాల్లో రైతుల వద్ద బర్లీ పొగాకు ఉంది. అధికారులు స్పందించి బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

సప్లై చానల్ నుంచి వృథాగా పోతున్న నీరు

- పేరుకున్న చెత్త, చిల్లకంప
- మరమ్మతులకు నోచుకోని వైనం
- బాగు చేస్తే 10 గ్రామాలకు ప్రయోజనం
- పట్టించుకొని ఇరిగేషన్ అధికారులు

పుల్లలచెరువు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గత కొద్ది రోజుల కిందట పుల్లలచెరువు మండలంలో కురిసిన వర్షాలకు వచ్చిన నీరు వృథాగా పోతోంది. ఓ వైపు ప్రభుత్వాలు వర్షపు నీటిని ఒడిసి పట్టాలని, నిల్వ చేయాలన్న లక్ష్యంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉపాధి పథకం ద్వారా ఫారం పాండ్లు, నీటి తొట్టెలను నిర్మిస్తున్నారు. అయితే సప్లై చానల్ ద్వారా వచ్చే వర్షపు నీరు మాత్రం వృథాగా పోతుంటే అధికారులకు పట్టడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. వారం కిందట పుల్లలచెరువు మండలంతో పాటు నల్లమల అటవీప్రాంతంలో కురిసిన వర్షాలకు భారీగా వరద నీరు దువ్వలేరు వాగు ద్వారా వచ్చింది. కోమరోలుకు సమీపంలో దువ్వలేరు నుంచి సప్లై చానల్ ద్వారా నీటిని తరలించేందుకు సప్లై చానల్ పూర్వం నుంచి ఉంది. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరు వచ్చినా చాపలమడుగు బ్రిడ్జి వద్ద చాపలమడుగు గ్రామ పంచాయతీ చెత్త, చిల్లకంపతో నీరు వృథాగా పోయింది.దీంతో మండలంలోని చెన్నంపల్లి, రామసముద్రం, త్రిపురాంతకం చెరువులకు నీరు చేరేది. అధికారుల నిర్లక్ష్యంతో సప్లై చానల్‌కు మరమ్మతులు చేయకపోవడంతో వర్షం కురిసిన ప్రతిసారీ నీరు వృథాగా పోతోంది. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



చాపలమడుగు వద్ద సప్లై చానల్ నుంచి వృథాగా పోతున్న వర్షపు నీరు

వాలిపడిన విద్యుత్ స్తంభాలు

కొప్పోలు రోడ్డులో తప్పిన ప్రమాదం ● 30 ఇళ్లకు నిలిచిన కరెంటు సరఫరా

● ఇబ్బందిపడుతున్న ప్రజలు



ఒరిగిపోయిన సైడు కాలువలోని స్తంభాలు

ఒంగోలు(రూరల్), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం కొప్పోలు రోడ్డులో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులతో స్థానికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డ్రైనేజీ నిర్మాణం కోసం ఇటీవల రోడ్డు మార్జిన్‌లో తవ్వకాలు చేపట్టారు. అయితే కొప్పోలు చెరువు వద్ద రోడ్డు మార్జిన్‌లో ఉన్న కంరెటు స్తంభాలు గురువారం ఒక్కసారిగా పక్కకు వాలిపడ్డాయి. అయితే ప్రజలకు, నివేశ గృహాలకు ఎలాంటి ప్రమాదం జరగపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. డ్రైనేజీ కాలువలు తవ్వకాలు చేయడంతో విద్యుత్ స్తంభాల వద్ద మట్టి తొలగించడంతో అవి నేల కొరిగాయి. అయితే కొన్ని స్తంభాలు భవనాలపై, మరికొన్ని ఇళ్ల పక్కన గల ఖాళీ స్థలాల్లో ఒరిగిపోవడంతో ఒక్కసారిగా కరెంటు సరఫరా నిలిచిపోయింది. ఈక్రమంలో ఆరు స్తంభాలు పడిపోగా సుమారు 30 గృహాలకు విద్యుత్ సరఫరా ఆగిపోయింది. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి కరెంటు సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఇళ్లపై ఒరిగిన కరెంటు స్తంభాలు

కాలువ కట్ట మట్టి తరలించిన వారిపై చర్యలు

● గుండ్లకమ్మ ప్రాజెక్టు ఉప విభాగం-4 ఉపకార్యనిర్వాహక ఇంజనీర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నాగులుప్పలపాడు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగులుప్పలపాడు-ఇంకొల్లు రోడ్డులోని ఒమ్మెవరం బస్‌షెల్టర్ వెనక గుండ్లకమ్మ ఎడమ కాలువ కట్ట గ్రావెల్‌ను తరలించిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు గుండ్లకమ్మ ప్రాజెక్టు ఉప విభాగం -4 ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్‌కే. సాధిక్‌బాషా గురువారం తెలిపారు. ఆంధ్రజ్యోతిలో 'కట్టను కొల్లగొట్టి.. గ్రావెల్ తరలిస్తున్న వైసీపీ నాయకుడు' కథనమంపై ఆయన స్పందించారు. గతంలో కూడా ఇదే మాదిరిగా అక్రమంగా గుండ్లకమ్మ కాలువల గ్రావెల్‌ను తరలించిన వారిపై నాగులుప్పలపాడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పుడు మరోసారి అదేవిధంగా ఎక్స్‌కవేటర్‌లతో కట్టను తవ్వి ట్రాక్టర్‌ల ద్వారా గ్రావెల్ తరలించినట్లు గుర్తించామని, సదరు తరలించిన వ్యక్తులను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి

● ఇరువురు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

సింగరాయకొండ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఇరువురు యువకులు మరో యువకుడిపై విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచారు. ఈ ఘటన మంగళవారం అర్థరాత్రి మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని పాతసంత వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జరుగుమల్లి మండలం తూమడు గ్రామానికి చెందిన కసుకుర్తి కోటేశ్వరరావు బైక్‌పై వెళ్తుండగా సింగరాయకొండ అంజనేయనగర్‌కు చెందిన బండి నవీన్, టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో నివాసం ఉంటున్న గంటిపూడి ప్రణయ్ ఇరవురు పూటుగా మద్యం సేవించి కోటేశ్వరరావుపై దాడిచేసి గాయపరిచారు. అనంతరం బాధితుడుని వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌లో చేరాడు. అక్కడ నుంచి వచ్చిన పోలీస్ ఇంటిమేషన్ మేరకు సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర ఇరువురు యువకులపై కేసు నమోదు చేశారు. గురువారం స్థానిక జాతీయ రహదారి కనుమళ్ల అడ్డరోడ్డులో నిందితులను అరెస్ట్ చేశారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించిందని ఎస్సై మహేంద్ర తెలిపారు.

ఉద్యోగుల పెండింగ్ బకాయిలను చెల్లించాలి



చర్చలో పాల్గొన్న సంఘ నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. సంఘం ఆధ్వర్యంలో గురువారం రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాల(రిమ్స్) ఆవరణలో నిర్వహించారు. ఉద్యోగాలకు రావాల్సిన ఆర్థిక బకాయిలను విడుదల చేయడంతో పాటు కొత్త పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేసి ఉద్యోగులకు ఐఆర్‌ను ప్రకటించాలని కోరారు. వేల్పుల శ్రీనివాస్‌యాదవ్, బాబురావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, ప్రతినిధులు శ్రీనివాసరావు, చంద్రశేఖర్, అంకబాబు, మహిళా విభాగం అధ్యక్షురాలు రజితమానస, సుమతి, ప్రసన్నకుమారి, ప్రసన్న, శేషవర్ధిని, శ్రీలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఏకేయూ ఆక్వాకల్చర్ విద్యార్థులకు ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో వైస్‌చాన్స్‌లర్ మూర్తి

ఒంగోలు విద్య, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రకేసరి యూనివర్సిటీలో ఆక్వాకల్చర్‌లో పీజీ చేసిన విద్యార్థులు తొమ్మిది మందికి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గురువారం ఒంగోలులోని యూనివర్సిటీలో జరిగిన ప్రాంగణ ఎంపికల్లో ఆక్వాకల్చర్ కోర్సులో చేరిన అందరూ ఉద్యోగాలు సాధించారు. నెల్లూరు ఆక్వా మెరైన కంపెనీ, భీమవరం రాయల్ మెరైన్ కంపెనీలు ప్రాంగణ ఎంపికలు నిర్వహించాయి. నెల్లూరు ఆక్వా మెరైన్ కంపెనీకి 8 మంది ఎంపిక కాగా వీరికి రూ.3లక్షల వార్షికవేతనం, ఉచిత లాడ్జింగ్,బోర్డింగ్ ఖర్చులు కంపెనీ భరిస్తుంది. భీమవరం రాయల్ మెరైన్ కంపెనీకి ఒకరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వీసీ చాంబర్‌లో విద్యార్థులను వైస్‌చాన్స్‌లర్ డీవీఆర్.మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబులు అభినందించి ఉద్యోగ ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో ఆల్ఫా మెరైన్ కంపెనీ ఎండీ సుధాకర్, హెచ్‌ఆర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం అందజేత



నగదును అందజేస్తున్న మహంకాళి శేషయ్య

ఒంగోలు(కల్చరల్), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం రంగారాయుడు చెరువు దగ్గర పునర్నిర్మాణం చేస్తున్న శ్రీభువనేశ్వరి సమేత పశుపతీశ్వరస్వామి దేవస్థాన నిర్మాణానికి బ్రాహ్మణ సేవాసమితి ఉపాధ్యక్షుడు మహంకాళి వెంకట శేషయ్య గురువారం లక్ష నూట పదహారు రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను సమితి కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటశేషయ్య మాట్లాడుతూ మహిమాన్వితమైన పశుపతీశ్వరస్వామి ఆలయ నిర్మాణంలో భాగస్వామి కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అగస్త్యరాజు శివసుబ్రహ్మణ్యం, సముద్రాల భీమశంకరశాస్త్రి, పరమాత్ముని నాగేశ్వరరావు, పిన్నంరాజు నరసింహారావు, కోటయ్య పాల్గొన్నారు.

ఒంగోలులో ఉత్సాహంగా క్రీడా పోటీలు



పోటీలకు హాజరైన క్రీడాకారులు

జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఒంగోలు మినీస్టేడియంలో జరిగే ఈ పోటీలకు వ్యాయామోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు వైశీనయ్య అధ్యక్షత వహించగా, డీఆర్వో చినఓబులేసు, డీఈవో కిరణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్, ఆర్చరీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, హాకీ, వాలీబాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- ఒంగోలు కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)

డిగ్రీ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలి

● నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

ఒంగోలు విద్య, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని ఒంగోలులోని డీఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘాలు డీసీజీటీఏ, జీసీటీఏ రాష్ట్ర శాఖల పిలుపు మేరకు అధ్యాపకులు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని ప్రభుత్వ విభాగాల్లో బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం డిగ్రీ అధ్యాపకుల బదిలీలు నిర్వహించకపోవడం పట్ల వారు అసహనం వ్యక్తం చేశారు. వెంటనే బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఎయిడెడ్ అధ్యాపకులను ప్రభుత్వ కళాశాలల్లో నియమిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలన్నారు. జాతీయ స్థాయిలో అమలులో ఉన్న విధంగా అధ్యాపకులను అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్లుగా రీడిజిగ్నేట్ చేయాలని కోరారు. ఈనెల 18లోపు సమస్యలను పరిష్కరించకపోతే విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అధ్యాపక సంఘాల నాయకులు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, ఆర్.ఇందిర, మంజుల భారతి, శ్రీనివాసరావు, యామిని అమ్మాజీ, సరళ, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ పోషణ



చెరువుకొమ్ముపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



పచ్చవ గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

● అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రదీప్‌కుమార్

ఒంగోలు(రూరల్), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ పోషణ లభిస్తుందని, అందువల్ల తల్లిపాల ప్రతి బాలింత ఈ విషయాన్ని తెలుసుకోవాలని ఒంగోలు రిమ్స్ మెడికల్ కళాశాల కమ్యూటీ మెడిసిన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం ఒంగోలు నగరం చెరువుకొమ్ముపాలెం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ బిడ్డపుట్టిన గంటలోపు లోనే తల్లిపాలు తాగించాలని, ముర్రుపాలలో పూర్తిస్థాయి పోషకాలు ఉంటాయని చెప్పారు. బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమన్నారు. బిడ్డకు ఆరు నెలలు పాటు తప్పనిసరిగా పాలు ఇవ్వాలని కోరారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. బాలింతలకు పండ్లు పంపిణీ చేసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రమ, హెచ్‌ఈవో తాళ్లూరి వెంకటేశ్వర్లు, వైద్యశాఖ సోషల్‌వర్క్ లెక్చరర్ రవిశంకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు వెంకాయమ్మ, సుకృత, శేషమ్మ, ప్రసూనాదేవి, ఉపాధ్యాయుడు గోవిందరాజు పాల్గొన్నారు

మద్దిపాడు: తల్లిపాలలో ఎన్నో పోషకాలు ఉంటాయని , అవి బడ్డకు ఎంతో ఆరోగ్యాన్ని ఇస్తాయని సీడీపీవో ఇవాంజలిన్ పేర్కొన్నారు. గురువారం మద్దిపాడులో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు బిడ్డకు పాలిస్తే పోషకాహారంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సూపర్‌వైజర్ జ్యోతి, పద్మావతి, నాగరాజకుమారి, రాజేశ్వరి, అనంతలక్ష్మి, రామాంజమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

జరుగుమల్లి (కొండపి): తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని ఐసీడీఎస్ అధికారులు, వైద్య, అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన ర్యాలీ పచ్చవ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా కామేపల్లి పీహెచ్‌సీ సీహెచ్‌వో దీప్తి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు తాగించడం వల్ల బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యం పెంపొందించుకోవాలని కామేపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ ఆర్.విజయ తెలిపారు.

టీడీపీ నాయకుల చొరవతో రోడ్డు అభివృద్ధి

● హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

నాగులుప్పలపాడు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచక గుంతలమయంగా ఉన్న రోడ్డు విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు టీడీపీ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు కాకతీయ సేవా సమితి సహకారంతో రోడ్డు అభివృద్ధి చేశారు. ఉప్పుగుండూరు గ్రామంలోని ఊరచెరువుకు పడమర వైపు ఉన్న రోడ్డు దెబ్బతిని ఆ ప్రాంత ప్రజలు అగచాట్లు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలోనూ ఆ రోడ్డు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. ఈ నెల 10వ తేదీన యాదవుల కులదైవం నాగార్పమ్మ దేవత కొలుపులు జరగనుండగా దెబ్బతిన్న రోడ్డును అభివృద్ధి చేయాలని టీడీపీ బీసీ సెల్ నాయకుడు నక్కల శ్రీకాంత్ ఆధ్వర్యంలో యాదవ సామాజిక వర్గం ప్రజలు గురువారం గ్రామ టీడీపీ నాయకులను కోరారు. దాంతో గ్రామ అధ్యక్షుడు కాట్రగడ్డ చంద్రబాబు, కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు కనగాల కృష్ణ స్వచ్ఛందంగా యుద్ధ ప్రాతిపదికన ఎక్స్‌కవేటర్‌తో చెట్లు తొలగించి గుంతలను పూడ్చించి రోడ్డును అభివృద్ధి చేశారు. దీంతో ఆ ప్రాంతవాసులు టీడీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గోగినేని శేషగిరి, గుమ్మడి చిన్నా, రమేష్, మద్దిన బంగారుబాబు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

రేపు చీమకుర్తిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సభ, ర్యాలీ

● నియోజకవర్గ ఇన్‌చార్జిగా సుధాకర్

● జిల్లా అధ్యక్షుడు సైదా వెల్లడి

చీమకుర్తి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న సభ, ర్యాలీని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా కోరారు. గురువారం చీమకుర్తిలో జరిగిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా పసుమర్తి సుధాకర్‌ని అధిష్టానం నియమించినట్లు తెలిపారు. సుధాకర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం చీమకుర్తిలో శనివారం జరగనుందన్నారు. పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు పాల్గొంటారని ఆయన చెప్పారు. అనంతరం పసుమర్తి సుధాకర్ మాట్లాడుతూ తనకు పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను అందరి సహకారంతో విజయవంతం చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసన్నరాజు, తుమ్మల సుబ్బారావు, ఇరిగినేని వెంకటనరసయ్య, వేల్పుల వెంకటేశ్వర్లు, కొప్పుల శివశంకర్, దుంప యలమందారెడ్డి, చిరంజీవి, వర్ధన్‌రావు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సైదా, సుధాకర్

గంజాయి వినియోగిస్తే కఠిన చర్యలు : ఎస్‌ఐ

చీమకుర్తి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి) : గంజాయి వినియోగించినా, విక్రయించినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కృష్ణయ్య హెచ్చరించారు. పల్లామల్లిలో డెయిరీ ఫాంలలో పనిచేస్తున్న బిహార్ రాష్ట్ర కూలీలతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగిస్తూ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

పల్లామల్లి పరిసరప్రాంతాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై గురువారం పోలీసులు ఆకస్మికదాడులు నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి సుమారు రూ.29వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ సుబ్బారావు తెలిపారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సంతనూతలపాడు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): కనిగిరిలో ఈనెల 12, 13వ తేదీల్లో జరిగే వ్యవసాయకార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా బి.మాచవరం గ్రామంలో గురువారం కరపత్రాలను పంపణీ చేసి ప్రచారం నిర్వహించారు. వ్యవసాయరంగంపై ఆధారపడి 70 శాతం మంది కూలీలు పనిచేస్తున్నారని తెలిపారు. రాబోయే కాలంలో కూలీల సమస్యల పరిష్కార కోసం చర్చించుకునేందుకు కనిగిరిలో జరిగే మహాసభలు మంచి అవకాశమని చెప్పారు. కూలీలు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎ.శేషారావు, నాయకులు పాల్గొన్నారు.

దత్తత కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలి

కొండపి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా ఎంపికచేసిన బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమాన్ని రెండు రోజుల్లో పూర్తి చేయాలని పీ-4 కార్యక్రమ కొండపి నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీధర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కొండపిలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగారు కుటుంబాలుగా అర్హత ఉంటే నిర్ధారించి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాన్ని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో పి.రామకృష్ణ, తహసీల్దార్ ఎస్.శ్రీనివాసరావు, ఈవోఆర్డీ అంజలీదేవి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి : పేదరికం నిర్మూలనకోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీ4 కార్యక్రమంపై గురువారం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి వరకుమార్ పీ4సర్వే నిర్వహణపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో రాఘవేంద్ర, కమిషనర్ రామకృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో ఆరోగ్య పంటలు

కొండపి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): పంటలకు సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా ఆరోగ్యకరమైన పంటలను పండించవచ్చని ఏవో మాల్యాద్రి అన్నారు. గురువారం పెట్లూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం ఎంటీ ఎస్తేరురాణి మాట్లాడుతూ రైతులకు సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో సీఈవో వెంకటరత్నం పాల్గొన్నారు.

విద్యాశక్తి కార్యక్రమం బహిష్కరణ: ఫ్యాప్టో

ఒంగోలు విద్య, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉన్నత పాఠశాలల్లో ప్రవేశపెట్టిన విద్యాశక్తి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు ఫ్యాప్టో ప్రకటించింది. ఈ మేరకు గురువారం ఒంగోలులో డీఈవో కార్యాలయంలో ఏడీకి సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. గణితం, సైన్స్, ఇంగ్లీషు కెరియర్ గైడెన్స్‌ను బేసిక్ నాలెడ్జిని పెంచేందుకు విద్యాశక్తి పేరుతో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. మొదట ఐచ్ఛికం అన్న ప్రభుత్వం తర్వాత బలవంతంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తూ విద్యార్థులను తీవ్ర వత్తిడికి గురిచేస్తుందన్నారు. సాయంత్రం 4నుంచి 6గంటల వరకు విద్యార్థులను కచ్చితంగా కూర్చోబెడుతున్నారు. రివ్యూల పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని, బలవంతంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ కె.ఎర్రయ్య, యూటీఎఫ్ నాయకుడు ఎస్.రవి, ఏపీటీఎఫ్ నాయకుడు డి.శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స.హ. చట్టంపై అవగాహన పెంచుకోవాలి

మద్దిపాడు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఉపసర్పంచ్ ముల్లూరు మురళి అన్నారు. గురువారం దొడ్డవరప్పాడు గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం కింద కార్యాలయాల్లో సమాచారం తీసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వీఆర్వో అంకమ్మ, డిజిటల్ అసిస్టెంట్ నీలిమ, జి.సాయిచంద్, బి.రాంబాబు, హేమలత, స్వాతి, జి.సతీష్, ఎల్.తరుణ్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం చేస్తే చర్యలు



మాట్లాడుతున్న సీఐ అపర్ణ

మద్దిపాడు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద పాడి గేదెలను పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ సీఐ అపర్ణ హెచ్చరించారు. గురువారం మద్దిపాడు వెలుగు కార్యాలయాన్ని సందర్శించి రికార్డును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అపర్ణ మాట్లాడుతూ వెలుగు సభ్యులకు అన్ని సంక్షేమ పథకాలను అందజేసేలా చూడాలని, అన్ని యూనిట్లు గ్రౌండింగ్ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం కాకుమాను సుబ్బారావు, వెంకటసుబ్బయ్య, విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వేలో పొరపాట్లు లేకుండా చూడాలి

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పటిష్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం రీసర్వేపై రాజధానిలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో నిర్దశించిన సమయంలోపు రీ సర్వే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం

● కేసు నమోదు చేసిన పోలీసులు

ఒంగోలు క్రైం, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం ఎన్.అగ్రహారంలోని వెంగమ్మగారి కుంటలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం బుధవారం లభ్యం కాగా కొప్పోలు వీఆర్వో జి.గంగాభవాని ఫిర్యాదు మేరకు ఒంగోలు తాలుకా పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. మృతదేహంపై బలమైన గాయాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో యువకుడిని హత్య చేసి కుంటలో పడవేసి ఉంటారని భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేశాఖలోని సమస్యలను పరిష్కరించాలి

● ఎంపీ మాగుంట

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లాలో చాలా కాలంగా రైల్వేశాఖలో అపరిష్కృతంగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీలు కోరారు. ఢిల్లీలో గురువారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి సమస్యలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రకాశం జిల్లాలో రైల్వేకు సంబంధించి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఆయా సమస్యలపై రైల్వేశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని మాగుంట తెలిపారు.

బంగారు కుటుంబాల దత్తత పూర్తి చేయాలి

సంతనూతలపాడు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పీ4కు సంబంధించి బంగారు కుటుంబాల దత్తత రెండురోజుల్లో పూర్తిచేయాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎస్.వరకుమార్ తెలిపారు. గురువారం సంతనూతలపాడు మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి.సురేష్‌బాబు అధ్యక్షతన పీ4 కార్యక్రమంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాలమేరకు వీలైనంత మేరకు రెండు రోజుల్లో బంగారు కుటుంబాల దత్తత పూర్తికావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వో పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ సంఘం హర్షం

సంతనూతలపాడు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో నాయీబ్రాహ్మణ బార్బర్ షాపులకు 150 నుంచి 200 యూనిట్లకు ఉచితవిద్యుత్ పెంచడంపై నాయీ బ్రాహ్మణసంఘం నాయకులు నరసింహారావు గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కులను ఏర్పాటు చేయాలి

● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి విజయానంద్

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కులు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటుకు కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన భూములను గుర్తించాలన్నారు. రోడ్లు, పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పీ4 అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం అంశాల దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ ఆర్.గోపాలకృష్ణ, డీఆర్వో చిన ఓబులేషు, అధికారులు నారాయణ, శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటేశ్వర్లు, సీపీవో స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

● మాజీ మంత్రి మేరుగ

ఒంగోలు(రూరల్), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రైతులు వద్ద ఉన్న పొగాకును పూర్తిస్థాయిలో తక్షణమే కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు పొగాకు బోర్డు వేలం కేంద్రం-2ను ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ బోర్డు చైర్మన్, బోర్డు ఈడీ వ్యాపారులతో కుమ్మక్కై రైతుల వద్ద నుంచి పొగాను అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. దీనికితోడు నోబిడ్‌లు చేయటంతో రైతులు అల్లాడుతున్నారని చెప్పారు. మార్కెఫెడ్‌ను రంగంలోకి దించి పొగాకును కొనుగోలు చేయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ ఒంగోలు నియోజక వర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, నాయకులు మారెళ్ల బంగారుబాబు, పోలవరపు శ్రీమన్నారాయణ, మన్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన మోటార్‌సైకిల్

● మహిళకు తీవ్రగాయాలు

సింగరాయకొండ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ముందువెళ్తున్నకారు ఆకస్మాత్తుగా ఎడమవైపు తిప్పడం వల్ల వెనుకవైపు వస్తున్న మోటార్ సైకిల్ అదుపుతప్పి కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్‌సైకిల్‌పై ప్రయాణిస్తున్న కొండపి మండలం కె.ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుంజి వెంకటరత్తమ్మ తీవ్ర గాయాలపాలైంది. ఈ ఘటన సింగరాయకొండలోని గురుకుల పాఠశాల ఎదుట గురువారం చోటుచేసుకుంది. వెంకటరత్తమ్మ రోడ్డుపై పడటంతో తీవ్రగాయాలు కాగా వెంటనే వారి కుటుంబ సభ్యులు స్థానిక ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు.


రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను మాయం చేసిన ఆక్రమణదారులు


మార్కాపురం అడ్డరోడ్డు సమీపంలో 23 సెంట్ల ప్రభుత్వ భూమి వద్ద లేని హెచ్చరిక బోర్డులు


కంభాలపాడు సచివాయం వద్ద సర్వే నెంబరు 45/1లో దుక్కి దున్నిన ఆక్రమణదారులు

హెచ్చరిక బోర్డులు మాయం..!

- అధికారుల స్పందన అంతంతమాత్రం
- యథేచ్ఛగా ఆక్రమణలు
- పటిష్ట చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

పొదిలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. అయినా రెవెన్యూ అధికారులు నామమాత్రపు చర్యలతో మమ అనిపిస్తున్నారు. దీంతో అక్రమార్కుల దృష్టిలో వారు అలుసైపోతున్నారు. ఒకప్పుడు మేజిస్ట్రియల్ అధికారాలు కలిగిన తహసీల్దార్‌లు ఇప్పుడు చూస్తూ ఉండిపోతున్నారు. దీంతో ఆక్రమణదారులు నిత్యం చెలరేగిపోతున్నారు. దినపత్రికల్లో భూ ఆక్రమణలపై కథనాలు రాగానే అధికారులు స్థలాన్ని పరిశీలించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఆ తరువాత అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అధికారులు ఏర్పాటు చేసిన బోర్డులను అక్రమార్కులు మాయం చేస్తూ.. కబ్జాల పర్వాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో మార్కాపురం అడ్డరోడ్డు పొదిలి మార్కాపురం ప్రధాన రహదారికి ఆనుకొని సర్వే నెంబర్ 83లో ఉన్న కోట్ల విలువ చేసే 23 సెంట్ల ప్రభుత్వ భూమిని అప్పటి ప్రజా ప్రతినిధులు ఆక్రమించుకున్నారని పత్రికల్లో రావడంతో అప్పటి తహసీల్దార్ తూతూమంత్రంగా రక్షణ బోర్డును ఏర్పాటు చేశారు. రెండురోజులకే ఆ బోర్డులు మాయమయ్యాయి. ఆ తరువాత ఆస్థలం ఏమైందో రెవెన్యూ అధికారులకు తెలియలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ప్రస్తుతం ఆ స్థలం నాదంటే నాదంటూ పలువురు తెరపైకి వచ్చారు. అలాగే ఈఏడాది మేలో ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన తహసీల్దార్ కృష్ణారెడ్డి సర్వే నెంబర్ 217లో 3ఎకరాల 6సెంట్లు, 219/2లో 1 ఎకరం 86సెంట్లు భూమి (గయాల్‌గా) ఉందని వీఆర్వో మోషాతో బోర్డును ఏర్పాటు చేయించారు. ఆ తరువాత వీఆర్వోగానీ, రెవెన్యూ సిబ్బందిగానీ పట్టించుకోకపోవడంతో ఒక బోర్డు చిరిగి గాలికిపోయింది. మరో బోర్డు అసలు ఏర్పాటు చేసిన ప్రదేశంలో లేదు. ప్రభుత్వ భూముల్లో అలాంటి బోర్డులను ఏర్పాటు చేస్తే ఉంటాయా అనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా కంభాలపాడు పంచాయతీలో 45/1లో ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత సచివాలయం ఏర్పాటు చేశారు. మరికొంత భూమి ఉంది దీన్ని ఆక్రమణదారుడు నాది అంటూ గతంలో చూట్టూ కాలువ తీశాడు. స్పందించిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఆక్రమణ జరిగిన ప్రదేశానికి వెళ్లి ప్రభుత్వ భూమిగా గుర్తించారు. పంచాయతీ అధికారుల సమక్షంలో సర్వే చేసి పంచాయతీకి అప్పగించారు. అయిన ఆక్రమణదారుడు కందిని సాగుచేశాడు. కందిపంట దున్ని మరలా పొలంసాగు చేయడానికి దక్కిదున్ని సిద్ధం చేశాడు. కానీ అధికారులు ఇప్పటికీ ఆ పొలంలో ఎటువంటి హెచ్చరిక బోర్డ్‌లూ ఏర్పాటు చేయలేదు, చర్యలు కూడా లేవు. ఇప్పటికైనా రెవెన్యూ, నగరపంచాయతీ అధికారులు కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు, పొలాలు అన్యాక్రాంతం కాకుండా గట్టి రక్షణ చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ కృష్ణారెడ్డి, నగరపంచాయతీ కమిషనర్ కేఎల్‌ఎన్ రెడ్డిని వివరణ కోరగా.. దీనిపై చర్చించి స్థిరంగా ఉండేలా బోర్డులను ఏర్పాటు చేస్తామని తెలిపారు.


ఒంగోలుకు బయలుదేరిన నాయకులు

ఒంగోలు ర్యాలీకి బీజేపీ శ్రేణులు

గిద్దలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలుకు విచ్చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ కార్యక్రమానికి స్థానిక నాయకులు నాయకులు తరలివెళ్లారు. తొలుత చాయ్ పే చర్చ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి, అర్హులైన వారికి అమలు అయ్యేలా చూడడం, కరపత్రాలను ప్రజలకు అందచేయడం, పార్టీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లాంటి కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం ఒంగోలు తరలివెళ్లారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు ఎ.ఉదయ్‌శంకర్, రామాంజనేయులు, నాగేశ్వరరావు, శివపురం రవికుమార్, పుల్లయ్య పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పర్యటనలో భాగంగా ఒంగోలు వస్తున్న నేపథ్యంలో మండలానికి చెందిన బీజేపీ నాయకులు గురువారం తరలివెళ్లారు. మండల అధ్యక్షురాలు మల్లేశ్వరి ఆధ్వర్యంలో వైపాలెం ఇన్‌చార్జి ఎనుముల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షుడు వీరారెడ్డి వెళ్లారు. ఒంగోలులోని ఎం ఎస్ కల్యాణ మండపంలో మాధవ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.

సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలి

పుల్లలచెరువు, ఆగష్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు జరుగనున్న సీపీఐ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి గురునాథం కోరారు. గురువారం మండలంలోని ముటుకుల, మానేపల్ల తెల్లగట్లలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు డి శ్రీనివాస్,సీపీఐ సినీయరు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గంజాయి దొంగలను గుర్తించాం

పొదిలి ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గంజాయి దొంగలను గుర్తించామని, త్వరలో వారిని అరెస్ట్ చేస్తామని ఎస్ఐ వేమన తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పొదిలిలో గంజాయి విక్రయించేవారిని, సేవించే వారిని గుర్తించినట్లు తెలిపారు. త్వరలో వారిని అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మత్తు పదార్థాలు విక్రయించేవారు, సేవించేవారి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఎస్ఐబీ చర్చి నూతన కమిటీ ఎన్నిక


నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

మార్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి (ఎస్ఐబీ) నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. ఈ సందర్భంగా మార్కాపురం బాపిస్ట ఫీల్డ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జె.దేవదానం మాట్లాడుతూ 2025 జూలైలో చర్చికి సంబంధించి ఎటువంటి ఎన్నికలు జరగలేదన్నారు. పూర్వ కార్యవర్గ సభ్యుల సారథ్యంలోనే అన్ని సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. చర్చి నూతన కమిటీ ప్రెసిడెంట్‌గా కటికల చార్లెస్, కార్యదర్శిగా ప్రసంగి, కోశాధికారిగా కిరణ్‌కుమార్‌ను ఎన్నుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో చర్చి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బైకు నుంచి జారిపడి విద్యార్థిని మృతి


కీర్తన మృతదేహం

త్రిపురాంతకం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సెలవులకు ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు బైకు పైనుంచి జారిపడి విద్యార్థిని మృతి చెందిన ఘటన మండలంలోని కంకణాలపల్లి వద్ద గురువారం జరిగింది. వరుసగా మూడు రోజులు సెలవు రావడంతో త్రిపురాంతకం కస్తూర్బా జూనియర్ కాలేజీలో ఇంటర్ రెండో సంవత్సరం చదవుతున్న జీ కీర్తన (17)ను తండ్రి బైక్‌పై స్వగ్రామం కురిచేడు తీసుకెళ్తుండగా బైకు పై నుంచి జారి పడడంతో కీర్తనకు బలమైన గాయాలయ్యాయి. త్రిపురాంతకంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వినుకొండ తరలించగా అక్కడ మృతి చెందింది.

రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

మార్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా నాయకుడు దగ్గుబాటి సోమయ్య కోరారు. పెద్దదోర్నాల మండలం చిన్నగుడిపాడులో అప్పులబాధతో కౌలు రైతు నాలి శివ గురువారం ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబాన్ని రైతు సంఘం నేతలు పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో రఫీ, బాలనాగయ్య, తిరుపతిరెడ్డి, రూబెన్ పాల్గొన్నారు.

చినుకు పడితే మంటలే..!

- 11 కేవీ విద్యుత్ లైన్‌తో పొంచి ఉన్న ప్రమాదం
- భయాందోళనలో ప్రజలు


మరమ్మతులు చేస్తున్న లైన్‌మన్

రాచర్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అనుములవీడు ఎస్సీ కాలనీలో ఇళ్లపై ఉన్న 11కేవీ విద్యుత్ లైన్‌తో ప్రమాదం పొంచి ఉంది. దీంతో కాలనీ ప్రజలు భయాందోళనలతో కాలం గడుపుతున్నారు. కొన్ని ఏళ్లుగా 11కేవీ విద్యుత్ లైన్ దళిత కాలనీలోని ఇళ్లపై ఉంది. వాన కురిసినా, ఉరుములు, మెరుపులు మెరిసినా ఆ లైన్ వలన నిత్యం మంటలు చెలరేగుతున్నాయి. దీంతో అనేక పర్యాయాలు జరగరాని ప్రమాదాలు కూడా జరిగిన సందర్భాలు లేకపోలేదు. ఈ సమస్యపై అనేక పర్యాయాలు ప్రజా ప్రతినిధులకు, ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప పరిష్కరించిన పాపాన పోలేదు. ఇటీవల కాలంలో విద్యుత్ అధికారులకు జరిగిన, జరుగుతున్న పరిణామాలు వివరిస్తే త్వరలో తొలగిస్తామని చెప్తున్నారే కానీ ఇంతవరకు అతీగతి లేదు. గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా పడిన చిన్నపాటి వర్షానికి 11 కేవీ లైన్‌లో మంటలు, శబ్దాలు రావడంతోపాటు ఒకటి, రెండు కాకులు చనిపోయాయి. దీంతో ప్రజలు ఆందోళనకు గురై వెంటనే విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేశారు. లైన్‌మెన్ రహమత్ బాషా అందుబాటులోకి వచ్చి విద్యుత్ లైన్‌ను పరిశీలించగా తీగలు తెగినట్లు డిస్కులు కాలినట్లు తేలింది. వాన కురుస్తున్న సమయంలో అతను లైన్ పైకి ఎక్కి మరమ్మతులు చేయడం ప్రారంభించాడు. సాయంత్రం 4గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. రాత్రి 7గంటలైనా విద్యుత్ సరఫరా లేక, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చినుకు పడితే మంటలు మండడం, శబ్దాలు రావడం ప్రమాదకరంగా మారిందని తాత్కాలిక మరమ్మతుల ద్వారా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే ఇళ్లపై ఉన్న లైన్ తొలగించి తమకు న్యాయం చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.


జోరు వానతో జలమయమైన సింగరి వీధి

మార్కాపురంలో భారీ వర్షం

మార్కాపురం, ఆగస్టు 3 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఎండ వేడిమితో అల్లాడిపోయిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు. మధ్యాహ్నం 3.00 గంటలకు మొదలైన వర్షం సాయంత్రం 5.00 గంటల వరకు కురిసింది. పట్టణంలోని పలు లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలిచాయి. కొన్నిచోట్ల మురికి కాలువలు పొంగిపొర్లాయి. పట్టణంలోని చెరువుకు సప్లై చానల్ ద్వారా నీరు చేరింది.

భోజన పథకాన్ని అమలు చేయాలి


ఇంటర్ బోర్డు అధికారికి వినతిని అందజేస్తున్న నాయకులు

గిద్దలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ బోర్డు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గా బాధ్యతలు చేపట్టిన ఎ.సైమన్ విక్టర్‌ను ఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మాదిరిగా ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యే విధంగా చూడాలని వినతిపత్రం అందచేశారు. ఉచిత పాఠ్యపుస్తకాలను కూడా పంపిణీ చేయాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సైమన్‌విక్టర్ హామీ ఇచ్చినట్లు కార్యక్రమంలో పాల్గొన్న ఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన సలహాదారుడు, స్థానిక వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, రాష్ట్ర కోశాధికారి పాటిబండ్ల లాబన్ ఒక ప్రకటనలో తెలిపారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం


వారోత్సవాల్లో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది, తల్లులు

మార్కాపురం రూరల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : తల్లిపాలు బిడ్డకు అమృతమని ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి అన్నారు. మండలంలోని గోగులదిన్నె గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు, గర్భిణులు తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాలన్నారు. ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నీలోఫర్, కార్యకర్తలు మల్లేశ్వరి, లలితమ్మ, పార్వతి, ఏఎన్‌ఎం విజయ, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి పథకానికి బస్సులు సిద్ధం

పొదిలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : స్త్రీశక్తి పథకానికి ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉన్నాయని ఆర్‌ఎం సత్యనారాయణ అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్సు డిపోలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బస్సుల కండీషన్, మరుగుదొడ్ల పరిశుభ్రతపై దృష్టి సారించామన్నారు. దీనిలో భాగంగా పొదిలి డిపోను సందర్శించామన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్త్రీశక్తి పథకం ఏర్పాట్లను అన్ని డిపోల్లో పరిశీలిస్తున్నామన్నారు. ప్రధానంగా బస్సుల కండీషన్, మరుగుదొడ్ల పరిశుభ్రత, పరిశరాల పరిశుభ్రతపై దృష్టి సారించామని తెలిపారు. ప్రయాణికులు ఎక్కువగా ఉన్నచోట్ల ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వినతుల మేరకు అదనపు బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. టికెట్లపై ప్రయాణ వివరాలతో పాటు ధర కూడా ఉంటుందని, మహిళా ప్రయాణికులు ఏదైనా గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ తీసుకుని ప్రయాణించవచ్చన్నారు. కార్యక్రమంలో డీఎం శంకర్రావు, సీఐ ధనలక్ష్మి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.


బస్సుల వివరాలను తెలుసుకుంటున్న ఆర్ఎం సత్యానారాయణ

వైసీపీ పాలనలో పారిశ్రామికవేత్తలు పరార్

జాబ్‌మేళాలలో ఎరిక్షన్‌బాబు


జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

పెద్ద దోర్నాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ పాలనలో పారిశ్రామిక వేత్తలు పారిపోయారని, దాంతో యువతకు ఉద్యోగాలు, ఉపాధి కరువయ్యాయని టీడీ పీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. స్థానిక బట్టు విద్యా సంస్థల ఆవరణలో ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో గురువారం మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. గతంలో వైసీపీ నేతలు ఇంజనీరింగ్ కాలేజీలకు వెళ్లి విద్యార్థులతో లెక్కలేనన్ని మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదన్నారు. అంతేకాకుండా పరిశ్రమల ఏర్పాటు కోసం వచ్చే పారిశ్రామిక వేత్తలను భయపెట్టి వారు పరారయ్యేలా చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏటా 5 లక్షల మందికి చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే 16 వేలకు పైగా మెగా డీఎస్సీని ప్రకటించారన్నారు. 11 కంపెనీల ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 124 మంది యువతీ యువకులు పాల్గొన్నారు. 80 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు బట్టు విద్యా సంస్థల చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీఈవో రమాదేవి, ఎంఈవో మస్తాన్ నాయక్, సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్ రెడ్డి, కళాశాలల చైర్మన్ బట్టు రమణారెడ్డి, టీడీపీ నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్యవెచ్చా హరగోపాల్, చంటి, కే సుబ్బారెడ్డి, షేక్ మంజూర్ బాషా, ఇస్మాయిల్, మౌలాలి, జంగిలి పిచ్చయ్య పాల్గొన్నారు

మీ పాలనంతా కల్తీ మద్యం, ఇసుక దోపిడీ, అవినీతి

- అభివృద్ధి చేతగాని మీరా ఆరోపణలు చేసేది
- ఎమ్మెల్యే చంద్రశేఖర్‌పై ఎరిక్షన్‌బాబు ఆగ్రహం

దొంగల పార్టీ పాలనలో కల్తీ మద్యం అమ్మకాలు చేసి, వచ్చిన సొమ్ముతో నియోజవర్గంలో ఖర్చు పెట్టి గెలిచిన మీరు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిపై విమర్శలు చేయడమేంటని టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని అమానిగుడిపాడులో పలు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే చంద్ర శేఖర్ ఆరోపణలు, విమర్శలను గూడూరి ఖండించారు. కల్తీ మద్యంతో రాష్ట్రంలో 30వేల మంది ప్రాణాలు బలిగొన్నది వైసీపీ నేతలు కాదా అన్నారు. పేదల డబ్బుతో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయి అవినీతి ఆరోపణలపై జైలుపాలైనది మీ నేత కారా అని ప్రశ్నించారు. అవినీతికి పాల్పడిన వైసీపీ నేతలు జైలులో ఉన్నదానిని మరిచి అధినేత మెప్పు కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ప్రజలు ఊరుకోరన్నారు. మీ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అభివృద్ధి చేతగాని మీరు విమర్శలు చేయడం సరికాదన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం కాదు.. నిరూపించాలని ఎమ్మెల్యేకు ఎరిక్షన్‌బాబు సవాల్ విసిరారు. సమావేశంలో ఎంపీపీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, పుల్లలచెరువు మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు వేగినాటి శ్రీను, వెంగళరెడ్డి, శనగ నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, అంజయ్య, కంచర్ల సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మి వ్రతం

గిద్దలూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : శ్రావణ మాస పూజల్లో భాగంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఆవరణలో 8వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహికంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు వాడకట్టు రంగసత్యనారాయణ, కార్యదర్శి తుమ్మలపెంట సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. వరలక్ష్మి వ్రతంలో పాల్గొనే ఆర్య వైశ్య మహిళలు తమ పూజాసామాగ్రిని వారే తెచ్చుకోవాలని, శుక్రవారం సాయంత్రం అమ్మవారు వరలక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. అనంతరం గుడి ఉత్సవం ఉంటుందని పేర్కొన్నారు.

నేడు మాస్టర్ ప్లాన్‌పై అవగాహన

మార్కాపురం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): శుభం కన్వెన్షన్ హాలులో మార్కాపురం మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన మాస్లర్‌ప్లాన్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ డీవీఎస్ నారాయణరావు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరవుతారన్నారు. అభ్యంతరాలు ఉంటే అక్కడే స్వీకరిస్తామన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం

ఎర్రగొండపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు సైబర్ నేరాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, క్రమశిక్షణతో చదువు కోవాలని ఎస్ఐ చౌడయ్య అన్నారు. గిరిజన జూనియర్ కాలేజీ విద్యార్థులకు గురువారం సైబర్ నేరాల పట్ల ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో అవగాహన కల్పించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లతో స్నేహభావంతో మెలగాలన్నారు. ర్యాగింగ్‌లకు పోయి భవిష్యత్‌లను పాడుచేసుకోవద్దని సూచించారు. సమావేశంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


కంది విత్తనాలను పంపిణీ చేస్తున్న కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

ఉచితంగా కందులు పంపిణీ

పొదిలి ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అక్కచెరువు, మల్లవరం గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు గురువారం ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ రెండు గ్రామాల్లో 350 ఎకరాలలో కంది సాగుకోసం ఎల్‌ఆర్‌జీ 52 రకం విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ తెగుళ్లను తట్టుకునే మేలు రకం నాణ్యమైన విత్తనాలను రైతులు ఎంచుకోవాలని ఆయన సూచించారు. శాస్త్రవేత్త వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎల్ ఆర్‌జీ 52 రకం కంది 160 నుంచి 170 రోజుల కాలపరిమితితో ఎకరానికి 5 నుంచి 6 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

పగిలిన పైపులైన్.. వృథాగా సాగర్ నీరు

పొదిలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లవరం గ్రామం సమీపంలో కనిగిరి వైపు వెళ్లే సాగర్ నీటి ప్రధాన పైపు లైన్ పగిలి నీరు వృథాగా పోతోంది. నూతన పైపులైన్ బిగిస్తున్న పనులలో భాగంగా ఎక్స్‌కవేటర్ తగలడంతో పైపు పగిలినట్లు స్థానికులు చెప్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.


పైపులైన్ పగిలి వృథాగా పోతున్న నీరు

నేడు మహాలక్ష్మమ్మ జాతర

ముండ్లమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమా మహేశ్వర అగ్రహారంలో వేంచేసి ఉన్న శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారి జాతర శుక్రవారం వైభవంగా జరగనుంది. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో మూడవ శుక్రవారం రోజున జాతర జరుగుతుంది. ఈసందర్భంగా గత రెండు రోజుల నుంచి అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామంలోని ఒడియ రాజుల ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటుచేశారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దర్శి సీఐ వై.రామారావు ఆధ్వర్యంలో ముండ్లమూరు ఎస్ఐ కమలాకర్ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

పీసీపల్లి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరుకూరివారిపల్లి గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరుగుతుందని ఆగ్రామ టీడీపీ నాయకులు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త కొప్పల్లి సురేష్‌చౌదరి సమకూర్చిన కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి ఆవిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు.

ఒంగోలుకు తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు

పామూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఒంగోలులో గురువారం జరిగిన బీజేపీ శోభాయాత్రకు ఆపార్టీ మండల శ్రేణులు తరలివెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన మాధవ్ తొలిసారిగా ఒంగోలు వచ్చారు. ఈసందర్భంగా జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సమావేశం అనంతరం మాధవ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కేవీ రమణయ్య, మండల అధ్యక్షుడు ఉమ్మడి శ్రీను, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, విజయకుమారచారి, కార్యదర్శి శివకృష్ణ, ఫణికుమార్, పోసం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

వెలిగండ్ల, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై రైతులకు గురువారం మండలంలోని మరపగుంట్ల పంచాయతీలో శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఆత్మ వ్యవసాయ పరిశోధన సంస్థ ఒంగోలు శాస్త్రవేత్త వరప్రసాద్, వ్యవసాయ సంచాలకులు షేక్ జైనులబ్దీన్ పాల్గొన్నారు. శాస్త్రవేత్త వరప్రసాద్ మాట్లాడుతూ కంది, సజ్జ, పత్తి పంటలకు సోకే తెగుళ్ల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శిల్ప అక్రమ్, శిరీష, కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పసిబిడ్డలకు తల్లిపాలు శ్రేష్ఠం

దర్శి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): పసిబిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని సీడీపీవో పరిమళ అన్నారు. దర్శి పట్టణంలోని పాముల కాలనీలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందిస్తే ఎంతో ఆరోగ్యవంతులుగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుభాషిణి, సునీత, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

దర్శి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): దళితుల భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ పరిటాల శ్రీనివాసరావు హెచ్చరించారు. మండలంలోని బొట్లపాలెం గ్రామానికి చెందిన ఎం .హనుమంతరావు సాగు చేసుకుంటున్న భూమిని సామంతపూడి గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి అనే రైతు ఆక్రమణకు యత్నిస్తున్నాడని ఫిర్యాదు అందటంతో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు సాగుచేసుకునే భూములను ఎవరైన ఆక్రమించే ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

తాళ్లూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులను ప్రజలు ఎప్పుడు గుర్తుంచుకుంటారని సర్పంచ్ మందా శ్యాంసన్ అన్నారు. బొద్దికూరపాడు సచివాలయంలో పనిచేస్తూ ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులను గురువారం సన్మానించారు. బదిలీపై వెళుతున్న షేక్ షహనాజ్‌బేగం, అల్లం వెంకటేశ్వర్లు, తదితరులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ కె.బాలకోటయ్య, టీడీపీ నేతలు సుబ్బారెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేలో పొరపాట్లు లేకుండా చూడాలి

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పటిష్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించా రు. గురువారం రీసర్వేపై రాజధానిలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో నిర్దేశించిన సమయంలోపు రీ సర్వే పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జేసీ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలుదిశగా అడుగులు

» తూర్పువీరాయపాలెం వాసులకు తీరనున్న కష్టాలు

» ఇళ్ల పట్టాల పంపిణీకి కసరత్తు

దర్శి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించేందుకు కొద్దిరోజుల క్రితం దర్శి మండలం తూర్పువీరాయపాలెం గ్రామంలో పర్యటించిన విషయం తెలిసిందే. రైతులతో నిర్వహించిన ముఖాముఖీ సదస్సులో మాట్లాడుతూ పలు హామీలు ఇచ్చారు. అధికారులు ఆ హామీలను అమలుచేసేందుకు శ్రీకారం చుట్టారు. తూర్పువీరాయపాలెంలోని ఎస్సీ, ఎస్టీలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరిన విషయం తెలిసిందే. అలాగే, తూర్పువీరాయపాలెం-ఉల్లగల్లు రోడ్డులో బ్రిడ్జిలకు ఇరువైపులా పెండింగ్ పనులను పూర్తి చేయాలని, తూర్పువీరాయపాలెం-సామంతపూడి రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరారు. ఆ పనులను వెంటనే పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

ఈనేపథ్యంలో రెవెన్యూ అధికారులు తూర్పువీరాయపాలెంలోని 86 మంది ఎస్సీలకు, ఏడుగురు ఎస్టీలకు మొత్తం 93 మందికి ఇళ్ల స్థలాలను ఎంపిక చేసి పట్టాలను సిద్ధం చేశారు. ఉన్నతాధికారుల అనుమతుల కోసం నివేదిక పంపారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి రెండురోజుల క్రితం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసి సీఎం హామీలను అమలుచేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చిన విషయం తెలిసిందే. వీటితో పాటు నియోజకవర్గంలోని ఇతర ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన అర్జీలను పరిష్కరించాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. అధికారులు సమస్యల పరిష్కారంకు శ్రీకారం చుట్టడంతో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తవుతాయనే ఆశాభావంను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

నేతన్నల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

దర్శి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నేతన్నల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. ఈమేరకు గురువారం ఓప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి నేతన్న కుటుంబానికి ఏడాదికి రూ.25వేలు ఆర్థిక సహాయం అందించటంతో పాటు మగ్గానికి 200 యూనిట్లు, మరమగ్గానికి 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై రూ. 190 కోట్లు అదనపు భారం పడుతున్నప్పటికీ చేనేతలకు ఇచ్చిన హామీని అమలుచేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

ఇప్పటికే సూపర్ సిక్స్‌లో అధికశాతం హామీలను అమలుచేయటం జరిగిందని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో జరిగిన అభివృద్ధిని చూసి అన్నీవర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం

» మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

కనిగిరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిశుభ్రతలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 3, 4వ సచివాలయాల పరిధిలో గురువారం పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇందులోభాగంగా డ్రైనేజి కాలువల శుభ్రత, చెట్ల తొలగింపు పనులు చేపట్టారు. పట్టణ సమీపంలోని శంఖవరం, చితలపాలెం గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తా చెదారాలను, పిచ్చిచెట్లను తొలగించారు. మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. వ్యర్థాలను రోడ్లపై, డ్రైనేజి కాలువల్లో వేయకుండా పారిశుధ్య కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సరఫరాలో ఇబ్బందులు పడుతున్నామని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. పారిశుధ్య సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణ పరిశుభ్రతకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, సెక్రటరీలు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎక్స్‌కవేటర్‌తో డ్రైనేజీలో పూడిక పనులు చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ రామారావు

ముండ్లమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని దర్శి సీఐ వై.రామారావు అన్నారు. గురువారం ముండ్లమూరులోని ఏపీ మోడల్ స్కూల్‌లో జరిగిన అవగాహన సదస్సుకు ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు. సీఐ రామారావు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మోసకారుల మాయంలో పడి తల్లిదండ్రులు కన్న కలలను నాశనం చేయవద్దన్నారు. బిడ్డలపై తల్లిదండ్రులు ఎంతో నమ్మకం పెట్టుకొని చదివిస్తుంటారన్నారు. వారి కలలను సాకారం చేయాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని పాఠశాల అభివృద్ధికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.కమలాకర్, ఏఎస్ఐలు హనుమంతరావు, పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల ద్వారా యూరియా సరఫరా

తాళ్లూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రైతు సేవాకేంద్రాల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదరావు అన్నారు. గురువారం తూర్పుగంగవరంలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కొరతలేదన్నారు.

వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో ప్రసాదరావు హెచ్చరించారు. రైతులు విచ్చలవిడిగా ఎరువులను వాడకుండా వ్యవసాయశాఖ సూచనలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి ప్రసాదరావు

పెండింగ్ లబ్ధిదారుల జాబితాపై విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ

ముండ్లమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ పెండింగ్ లబ్ధిదారుల జాబితాపై త్వరితగతిన విచారణ చేపట్టాలని తహసీల్దార్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో వీఆర్‌వోలు, వీఏఏలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నదాత సుఖీభవ పథకం కోసం తహసీల్దార్ లాగిన్‌లో ఉన్న లబ్ధిదారుల జాబితాను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సీఏఎస్ ఈలో ఉన్న రికార్డుల ద్వారా కుటుంబసభ్యులకు లబ్ధి చేకూర్చాలన్నారు. జాయింట్ ఎల్‌పీఎంలో ఉన్న రికార్డులను వీఆర్‌వోల ద్వారా సరి చేయించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సుఖీభవ నగదు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఏఒక్క రైతుకు అన్యాయం జరగదని తహసీల్దార్ పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయ అధికారి తిరుమలరావు, ఏఈవో శ్రీకీర్తిరావు, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

దర్శి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): దర్శి రోటరీక్లబ్ నూతన కార్యవర్గం గురువారం బాధ్యతలు చేపట్టింది. అధ్యక్షుడిగా పి.నాగేశ్వరరెడ్డి, కార్యదర్శిగా ఏ.నారాయణరెడ్డిలు రోటరీక్లబ్ గవర్నర్ శివన్నారాయణ, అసిస్టెంట్ గవర్నర్ అంకమ్మచౌదరి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యాక్రమాలను మరింత పెంపొందించి పేదల అభ్యున్నతికి తమవంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కేవీ రెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, సోము దుర్గారెడ్డి, పానుగంటి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నాగంబొట్లపాలెంలో పోలేరమ్మ కొలుపులు

తాళ్లూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): నాగంబొట్లపాలెంలో గతఐదురోజుగా పోలేరమ్మ కొలుపులు ఉత్సాహంగా సాగుతున్నాయి. 56 ఏళ్ల క్రితం గ్రామంలో పోలేరమ్మ కొలుపులు జరుగగా, తిరిగి ఇప్పుడు నిర్వహిస్తున్నారు. మహాలక్ష్మమ్మ చెట్టు వద్ద పొంగళ్లు పెట్టి పోలేరమ్మకు నైవేద్యాలు చెల్లించారు. గ్రామోత్సవం నిర్వహించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

తాళ్లూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): శివరాంపురం విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో నూతన లైన్లు ఏర్పాటుచేస్తున్నందున శుక్రవారం సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ రామకృష్ణారెడ్డి తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని శివరాంపురం, కొర్రపాటివారిపాలెం గ్రామాలకు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలన్నారు.

సుంకరవారిపాలెంలో బైకు చోరీ

ముండ్లమూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుంకరవారిపాలెంలో గురువారం మధ్యాహ్నం చొప్పరపు వెంకటనారాయణకు చెందిన ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. గ్రామంలో దేవాలయ నిర్మాణ పనుల దగ్గర వాహనం ఉంచి పనులు చేస్తున్నారు. ఆతర్వాత చూడగా వాహనం కనిపించలేదు. చుట్టుపక్కల వెతికినా వాహనం జాడలేదు. దీంతో బాధితుడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వినియోగదారులకు మెరుగైన సేవలు

» ఈఈ శ్రీనివాసులు

ముండ్లమూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు మెరుగైన సేవలు అందించాలని ఈఈ పాలగిరి శ్రీనివాసులు అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. గురువారం మండలంలోని శంకరాపురం, మారెళ్ళ, ఈదర, ఉమామహేశ్వర అగ్రహారం సబ్ స్టేషన్‌లను సందర్శించారు. అనంతరం బొప్పూడివారిపాలెంలో జరుగుతున్న ఆర్‌డీఎస్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు తొమ్మిది గంటలపాటు నిరంతర విద్యుత్ అందిస్తున్నట్టు చెప్పారు. గృహ వినియోగదారులకు కూడా మెరుగైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. పలుగ్రామాల్లో నివాస ప్రాంతాల మీదుగా విద్యుత్ లైన్‌లు వెళ్తున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈసమస్యను పరిష్కరిస్తామన్నారు. వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు నిర్ణీత గడువులో ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఏడీఈ రవికుమార్, ఏఈ టి.చినఅంకబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఈదరలో సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఈఈ శ్రీనివాసులు

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

దొనకొండ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సాగర్ కాల్వలో గల్లంతైన యువకుడి మృతదేహాన్ని డ్రోన్ టెక్నాలజీ ద్వారా గురువారం గుర్తించారు. ఎస్ఐ త్యాగరాజు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని పోలేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన బెజవాడ మనోజ్(18), మరో ఇద్దరితో కలిసి బుధవారం చందవరం వద్ద సాగర్ కెనాల్‌లో ఈత కొట్టేందుకు వెళ్లారు. ఈక్రమంలో గట్టుమీద కూర్చొని ఉండగా జారి కాలువలో పడి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయాడు. మృతదేహాన్ని గుర్తించేందుకు ఎస్ఐ త్యాగరాజు తన సిబ్బందితో సాగర్ కాల్వపై డ్రోన్ కెమెరాను ఉపయోగించారు. వంతెనకు ఉత్తరం వైపు 200 మీటర్ల దూరంలో మృతదేహాన్ని గుర్తించారు. ఈతగాళ్లతో మృతదేహాన్ని గట్టుమీదకు తీసుకొచ్చారు. మృతుడి తండ్రి తిరుపాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. ఏకైక కుమారుడు మరణించడంతో తల్లిదండ్రులు తిరుపాల్, మరియమ్మ, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

పామూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు సయ్యద్ మౌలాలి డిమాండ్ చేశారు. ఈనెల 20 నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జీపు ప్రచార జాతా నిర్వహిస్తున్నారు. గురువారం పామూరుకు చేరుకున్న ప్రచార జాతాకు స్థానిక పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. మమ్మిడాడి సెంటర్‌లో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆరోపించారు. ఈనెల 23న ఒంగోలులో జరిగే మహాప్రదర్శన, బహిరంగసభలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వజ్రాల సుబ్బారావు, కె.ప్రభాకర్, పి.మస్తాన్‌రావు, ఆకుల మోహనరావు, ఆర్.సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

బత్తాయిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



బత్తాయి చెట్లను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారిణి కుసుమ

పామూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): బత్తాయిలో తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలని ఉద్యాన అధికారిణి కుసుమ అన్నారు. గురువారం మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో బత్తాయి తోటలను పరిశీలించారు. బత్తాయి చెట్లకు తెగుళ్లు ఆశించాయన్నారు. వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు మనీషా, రైతులు పాల్గొన్నారు.

సర్వే ద్వారా కుటుంబ అవసరాలు గుర్తింపు

సీఎస్‌పురం(పామూరు), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలో పేద కుటుంబాలను దత్తత తీసుకొనే మార్గదర్శకులను గుర్తించాలని డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి సూచించారు. సీఎస్‌పురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులతో పీ-4 కుటుంబ అవసరాల గుర్తింపు సర్వేపై సమీక్షా సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో 210 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు గుర్తించినట్టు చెప్పారు. త్వరితిగతిన మార్గదర్శకులను గుర్తించాలని సూచించారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామ పంచాయతిలో చెత్త సంపద తయారీ కేంద్రాన్ని డిప్యూటి ఎంపీడీవో రమణయ్యతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా డీఎల్‌డీవో మాట్లాడుతూ మండలంలోని చెత్త సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి ఆదాయ వనరులుగా తీర్చిదిద్దాలన్నారు.

రేషన్ డీలర్‌పై దాడి



జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణకు ఫిర్యాదు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ రాధాకృష్ణ

దొనకొండ, ఆ గస్టు 7(ఆంధ్రజ్యో తి): రేషన్ షాపు ను తనిఖీ చేస్తుండగా ఎన్‌ఫోర్స్‌మెం ట్ డిప్యూటీ తహసీ ల్దార్ రాధాకృష్ణపై దాడి చేశారు. ఈ ఘటన మండలం లోని నరసింహనా యునిపాలెం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. నరసింహనాయునిపాలెం రేషన్‌షాపును డీటీ రాధాకృష్ణ, వీఆర్వో హుస్సేన్ తనిఖీ చేయగా కందిపప్పు తక్కువగా ఉండటాన్ని గుర్తించారు. రేషన్ డీలర్ రమాదేవి భర్త పిచ్చిరెడ్డి అన్నీ సక్రమంగా ఉన్నా కావాలని తనిఖీలు చేస్తారా అంటూ డిటీ రాధాకృష్ణపై కర్రలు, రాళ్లతో దాడి చేశాడు.

ఈమేరకు డిటీ రాధాకృష్ణ ఎస్ఐ త్యాగరాజుకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కల్గించినందుకు పిచ్చిరెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న తనపై దాడి చేసిన రేషన్‌డీలర్ భర్త పిచ్చిరెడ్డిపై చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డిలకు గురువారం డీటీ రాధాకృష్ణ ఫిర్యాదు చేశారు.

పీ-4 సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న నియోజకవర్గ ప్రత్యేకాధికారి జాన్సన్

తాళ్లూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న పీ-4 సర్వేను వేగవంతంగా పూర్తిచేయాలని దర్శి నియోజకవర్గ ప్రత్యేకాధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.జాన్సన్ తెలిపారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో పీ-4 సర్వేపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో పీ-4 సర్వే నమోదు శాతం తక్కువగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళ్లూరు మండలంలో పీ-4 సర్వే 15శాతం మాత్రమే నమోదయిందన్నారు. వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత సమయంలో నూరుశాతం సర్వే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ బీవీ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విలువలతో కూడిన విద్య అవసరం

కనిగిరి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ఉత్తమ విలువలతో కూడిన విద్య విద్యార్థులకు ఎంతో అవసరమని సీఐ ఖాజావలి అన్నారు. పట్టణంలోని కేటీసీ స్టడీ సర్కిల్‌లో గురువారం నవోదయ స్టడీ మెటీరియల్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, అంకితభావం అలవాటు చేసుకోవాలన్నారు. ఆదిశగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. కేటీసీ స్టడీ సెంటర్‌లో క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేయటం అభినందనీయమన్నారు. సైనిక్ స్కూల్‌ను ప్రారంభించిన అనతి కాలంలోనే ఇప్పటివరకు 42సీట్లు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దటం అభినందనీయమన్నారు.

తొలుత సీఐ ఖాజావలిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జేవీవీ నాయకులు గయాజ్‌బాషా, కేటీసీ చైర్మన్ పాపారాయుడు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి నారా లోకేశ్



పట్టు, నూలు దారాలతో వివిధ సంస్కృతుల కలబోతగా నేత కళాకారులు రూపొందించిన ఆంధ్రరాష్ట్ర చిత్రపటాన్ని చేనేత కుటుంబాల తరపున సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న మంత్రి లోకేశ్

చేనేతకు చేయూత

నేతన్నలకు రూ.25 వేలు భరోసా



సీఎం చంద్రబాబును గజమాలతో సత్కరిస్తున్న చేనేతలు



సీఎం చంద్రబాబుకు రాఖీ కడుతున్న టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి

మంగళగిరి, గుంటూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): 'చేనేత కార్మికులకు చేయూత అందిస్తాం. ఏటా నేతన్న భరోసా కింద రూ.25 వేలు ఇచ్చే బాధ్యత నాది. రాజధాని అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబానికి నెలకు రూ.15 వేలు విద్యుత్ భారం తగ్గేలా నెలకు 200 యూనిట్ల కరెంటును ఉచితంగా ఇస్తాం. చేనేత కార్మికులకు ఎంత ఇచ్చినా అది తక్కువే. చేనేత ఉత్పత్తులపై వేసే జీఎస్టీని 5 శాతం రాష్ట్ర ప్రభుత్వం తరపున రీయింబర్స్ చేస్తాం. త్రిఫ్ట్ ఫండును పునరుద్ధరించి 5,386 మందికి రూ.5 కోట్లు విడుదల చేస్తున్నాం..' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేనేత కార్మికులపై వరాల జల్లు కురిపించారు. పదకొండో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్‌శాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీవర్‌శాలలో ఏర్పాటు చేసిన స్టాళ్లలో చేనేత వస్త్ర ఉత్పత్తులను పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ నైపుణ్యం, సృజనాత్మకతల కలబోత చేనేత అన్నారు. 1905లో ఆగస్టు 7న మొదలైన స్వదేశీ ఉద్యమ స్ఫూర్తి తో జాతీయ చేనేత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో చేనేత రంగం కుదేలైపోయిందన్నారు. ఆప్కో ద్వారా (మిగతా 6లో)

చేనేత వైభవానికి పుట్టినిల్లు

భారతీయ శక్తికి, సంస్కృతికి, సంప్రదాయానికి శతాబ్దాల క్రితమే ప్రపంచ వ్యాప్తంగా మన చేనేత ఖ్యాతి తెచ్చింది. అటు నైపుణ్యం, ఇటు సృజనాత్మక శక్తి కలబోతే చేనేత. అందులో మన తెలుగు నేల చేనేత వైభవానికి పుట్టినిల్లు. నాగరికతకు మూలం నేతన్న. హరప్పా నాగరికత నుంచి చేనేత అభివృద్ధి చెందింది. కాకతీయుల కాలంలో నాణేలపైన నేతన్నల ముద్ర ఉండేది. బ్రిటీషు వారు చేనేత వస్త్రాలను ఇక్కడి నుంచి కొనుగోలు చేసి ఇతర దేశాలలో విక్రయించుకున్నారు.



- నైపుణ్య శిక్షణ.. ఉత్పత్తుల మార్కెటింగ్
- రాజధానిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు
- చేనేత దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వరాలు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నారా లోకేశ్, చిత్రంలో సీఎం చంద్రబాబు

చేనేతలు.. నా కుటుంబసభ్యులు

మంత్రి నారా లోకేశ్

'2019 ఎన్నికల్లో 5300 ఓట్ల తేడాతో ఓడిపోగా దాని పక్కన ఓ సున్నా కలుపుకుని 53 వేల ఓట్ల ఆధిక్యంతో గెలిపించాలని మంగళగిరి ఓటర్లను 2024 ఎన్నికల్లో అభ్యర్థించాను అయితే ఏకంగా 91,413 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలిపించిన విషయాన్ని మరువలేను. అందుకే ఇక్కడి చేనేత సోదరులను తన కుటుంబసభ్యులుగా భావించి వారి సంక్షేమం శ్రేయస్సుకోసం అహర్నిశలు శ్రమిస్తున్నాను..' అని స్థానిక ఎమ్మెల్యే మంత్రి లోకేశ్ తెలిపారు. అంచనాలకు మించి అందించిన మెజారిటీతో వచ్చిన బలంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లతో పోరాడి మరీ మంగళగిరిలో 200కు పైగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. మంగళగిరిలో దశాబ్దాల నాటి నివేశన పట్టాల సమస్యను కేబినేట్‌లో పెట్టి పరిష్కరించడంతో పాటు మొత్తం రాష్ట్రానికి కూడా దానినో దిక్సూచిగా మలిచామన్నారు. మొదటి విడతలో రూ.వేయి కోట్ల భూమిపై 3 వేల కుటుంబాలకు హక్కులను కల్పిస్తూ వస్త్రాలు పెట్టి పట్టాల పంపిణీని అవినీతిరహితంగా పారదర్శకంగా నిర్వహించామని చెప్పడానికి తానెంతో గర్విస్తున్నానన్నారు. ఇలా ఎన్నో కార్యక్రమాలను తాను చేయగలుగుతున్నానంటే తనపైన, తమ కుటుంబంపైన మంగళగిరి ప్రజలు చూపిన ప్రేమాభిమానాలే కారణన్నారు. మంగళగిరికి చెందిన పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపునిచ్చేలా వారికి ఉన్నత పదవులనిచ్చి గౌరవించామన్నారు. గతంలో తాను ఓటమిపాలై ప్రతిపక్షంలో ఉన్నా మంగళగిరిలో చేనేతల సంక్షేమం కోసం 26 రకాల పథకాలను సొంత ఖర్చులతో నిర్వహించానని గుర్తుచేశారు. మంగళగిరిలో వీవర్‌శాలను ఏర్పాటు చేయించి డిజైన్లు, లేటెస్ట్ మగ్గాలను చేనేత కళాకారులకు అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో చేనేత సలహాదారు సుచిత్ర ఎల్లా, మండలి చీఫ్‌విప్ పంచుమర్తి అనూరాధ, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక చేనేత



మాట్లాడుతున్న మంత్రి సవిత, చిత్రంలో మంత్రి బాల వీరాంజనేయస్వామి

- టీడీపీ ఆవిర్భావం నుంచి నేతన్నల అభ్యున్నతికి కృషి
- సూర్యలంక, వాడరేవు తీరాల్లో చేనేతలకు ప్రత్యేక స్టాల్స్
- చీరాల జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి సవిత

చీరాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): భారతీయ సాంస్కృతిక వారసత్వానికి చేనేత ప్రతీక అని రాష్ట్ర జౌళిశాఖ మంత్రి సవిత తెలిపారు. చీరాల మండలం జాండ్రపేటలో ఎమ్మెల్యే కొండయ్య అధ్యక్షతన గురువారం జాతీయ చేనేత దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో మెతుకులు లెక్కబెట్టుకునే దుస్థితిలో నేతన్నల బతుకులు దయనీయంగా మారాయన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి నేతన్నల అభ్యున్నతికి కృషి చేసిందన్నారు. అప్పట్లో ఎన్టీఆర్, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ నేతన్నల అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం అధికారం చేపట్టాక చిరిగిన బట్టతో పట్టుబట్టలు నేస్తున్న చేనేత బిడ్డల బాధలు గుర్తించి కుప్పడంతో జాతీయ స్థాయికి చేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని చెప్పారు. బాపట్ల, చీరాల ఎమ్మెల్యేలు నరేంద్రవర్మ, కొండయ్య కృషితో సూర్యలంక, వాడరేవు తీర ప్రాంతాల్లో పర్యాటకుల అవగాహన కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చేనేతల ఇంటి నిర్మాణాలకు ప్రత్యేక రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ఉగ్ర నరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, దర్శి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు, బుడా చైర్మన్ రాజశేఖర్‌బాబు, హ్యాండ్‌లూమ్ చైర్మన్ సజ్జా హేమలత, ఏఎంసీ చైర్మన్ జనార్ధనరావు, ఏడీ రఘునందన్, తెన్నేటి శిరీష, సిద్ధి బుచ్చేశ్వరరావు పాల్గొన్నారు.

క్వారీ మృతులకు పరిహారం చెల్లింపులు

ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.14 లక్షలు జమ

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వీర్ల కొండ వద్ద గల సత్య కృష్ణ గ్రానైట్ క్వారీలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఆరుగురు కూలీలకు, గాయపడిన వారికి పరిహారం కింద నగదు చెల్లింపుల ప్రక్రియ ప్రారంభమైందని తహసీల్దారు రవినాయక్ తెలిపారు. బ్యాంకు ఖాతాల వివరాలు అందజేసిన రెండు కుటుంబాలకు రూ.14 లక్షల చొప్పున నగదు జమ చేశామన్నారు. నలుగురు మృతుల బ్యాంకు ఖాతాల వివరాలు రావాల్సి ఉందన్నారు. అలానే పాక్షికంగా గాయపడిన వారికి రూ.లక్ష, చొప్పున ఖాతాలో జమ చేస్తామన్నారు.

రౌడీషీటర్‌పై బైండోవర్

బాపట్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రౌడీ షీటర్‌పై బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన వెల్లటూరి రాఘవేంద్రను గురువారం తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి రూ.2లక్షలకు బైండోవర్ చేసినట్లు ఆయన చెప్పారు.

అధికారుల అండ.. వైసీపీ నేత దందా

- ప్రభుత్వ భూములలో గ్రావెల్ తవ్వకాలు
- లారీ రూ. 5వేల చొప్పున విక్రయం
- పట్టించుకోని అధికారులు

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బల్లికురవ మండలం ఎస్ఎల్ గుడిపాడు గ్రామ పరిధిలో ఉన్న ఎర్రకొండ వద్ద గ్రావెల్ అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. కూకట్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నేత ఒకరు ప్రభుత్వ భూమిలో యంత్రాలను ఏర్పాటు చేసి మరీ లారీలలో గ్రావెల్ తరలిస్తున్నారు. తన సొంత పొలం పేరుతో, ఇతర ప్రాంతాలకు లారీ గ్రావెల్ రూ. 5000లకు విక్రయిస్తున్నట్లు సమాచారం. అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్నా, రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ, ఫారెస్టు భూముల్లో కంద కాలు పెడుతున్నారు. దీని వలన భవిష్యత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అలానే బాలయ్య కుంటలో ఉన్న మట్టిని కూడా కొందరు తవ్వకాలు చేస్తున్నారని ఇప్పుడు కుంట గోతుల మయం అయిందని వర్షాలు కురిస్తే పంట పొలాలకు వెళ్లే పశువులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని రైతులు వాపోతున్నారు. దీనిపై వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్ఎల్ గుడిపాడు గ్రామ రైతులు కోరుతున్నారు.



ఎర్రకొండ వద్ద గ్రావెల్‌ను లారీలలో పోస్తున్న యంత్రం

విచారించి చర్యలు చేపడతాం : తహసీల్దార్ రవినాయక్

ఎస్ఎల్ గుడిపాడు గ్రామ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ మట్టి తవ్వకాలు చేపడుతున్న విషయాన్ని తహసీల్థార్ రవినాయక్ దృష్టికి ఆంధ్రజ్యోతి తీసుకు వెళ్ళగా వెంటనే విచారణ జరిపి గ్రావెల్ తవ్వకాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లాకు.. జ్వరమొచ్చింది



పర్చూరు మండల పరిధిలోని ఉప్పుటూరులో అధ్వానంగా ఉన్న డ్రైనేజీ

విస్తరిస్తున్న విష జ్వరాలు

- అక్కడక్కడ బయట పడుతున్న డెంగీ లక్షణాలు
- ఇప్పటికే ఒకరు మృతి.... 8 మందికి పాజిటివ్
- గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం



నిజాంపట్నం : ముత్తుపల్లిలో పారిశుధ్య కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

జిల్లా తీర ప్రాంతంలో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. నగరం మండ లంలోని ఈదుపల్లి గ్రామం లో డెంగీ లక్షణాలతో నాలుగు రోజుల క్రితం ఓ మహిళ మరణించిన సంగతి తెలిసిందే. గ్రామం మొత్తానికి పరీక్షలు నిర్వహించి పరిస్థితిని నియంత్రణలోకి తెచ్చారు. తాజాగా చెరుకుపల్లి, వేటపాలెం, నిజాంపట్నం మండలాల పరిధిలో కూడా డెంగీ లక్షణాలతో బాధితులు ఆసుపత్రుల్లో చేరడం వైరల్ జ్వరాల వ్యాప్తి వేగంగా జరుగుతున్నట్లు యంత్రాంగం గుర్తించింది. దాదాపు 200 ర్యాపిడ్ టెస్టులు చేస్తే 8 మం దికి డెంగీ పాజి టివ్‌గా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇవి ర్యాపిడ్ ద్వారా నిర్ధారితమైనవని, కచ్చితమైన ఫలితం కోసం శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపామని రిపోర్టులు రావాల్సి ఉందని యంత్రాంగం చెబుతోంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లో ర్యాండమ్‌గా డెంగీ ర్యాపిడ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా ఇంటింటి జ్వర సర్వేకు కూడా కలెక్టర్ ఆదేశించారు.

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

నగరం మండలం ఈదుపల్లిలో డెంగీ ఆనవాళ్లు కనబడగానే సమీక్ష చేపట్టిన కలెక్టర్ వెంకట మురళి ఆ గ్రామ పంచాయతీ సెక్రటరిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆర్ఎంపీలు కేవలం ప్రాథమిక వైద్యమే అందించాలని, రోగులను ఇన్‌పేషంట్స్‌గా చేర్చుకొని వైద్యం అందిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రధాన రహదారి పక్కన చెత్తనిల్వలు కనబడడంతో నిజాంపట్నం మండల పరిధిలోని పంచాయతీ సెక్రటరిపై గురువారం సస్పెన్షన్ వేటు వేశారు. సస్పెన్షన్, ఆకస్మిక తనిఖీలు, ఆయా విభాగాల అప్రమత్తం ఇవన్నీ కూడా గత నాలుగు రోజుల నుంచి కనబడుతున్నవే తప్ప యథావిధిగా జరగాల్సిన ప్రక్రియలో వ్యవస్థలు ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నాయనే దానికి సమాధానం చెప్పాల్సి ఉంది. అత్యంత కీలకమైన (మిగతా 6లో)

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం



నగరం ప్రభుత్వ వైద్యశాలలో విషజ్వరాల బారిన పడిన బాధితురాలిని పరామర్శిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

రేపల్లె, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి):తీరప్రాంతంలోని గ్రామాల్లో జ్వరబాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని విషజ్వరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని బాపట్లజిల్లా కలెక్టర్ వెంకటమురళి అన్నారు. గురువారం నియోజకవర్గంలోని నిజాంపట్నంమండలం ముత్తుపల్లి, నగరం, చిన్నమట్లపూడి, చెరుకుపల్లి గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు. గ్రామాల్లో అపరిశుభ్రవాతావరణం ఉన్న ప్రాంతాల్లో దగ్గర ఉండి పారిశుధ్య కార్మికుల చేత శుభ్రం చేయించటంతో పాటు మురుగుకాల్వల్లో నిల్వఉన్న నీటిపై దోమలనివారణ మందు చల్లించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విషజ్వరాలు మూడుమండలాల్లో (మిగతా 6లో)

వీఆర్వోపై దాడి కేసులో ఐదుగురి అరెస్టు

రూ.3 లక్షలకు సుపారి.. రూ.20 వేలు అడ్వాన్స్



సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్న ఎస్ఐ జీవీచౌదరి(ఫైల్‌ఫొటో)

పర్చూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పర్చూరు మండలం గర్నెపూడి గ్రామానికి చెందిన వీఆర్వో అల్లాడి పోతురాజుపై హత్యాయత్నం కేసు మిస్టరీ వీడింది. వివాహేతర సంబంధం అనుమానమే హత్యాయత్న పథకానికి కారణమని పోలీసులు తేల్చారు. రూ.3 లక్షలకు కిరాయి మాట్లాడుకుని హత్యాయత్నానికి పాల్పడిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. పర్చూరు ప్రాంతంలో సుపారీ ఇచ్చి హతమార్చేందుకు యత్నించడం కలకలం రేపింది. ఇందుకు సంబంధించి ఎస్ఐ జీవీ చౌదరి గురువారం తెలిపిన వివరాలు.. వీఆర్వో అల్లాడి పోతురాజు పెద్ద కుమారుడు(సుధీర్) వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని తిమ్మరాజుపాలెం గ్రామానికి చెందిన చెన్నుపాటి మధుసూధన్‌రావు అలియాస్ మధు అనుమానించాడు. అయితే సుధీర్ హైదరాబాద్‌లో ఉంటూ కనిపించడంలేదు. దీంతో అతడి తండ్రి వీఆర్వో పోతురాజును చంపితే కుమారుడు సుధీర్ బయటకువస్తాడని మధు భావించాడు. ఈ క్రమంలో పోతురాజును హత్య చేసేందుకు రూ.20 వేలు అడ్వాన్స్‌గా తీసుకున్న పర్చూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన సాతులూరి సుజీత్, జ్యోతి మహేష్, తానికొండ అజేయ్ కుమార్, జ్యోతి రవికుమార్ 5న పోతురాజు ఉదయం విధులకు వెళ్తుండగా వీఆర్వోపై దాడి చేశారు. అయితే పోతురాజు పెద్దగా కేకలు వేయడంతో నిందితులు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కింద కేసు నమోదు చేసిన పోలీసులు ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిని కోర్టుకు హాజరు పరచగా నిందితులకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

అవీ..ఇవీ..

గ్రంథాలయాలతో ఉన్నత భవిష్యత్తు



సన్మాన గ్రహీతలు ధనమ్మ, కానిస్టేబుల్స్

చీరాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవడం వలన ఉత్తమ భవిష్యత్తు ఉంటుందని గ్రంథపాలకులు ధనమ్మ, కుదిటి ప్రసాద్ అన్నారు. ఐదేళ్లశాఖ గ్రంథాలయం చీరాలకు బాధ్యతలు నిర్వర్తించిన ధనమ్మ బదిలీపై ఉప్పుగుండూరుకు వెళ్తనున్నారు. ఈక్రమంలో అందుకు సంబంధించి ఆమెకు పలువురు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అలాగే అదే గ్రంథాలయంలో పాఠకులుగా ఉంటూ ఇటీవల కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన ఎనిమిది మందికి కూడా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యలమందారెడ్డి, నాగవీరభద్రాచారి, బ్రహ్మారెడ్డి, రాధాకృష్ణ, కృష్ణమూర్తి, పవని భానుచంద్రమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులు డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలి

మార్టూరు, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి) : యువత డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు అన్నారు. ఈగల్ సెల్ బాపట్ల వారి ఆధ్వర్యంలో గురువారం మార్టూరులోని రాయల్ ప్రైవేటు జూనియర్ కళాశాల పోలీసులు విద్యార్థులకు 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే దృష్టిసారించాలన్నారు. చెడు వ్యసనాలకు లోను కావద్దన్నారు. విద్యార్థులతో 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ నినాదాలు చేయించారు. అదేవిధంగా 1972 ఈగల్ టోల్ ఫ్రీ నెంబరును సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్ డైరెక్టర్ వీరగంధం శ్రీనివాసరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఇదిలా ఉండగా, యద్దనపూడి మండలంలో పూనూరు జడ్పీ హైస్కూల్‌లో ఎస్ఐ టి రత్న కుమారి 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమం నిర్వహించారు.

పేదలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం

- నేడు అపోలో వార్షికోత్సవ వేడుకలు



విలేకర్లతో మాట్లాడుతున్న అపోలో వైద్యులు

చీరాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చీరాల చుట్టుపక్కల నివసించే పేదవారికి నాణ్యమైన వైద్యం అందించేందుకే అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్ నిరంతరం కృషిచేస్తున్నట్లు మేనేజింగ్ డైరెక్టర్ డా.రవి కిరణ్ పేర్కొన్నారు. అపోలో హాస్పిటల్ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించనున్నారు. అందుకు సంబంధించి గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యవసర ట్రామా వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి అవస్థలు పడే పరిస్థితి లేకుండా స్థానికంగానే 10 విభాగాలకు సంబంధించి అనుభవం కలిగిన వైద్యులతో సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే రామాపురం, వీరన్నపాలెం గ్రామాలను దత్తత గ్రామాలుగా ఏర్పాటు చేసుకుని సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డి.నిరుపమ వైద్యులు గోపీవర్మ, ఫణికుమార్, వంశీ, రంగనాథ్, లతశ్రీ, సరోజని నాయుడు, సజ్న, కార్తీక్ పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

యద్దనపూడి,(మార్టూరు) ఆగస్టు7 :(ఆంధ్రజ్యోతి): యద్దనపూడి మండలంలోని గన్నవరం గ్రామంలో రూ.94 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ పనులుకు గురువారం టీడీపీ నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు నల్లపనేని రంగయ్య చౌదరి మాట్లాడుతూ పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు నిధులు మంజూరుకు కృషి చేశారన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, మైనారిటీ కాలనీలలో సుమారు 400 కుటుంబాలకు ఇంటింటికి కుళాయిలను ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేసి రెండు కాలనీల్లో ఇంటింటికి కుళాయిలను ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా వారికి మంచినీటి సమస్య తీరుతుంద న్నారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చైతన్య, పంచాయతీ కార్యదర్శి కృపారావు, టీడీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడిపై దాడి

- ఇరువురు అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

సింగరాయకొండ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో ఇరువురు యు వకులు మరో యువకుడిపై విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచారు. ఈ ఘటన మంగళవారం అర్థరాత్రి మూలగుంటపాడు పంచాయతీ పరిధిలోని పా తసంత వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు జరుగుమల్లి మండలం తూమడు గ్రామానికి చెందిన కసుకుర్తి కోటేశ్వరరావు బైక్‌పై వెళ్తుం డగా సింగరాయకొండ ఆంజనేయనగర్‌కు చెందిన బండి నవీన్, టంగుటూరు పోతుల చెంచయ్య కాలనీలో నివాసం ఉంటున్న గంటిపూడి ప్రణయ్ ఇరవురు పూటుగా మద్యం సేవించి కోటేశ్వరరావుపై దాడిచేసి గాయపరిచారు. అనంతరం బాధితుడుని వైద్యం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌లో చేరాడు. అక్కడ నుంచి వచ్చిన పోలీస్ ఇంటిమేషన్ మేరకు సింగరాయకొండ ఎస్సై బి.మహేంద్ర ఇరువురు యువకులపై కేసు నమోదు చేశారు. గురువారం స్థానిక జాతీయ రహదారి క నుమళ్ల అడ్డరోడ్డులో నిందితులను అరెస్టు చేశారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించిందని ఎస్సై మహేంద్ర తెలిపారు.

స.హ. చట్టంపై అవగాహన పెంచుకోవాలి

మద్దిపాడు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్క రూ అవగాహన పెంచుకోవాలని ఉపసర్పంచ్ ముల్లూరు మురళి అన్నారు. గురువారం దొడ్డవరప్పాడు గ్రామ సచివాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టం కింద కార్యాలయాల్లో సమాచారం తీ సుకోవచ్చన్నారు. కార్యక్రమంలో వీఆర్వో అంకమ్మ, డిజిటల్ అసిస్టెంట్ నీలిమ, జి.సాయిచంద్, బి.రాంబాబు, హేమలత, స్వాతి, జి.సతీష్, ఎల్.తరు ణ్, శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

చేనేతకు చేయూతనిద్దాం

- ఎమ్మెల్యే కొండయ్య
- చీరాలలో పండుగ వాతావరణంలో చేనేత దినోత్సవం
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజా ప్రతినిధులు
- పర్యాటకం, ఆక్వా అభివృద్ధిపైనా మాట్లాడిన నేతలు

జాండ్రపేట(చీరాల), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేయి చేయి కలిపి చేనత రంగానికి చేయూతనిద్దామని ఎమ్మెల్యే కొండయ్య పిలుపునిచ్చారు. గురువారం చీరాల మండలం జాండ్రపేట హైస్కూల్లో 11వ జాతీయ చేనేత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయస్వామి, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ కుమార్‌రెడ్డి, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, కలెక్టర్ వెంకట మురళీ, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, సలగల రాజశేఖర్‌బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ 1905లో విదేశీ వస్త్ర బహిష్కరణతోనే చేనేత వస్త్రానికి ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు. నియోజక వర్గంలో నేతన్నలు పూటగడవక అవస్థలు పడుతున్నట్లు వివరించారు. చీరాల్లో చేనేత బిడ్డల బాగోగులు కోసం నిరంతరం రాష్ట్ర ప్రభుత్వం సహ కారంతో పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పొదుపు సంఘాల మహిళలకు రూ.10 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. అయితే కార్యక్రమం ఆద్యంతం ప్రజాప్రతినిధులు అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.



మంత్రి సవిత, ఎమ్మెల్యే కొండయ్యను గజ మాలతో సత్కరిస్తున్న చేనేతలు

చేనేతలకు అండగా సీఎం : ఏలూరి



సీఎం చంద్రబాబునాయుడి కుటుం బం చేనేతలకు అండగా నిలుస్తోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు అన్నారు. ఈ నేపథ్యంలోనే చేనతల సమస్యల పరిష్కారం కోసం మంగళగిరి నుంచి లోకేష్‌ను ఎన్నికల బరిలో నిలిపి నట్లు తెలిపారు. తండ్రికి తగ్గ తన యుడిలా చేనేతకు బాసటగా మంత్రి లోకేష్ నిలిచారన్నారు. పర్చూరు నియోజక వర్గంలోని మోటుపల్లికి పోర్టు నిర్మాణంతో అభివృద్ధి జరుగు తుందని వివరించారు.

చేనేతలకు కూటమితో వరాలు : గొట్టిపాటి లక్ష్మి



కూటమి ప్రభుత్వంతో చేనేత లకు వరాలజల్లు అని దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టి పాటి లక్ష్మీ అన్నారు. ఈ క్రమంలోనే ఉచిత విద్యుత్, జీఎస్టీ భారం తీరిందని చెప్పా రు. గత ప్రభుత్వం నిరంకు శత్వం వలన రాష్ట్రం అట్టడు గు చేరిందని చెప్పారు. కుప్పడంకు జాతీయ గుర్తింపు కాణంగా విక్రయాలు పెరిగి సమస్యలకు పరిష్కారం ఉంటుందని చెప్పారు.

టూరిజం హబ్‌తో ఉపాధి



నియోజకవర్గంలో త్వరలో టూరిజం హబ్ ఏర్పడు తుందని తద్వారా ఉపాధి పెరుగుతుందని మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొ న్నారు. ఫిషింగ్‌హార్బర్ నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. మోటుపల్లి వద్ద పోర్టు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

రెండు ప్రాంతాలు అభివృద్ధి చేస్తాం : నరేంద్రవర్మ



సూర్యలంక, వాడరేవు ప్రాంతాలను అన్నదమ్ముల్లా కొండయ్యతో కలిసి అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. పర్యాటకంతోపాటు, ఆక్వా, చేనేత రంగాలు ఇక పుంజుకుంటా యని వివరించారు. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ అని ఎప్పుడూ చెబుతూ ఉంటాను. అదే మాదిరిగా మినీగోవాలా తీర ప్రాంతాలు ఉంటా యని అన్నారు. జంట నగరాల్లా చీరాల, బాపట్లకు కూటమి ప్రభుత్వంతో మహర్దశ సంతరించుకుందన్నారు.

రైతుల వద్ద 30 మిలియన్ల పొగాకు

- రాష్ట్రవ్యాప్తంగా 30 కొనుగోలు కేంద్రాలు
- చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేస్తాం
- పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

కర్లపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రైతు లు వద్ద నుంచి పొగాకు కొనుగోలు చేసేందు కు గోదాములన్ని నిండుగా ఉన్నాయని అందు వలన దూరప్రాంతమైనప్పటికిని ఎమ్మెల్యే వేగే శన నరేంద్రవర్మ, జిల్లా కలెక్టర్ జె.వెంకటము రళిల చొరవతో కర్లపాలెంలోని ఎఫ్‌సిఐ గోదా ములలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామ ని పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబ శివరావు అన్నారు. కర్లపాలెంలోని ఎఫ్‌సిఐ గో దాములలో నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేం ద్రాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యేలు నరేంద్ర వర్మ,ఏలూరి సాంబశివరావులు మార్క్‌ఫెడ్, ఎ ఫ్‌సిఐ గోదాముల అధికారులతో కలిసి గురు వారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సాంబశివరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల దగ్గర 30మిలియన్‌ల పొగాకు సరుకు ఉన్నదని దానిని చివరి ఆకు వరకు రైతులు దగ్గర నుంచి కొనుగోలు చేస్తామన్నారు. 30 సెంటర్‌లో పొగాకు కొనుగోలు చేస్తున్నారని ప్రతిసెంటర్ నుంచి 500క్వింటాళ్ళు పొగాకు త గ్గకుండా కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతులఖాతాల లో నగదు జమకాలేదని ప్రభు త్వం ప్రాసెస్ చేసి పొగాకు వి క్రయించిన ప్రతిరైతుకు త్వర లో నగదు జమఅయ్యేవిధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతుల దగ్గర నుంచి పొగాకును కొనుగో లు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చ ర్యలు చేపట్టిందన్నారు. వెల్లంపలి పొగాకు బోర్డు ఆధ్వర్యంలో బర్లీకొ నుగోలుకు కొంత స్థలం కేటాయిం చిందన్నారు. గోదాముల వద్దకొచ్చి న బర్లీపొగాకు ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, నరేంద్రవర్మలు మార్క్‌ఫెడ్ అధికారుల తో కలిసి పొగాకును పరిశీలించారు. పొగాకు రైతులు ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాల ని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బా బు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, తె.దె.పా నాయకులు ఏపూరి భూపతిరావు, మాడా శ్రీని వాసరావు, మునిపల్లి చిన్న, మద్దిబోయిన తిరు పతయ్య, పిట్ల వసంతరెడ్డి, తె.దె.పా నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇంకొల్లు మండల పరిధిలోని పొగాకు రైతులు పొగాకు వేగవంతంగా అమ్ముకునేందుకు మరో పొగాకు కేంద్రాన్ని గురువారం వెల్లంపల్లిలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. రైతులు ఆందోళన చెందకుండా తమ పొగాకును విక్రయించుకోవాలన్నారు. అధికారుల తెలిపిన నిబంధనల ప్రకారం రైతులు తమ పొగాకును కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో పర్చూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుంజి వెంకట్రావు, ఇంకొల్లు పీఏసీఎస్ చైర్మన్ కరి శ్రీనివాసరావు, ఇంకొల్లు నాయ కులు, రైతులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరేంద్రవర్మ, ఏలూరి

ముప్పవరంలో వీధిదీపాలు, విద్యుత్‌లైన్లు ఏర్పాటు చేయండి

అధికారులకు మంత్రి రవికుమార్ ఆదేశం

పంగులూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ముప్పవరం గ్రామంలోని లేఅవుట్‌లో వీధిదీపాల ఏర్పాటుతో పాటు ఫ్లైఓవర్ సమీపంలో అప్రోచ్‌రోడ్డుకు పడమటివైపున నివాసగృహాల మధ్య నూతన విద్యుత్‌లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ ఎ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ముప్పవరం, జాగర్లమూడివారి పాలెం గ్రామాలలో పర్యటించారు. గ్రామం లోని లేఅవుట్‌లో వీధి దీపాలు లేక ఇబ్బందిగా ఉందని నివాస గృహాలకు విద్యుత్‌లైన్ అందుబాటులో లేక విద్యుత్ సౌకర్యం పొందేందుకు ఇబ్బంది పడుతున్నామని స్థానిక నేతలు కుక్కపల్లి ఏడుకొండలు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, గరిమిడి జగన్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకుపోయారు. స్పందించిన మంత్రి వెంటనే చర్యలు చేపట్టాలని ఈఈ మస్తాన్‌రావును ఆదేశించారు. అనంతరం జాగర్లమూడివారిపాలెం గ్రామంలో ఇటీవల చేతికి శస్త్రచికిత్స చేయించుకున్న గోనుగుంట్ల హనుమంతరావు సతీమణి సుశీలను మంత్రి గొట్టిపాటి పరామర్శించారు.

ఫ్లైఓవర్ ఏర్పాటుకు రైతుల వినతి

మండలంలోని 16వ నెంబరు జాతీయ రహదారిని కలుపుతూ నూతనంగా నిర్మిస్తున్న విజయవాడ, బెంగుళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేలో రైతులు పంటపొలాలకు వెళ్లేందుకు వీలుగా కోనేటి డొంక మార్గంలో ఫ్లై ఓవర్ ఏర్పాటు చేయాలని జాగర్లమూడివారిపాలెం గ్రామరైతులు మంత్రి గొట్టిపాటికి వినతిపత్రం అందజేశారు. జేవీ.పాలెం రైతులతో పాటు ముప్పవరం గ్రామ రైతులు కూడా ఈ సమస్య పరిష్కర్కించాలని కోరారు. కార్య క్రమంలో కేవీ.సుబ్బారావు, బాలిన రామసుబ్బారావు, డీసీ అధ్యక్షుడు కుక్కపల్లి ఆంజనేయులు, నార్నె సుబ్బారావు, కోమటి ప్రసాద్, వరపర్ల సుబ్బారావు, చింతల సహదేవుడు, గుర్రం ఆదిశేఖర్, ఓబుల్‌రెడ్డి, చిలుకూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, ఉన్నం రవి, పలుగ్రామాల నాయకులు పాల్గొన్నారు.



సుశీలను పరామర్శిస్తున్న మంత్రి రవికుమార్

ఒంగోలులో ఉత్సాహంగా క్రీడా పోటీలు

జాతీయ క్రీడా దినోత్స వం పురస్కరించుకుని జిల్లా క్రీడాప్రాధికార సం స్థ ఆధ్వర్యంలో నిర్వహిం చిన క్రీడాపోటీలు గురు వారం ఘనంగా ప్రారం భమయ్యాయి. మూడు రోజులపాటు ఒంగోలు మినీస్టేడియంలో జరిగే ఈ పోటీలకు వ్యాయా మోపాధ్యాయుల సం ఘం జిల్లా అధ్యక్షుడు వై.శీనయ్య అధ్యక్షత వహించగా, డీఆర్వో చినఓబులేసు, డీఈవో కిరణ్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్, ఆర్చరీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, బాస్కె ట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, హాకీ, వాలీబాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించగా, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. - ఒంగోలు కార్పొరేషన్ (ఆంధ్రజ్యోతి)



పోటీలకు హాజరైన క్రీడాకారులు

చేనేతకు.. చేయూత

(5వ పేజీ తరువాయి)

కొనుగోళ్లు ఆపేశారని, ముడి సరుకులపై సబ్సిడీని నిలిపివేశారన్నారు. తాము వాటన్నింటినీ పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికుల ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ ఏడాది చేనేత పరిశ్రమ రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించిందని, చేనేతల ఆదాయం 30 శాతం పెరిగిందన్నారు. అయితే అది సరిపోదని ఆధునిక మార్కెట్‌ను సొంతం చేసుకునేలా నైపుణ్యాలు అందిపుచ్చుకోవాల న్నారు. వినూత్న రీతుల్లో ఉత్పత్తులు తయారు చేయడం, మార్కెట్ సదుపాయాన్ని కల్పించడంపై చేనత సలహాదారుగా నియమి తులైన పారిశ్రామికవేత్త సుచిత్ర ఎల్లా సలహా లు, సూచనలు ఇవ్వాలని కోరారు. లోకేశ్ నేతృత్వంలో నిర్వహిస్తున్న మంగళగిరిలో 'వీవర్‌శాల' ప్రయోగాత్మక నమూనా అన్నారు. టాటా, బిర్లా వంటి ప్రముఖ సంస్థలతో అనుసంధానం చేసుకుని చేనేత మార్కెట్ అవకాశాలను పెంచుకునే ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, రాష్ట్రమంత టా అమలు చేస్తామన్నారు. వన్ ప్రాజెక్ట్ వన్ డిస్ట్రిక్ట్ పథకంలో రాష్ట్రానికి తొమ్మిది అవార్డులు వస్తే అందులో 3 అవార్డులు చేనేతకే రావడం చేనేతకు దక్కిన అరుదైన గౌరవమన్నారు. అలాంటి చేనేతను సంరక్షించడమే తమ కర్తవ్యంగా భావిస్తున్నామని తెలిపారు. చేనేత వస్త్ర ఉత్పత్తులను ఈ కామర్స్ పద్ధతిలో ఓఎన్‌డీసీ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. ఇప్పటి వరకు 2వేల రకాల చేనేత ఉత్పత్తులు ఓఎన్‌డీసీ రిజిస్టర్ అయ్యాయని చెప్పారు. మంత్రి లోకేశ్ కోరినవిధంగా మంగళగిరిలో ప్రగడ కోటయ్య పార్కును ఏర్పాటు చేసి, అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ప్రగడ కో టయ్య పేరుతో వెంకటగిరిలో ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ సంస్థకు ఆయన పేర నామకరణం చేశామన్నారు. రాష్ట్రంలోని 93 వేల చేనేత కుటుంబాల సంక్షేమానికి యాక్షన్‌ప్లాన్ తయారుచేసి దానిని త్రికరణశు ద్ధిగా అమలుచేస్తామని చంద్రబాబు హామీ ఇ చ్చారు.

అన్నింటా ఒక అడుగు ముందున్న లోకేశ్..

మంగళగిరి నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణతోపాటు, 2 వేల పనులు పూర్తి చేసిన లోకేశ్ అందరికంటే ఒక అడుగు ముందున్నారని సీఎం కొనియాడారు. 5 వేల ఓట్లతో ఓడిన చోటే.. తిరిగి 91 వేల ఓట్లతో గెలిచారన్నారు. తనను గెలిపించిన ప్రజల జీవితాల మెరుగుదలకు లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్రంలో మంగళగిరిని నెంబర్ వన్‌గా చేయాలన్న ఆయన సంకల్పం కచ్చితంగా నెరవేరుతుందన్నారు.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

(5వ పేజీ తరువాయి)



విషజ్వరాల బారిన పడిన బాధితులను పరామర్శిస్తున్న కలెక్టర్

నెలకొన్నాయని ఆయా గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించామ న్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచి దోమలనునివారించేం దుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేశామన్నారు.చెరుకుపల్లి గ్రామంలో రహదారి వెంబడి కొట్టేసిన కొబ్బరిబోండాలు అధికసంఖ్యలో కనబడటంతో అధికారులతో క లెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పారిశుధ్యం ఎక్కడా లోపించకుండా ఆయా తహశీల్దార్లు, ఎంపీడీవోలు ప్రత్యక్షంగా తిరిగి చర్యలు చేపట్టాలని సూచిం చారు. నిజాంపట్నం మండలం ముత్తుపల్లి గ్రామం దళితవాడలో కలెక్టర్ పర్యటిం చారు. గ్రామంలో నమోదైన డెంగ్యూకేసు నేపథ్యంలో అధికారుల చర్యలపై ఆరాతీ శారు. కాలనీలో పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి అప్పటికప్పుడు పారిశుధ్య కార్మికులతో బ్లీచింగ్ దోమల నివారణ మందు స్ప్రేచేయించారు.నగరం మండ లంలో ప్రధాన రహదారి ప్రక్కనే చెత్తనిల్వపై పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్సపొందుతున్న జ్వరబాధితు లను పరిశీలించారు. చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి గ్రామంలో పర్యటించి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. విషజ్వరాలను నివా రించేందుకు చర్యలు చేపట్టామని వైద్యాధికారులకు అనుమానం ప్రతి గ్రామంలో ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో నిజాంపట్నం ఇన్‌చార్జ్ తహశీల్దార్ మోర్లశ్రీనివాసరావు, న గరంఎంపిడివో బొర్రాశ్రీను, వైద్యాధికారులు, పాల్గొన్నారు.

జిల్లాకు.. జ్వరమొచ్చింది

(5వ పేజీ తరువాయి)

ప్రజారోగ్యం విషయంలో తూతూ మంత్రంగా వ్యవహరించడం సరికాదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

వర్షాకాలం మొదలైంది

ఈ సీజన్‌లో అంటువ్యాధులు, జ్వరాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటా యి. ఇప్పుడు వెలుగు చూస్తున్న డెంగీ జ్వరాలు కూడా సీజన్ ఆరంభం ఫలితమే. వీటిని ఆదిలోనే కట్టడి చేయాలంటే గ్రామాలలో పారిశుధ్యం మెరుగుదలపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఇంటిఇంటికి తిరిగి చెత్త సేకరణ, తాగునీటి విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వీటికి తోడు మలేరియా నియంత్రణా విభాగం కూడా దోమల నివారణ చర్యలపై కార్యాచరణ రూపొందించుకుని ఆ దిశగా అడుగులేయాల్సి ఉంది. జనావాసాల్లో ఎక్కడా కూడా మురుగు కనబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అన్నింటికన్నా ముఖ్యంగా జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకునేలా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సి ఉంది. గ్రామాల్లో ఫీవర్‌సర్వేని పకడ్బందీగా నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలి. ఈ ప్రక్రియ అంతా కూడా యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో జరగాలంటే ప్రభుత్వం రెండో విడత ఆర్థిక సంఘం నిధుల విడుదలకు మోక్షం కల్పించాలి. లేదంటే కేసులు నమోదైనప్పుడు హడావిడి తప్ప క్షేత్రస్థాయి ఫలితాలు చూపెట్టడంలో నిధుల కొరత సిబ్బందికి ప్రతికూలంగా మారే అవకాశాలు కనబడుతతున్నాయి. జిల్లాలో ఉన్న 459 పంచాయతీల్లో దాదాపు 400 చోట్ల గడచిన మూడు నెలలుగా దోమల మందు ఫాగింగ్ చేపట్టకపోవడమే నిధుల కొరతకు ఉదాహరణగా నిలుస్తోంది. 15 వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు నేటికీ పంచాయతీలకు జమ కాలేదు. జిల్లాలోని 459 పంచాయతీలకు గాను రూ.22 కోట్ల వరకు విడుదల కావాల్సి ఉంది. కానీ ప్రభుత్వం వైపు నుంచి కదలిక కనబడడం లేదు. గతేడాది నవంబరులో 15వ ఆర్థిక సంఘం మొదటి విడత నిధులను ప్రభుత్వం పంచాయతీల ఖాతాలకు జమ చేయడంతో పాలక వర్గాలు కొంతమేర ఊపిరి పీల్చుకున్నాయి. మూడు నెలల క్రితమే రెండో విడత జమ కావాల్సి ఉన్నా ప్రభుత్వం తాత్సారం చేయడం వల్ల కనీస పనుల నిర్వహణకు కూడా పల్లె సీమలు నిధుల కటకట ఎదుర్కొంటున్నాయి.

రైల్వేశాఖలోని సమస్యలను పరిష్కరించాలి

- ఎంపీ మాగుంట శ్రీనివాసరరెడ్డి ప్రశ్న

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లాలో చాలా కాలంగా రైల్వేశాఖలో అపరిష్కృతంగా ఉన్న పనులను సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీలు కోరారు. ఢిల్లీలో గురువారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి సమస్యలను వివరించారు. ఆం ధ్రప్రదేశ్‌తో పాటు ప్రకాశం జిల్లాలో రైల్వేకు సంబంధించి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించేలా చూడాలని వినతిపత్రం అం దజేశారు. ఆయా సమస్యలపై రైల్వేశాఖ మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారని మాగుంట తెలిపారు.

పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి

- మాజీ మంత్రి మేరుగ

ఒంగోలు(రూరల్), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): రైతులు వద్ద ఉన్న పొగాకును పూర్తిస్థాయిలో తక్షణమే కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని మాజీ మంత్రి మేరుగ నాగార్జున డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు పొగాకు బోర్డు వేలం కేంద్రం-2ను ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సం దర్భంగా నాగార్జున మాట్లాడుతూ బోర్డు చైర్మన్, బోర్డు ఈడీ వ్యాపారులతో కుమ్మక్కై రైతుల వద్ద నుంచి పొగాను అతి తక్కువ ధరలకు కొనుగోలు చే స్తున్నారని ఆరోపించారు. దీనికితోడు నోబిడ్‌లు చేయటంతో రైతులు అ ల్లాడుతున్నారని చెప్పారు. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి పొగాకును కొను గోలు చేయాలన్నారు. కార్యక్రమంలో వైసీపీ ఒంగోలు నియోజక వర్గ ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, నాయకులు మారెళ్ల బంగారుబాబు, పోలవరపు శ్రీ మన్నారాయణ, మన్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

అన్నదమ్ముల పరస్పరం దాడులు

● ఇరువురికి తీవ్ర గాయాలు

ప్రసాద్‌నగర్(చీరాల), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : పూర్వీకుల నుంచి సంక్ర మించిన ఆస్తులకు సంబంధించి అన్నదమ్ముల మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. స్థానిక ప్రసాద్‌నగర్‌కు చెందిన రాతికింద జాన్, యలమందలు అన్నదమ్ములు. వీరికి కొంతకాలంగా పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తుల విషయంలో గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో అదికాస్త ముదరడంతో గురువారం ఇరువురు కర్రలతో పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో ఇరువురు తలలకు తీవ్రరక్తగాయమైంది. దీంతో బంధువులు ఇరువురిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు అవుట్‌పోస్ట్ పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.

గర్భిణులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి



గర్భిణులు, బాలింతలకు పౌష్టికారం అందజేస్తున్న సీడీపీవో

చీరాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : గర్భిణులు, బాలింతలు విధిగా ఆరోగ్య సూత్రాలు పాటించాలని సీడీపీవో ఝాన్సీ పేర్కొన్నారు. ఈ నెల 1 నుండి ప్రారంభించిన తల్లిపాల వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సీడీపీవో ఆధ్వర్యంలో చీరాల ఏరియా వైద్యశాలలో బాలింతలకు రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణులు ప్రారంభదశ నుంచే ఆరోగ్య విధివిధానాలపై ప్రత్యేకదృష్టి సారించాలని సూచించారు. తద్వారా తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కవిత, కుముద్వతి, తబిత, ఆరోగ్య సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

చీరాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్‌లోని బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని మాజీ ఎంపీ చిమటా సాంబు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం అదేతీరును వ్యవహరిస్తూ, చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టి కేంద్రంపై ఒత్తిడి పెంచడం హర్షిందగిన అంశమన్నారు. ఏపీలో కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ తరహా కృషిచేసి బీసీలకు తోడ్పాటు అందించాలని కోరారు.

నేడు ఇంకొల్లుకు జిల్లా రవాణా అధికారి

ఇంకొల్లు,ఆగస్టు 7,(ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా రవాణా అధికారి డి.సామ్రాజ్యం శుక్రవారం ఇంకొల్లు పర్యటనకు రానున్నారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఉచితబస్సు సౌకర్యాల ఏర్పాట్లు చేసేందుకు పూర్తిస్థాయిలో సమాచారం తెలుసుకోవడం, సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా ఆమె ఇంకొల్లు మండలంలో పర్యటించనున్నారు.

ఎంఈవో -2గా శ్రీనివాసరావుకు బాధ్యతలు

అద్దంకిటౌన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): అద్దంకి మండల ఎంఈవో-2గా కేవీ శ్రీనివాసరావును నియమిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ బి.లింగేశ్వరరెడ్డి గురువారం ఆదేశాల జారీ చేశారు. కేవీ.శ్రీనివాసరావు చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తున్నారు.

పేదల వైద్యానికి భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం

విద్యుత్‌శాఖ మంత్రి రవికుమార్



చెక్కును అందజేస్తున్న విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో వైద్యం చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న కార్యకర్తలను గురువారం మంత్రి రవికుమార్ పరామర్శించారు. అనంతరం సంతమాగులూరు మండలం పుట్టావారిపాలెం వద్ద మంత్రి అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో 16 మందికి వైద్య చికిత్సల కోసం సీఎంరిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.34 లక్షల విలువైన చెక్కులు, ఎల్‌ఓసీలను అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.400 కోట్లు పంపిణీ చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తోందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్య క్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నేతలు పాల్గొన్నారు.

దొంగతనాలను నియంత్రించండి

అద్దంకి : దొంగతనాలు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని మంత్రి రవికుమార్ అన్నారు. సంతమాగులూరు మండలం కుందుర్తిలో ఇటీవల వరుసగా రెండు చోరీలు చోటుచేసుకోగా, గురువారం వారు మంత్రి రవికుమార్‌ను కలిసి వివరించారు. ఈ సందర్భంగా చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంతమాగులూరు సీఐ వెంకట్రావుతో మంత్రి రవికుమార్ చర్చించారు. అదే సమయంలో వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కూడా పెద్దఎత్తున చోరీలు జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చోరీలకు పాల్పడే దొంగలను పట్టుకోవడంతో పాటు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లోని కాపర్ తీగ కొనుగోలు చేసే వ్యక్తులను గుర్తించి, వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చోరీ జరిగితే మరలా ఏర్పాటు చేసుకోవాలంటే రైతులు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. చోరీలు జరగకుండా పోలీస్ అధికారులు అందరు కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. అదే సమయంలో రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు.

సామాజిక తనిఖీలో వెలుగులోకి అక్రమాలు

రూ.1.29 కోట్లు అవకతవకలకు పాల్పడినట్లు గుర్తింపు



సిబ్బందిపై ఆగ్రహంవ్యక్తం చేస్తున్న పీడీ విజయలక్ష్మి

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులకు సంబంధించి గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టిన పనుల వివరాలను, జమా ఖర్చులను వివరించారు. డ్వామా పీడీ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన సభలో 2024-25 మధ్య రూ.12 కోట్లతో జరిగిన 645 పనులపై వినియోగించారు. ప్రజావేదిక సందర్భంగా గురువారం రాత్రి ఏడు గంటల సమయానికి 9 గ్రామాల ఆడిట్ పూర్తయ్యింది. ఇందుకు గాను రూ. 1.29 కోట్ల నిధులు దుర్వినియెగం అయ్యాయని అధికారులు గుర్తించారు .అలానే మరో రూ.62 లక్షలతో చేసిన పనులకు తనిఖీ చేయాల్సి ఉంది. మిగిలిన 6 గ్రామాల ఆడిట్ కూడా పూర్త యితే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది. ఉప్పుమాగులూరు ముక్తేశ్వరం, నక్కబొక్కలపాడు, బల్లికురవ, మల్లాయపాలెం, అంబడిపూడి, వైదన గ్రామాలలో పనులు చేయ కుండానే నగదు డ్రా చేసినట్లు తనిఖీ బృందం గుర్తించింది. పను లకు కొలతలు లేకపోవటం ఫేక్ మస్టర్లు వేయటం, హార్టీకల్చర్ ద్వారా వేసిన మొక్కలు లేకపోవడం, ఒకే పనిని రెండు సార్లు చేయ డం చేసిన పనులకు ఫొటోలు లేకపోవడం వంటి లోపాలు ఉన్నట్లు తనిఖీ బృందం గుర్తించింది. మల్లాయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామంలో పెద్ద ఎత్తున పనులలో అవకతవక లు జరిగాయన్నారు. తన వద్ద అన్ని ఆధారాలున్నాయని ప్రజావేదికలో ఫిర్యాదు చేశారు.ప్రజావేదికలో హెచ్‌ఆర్ మేనేజర్ చంద్రశేఖర్ క్వాలిటీ అధికారి సతీష్, ఎస్ఆర్పీ తులసినాయక్, ఏపీడీ కోటయ్యనాయక్, ఇన్‌చార్జ్ ఎంపీడీవో పాంగురంగస్వామి పాల్గొన్నారు.

ఉపాధి పనులలో ఈకేవైసీ నమోదు తప్పనిసరి

ఏపీవో సంతోషం

పంగులూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీలకు ఈకేవైసీ నమోదు తప్పనిసరి అని ఏపీవో కె.సంతోషం అన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో కె.సుమంత్ అధ్యక్షతన గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 7వ తేదీ నుంచి ఉపాధిహామీ పథకంలో ఎన్‌ఎంఎంఎస్ యాప్ ద్వారా పనుల నిర్వహణలో నూతన మార్గదర్శకాలు అమలుచేయాలని సూచించారు. పనులలో పాల్గొని ప్రతికూలి యాప్‌లో ముందుగా ఈకేవైసీ నమోదు చేయాలన్నారు. పనిచేసే ప్రదేశంలో కూలీల వేలిముద్రలు లేదా ఐరిష్ తీసుకోవడం ద్వారా హాజరు న మోదు అవుతుందన్నారు. క్షేత్ర సహాయకులు నూతన మార్గదర్శకాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో టీఏలు సురేష్, సుధాకర్, శ్రీను, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలి



మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు

అద్దంకిటౌన్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్‌టీవో సీఐ ప్రసన్నకుమారి అన్నారు. గురువారం రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఎం.త్రిమూర్తులు సౌజన్యంతో కళాశాల ఆవరణలో మొక్కలునాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కల పెంపకం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం జీవనది గుండ్లకమ్మ పరిరక్షణ అనే అంశంపై జరిగిన వ్యసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లాజరస్‌బాబు, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శివధర పూర్ణచంద్రరావు, హరిప్రసాద్, శ్రీనివాసరావు, దేవపాలన, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, అంజాద్ బాషా, ప్రతాప్, వెంకటస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులు అపరాల సాగువైపు మరలాలి



ట్రైకోడెర్మావిరిడి పంపిణీ చేస్తున్న ఏడీఏ

మేదరమెట్ల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): రైతులు పొగాకు సాగును తగ్గించి శనగ, మినుము మొక్కజొన్న పంటల సాగువైపు మళ్లాలని ఏడీఏ బీ.ఎర్రాయిం అన్నారు. గురువారం కొరిశపాడు మండలంలోని కనగాలవారిపాలెంలో ఆత్మ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏడీఏ ఎర్రాయిం, బాపట్ల డాట్ శాస్త్రవేత ఆర్. బాలమురళీధర్‌నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ డబ్బులు పడని రైతులు వారి పొలం పాస్‌పుస్తకం, ఆధార్ కార్డుతో గ్రామంలోని వీఏఏని సంప్రదించి లోపాలను సరి చేసుకోవాలన్నారు. డాట్ శాస్త్రవేత ఆర్.బాలమురళీధర్ నాయక్ మాట్లాడుతూ పలు పంటలలో వచ్చే పురుగులు, చీడపీడల గురించి రైతులు అవగాహన కల్పించారు. రైతులు విత్తనశుద్ధి పాటించాలని, శనగలో ఎండుతెగులు నివారణకు 5 కిలోల ట్రైకోడెర్మావిరిడిని 50 కిలోల చివికిన నయ్యి మట్టిలో 10 రోజులు మాగబెట్టి 1 ఎకరంలో తేమ ఉన్న సమయంలో చల్లుకోవాలన్నారు. రైతులకు ట్రైకోడెర్మా విరిడిని అందజేశారు. కార్యక్రమంలో ఏవో రాంమోహన్‌రెడ్డి, బీటీఎం శేషారావు, ఏటీఎం రామిరెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వీఏఏలు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీపై డీడీఎంఎస్ విచారణ

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వీర్లకొండ వద్ద ప్రమాదం జరిగి కూలీలు మృతిచెందిన గ్రానైట్ క్వారీని మూడు జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారి జ్ఞానేశ్వర్ పరిశీలించారు. ఈసందర్భంగా పలు రికార్డులను పరిశీలించి నివేదికలను తయారు చేశారు. భద్రత పరంగా చేపటాల్సిన చర్యల గురించి సిబ్బందికి సూచనలు చేశారు. అన్ని గ్రానైట్ క్వారీల మేనేజర్లకు శిక్షణ ఇస్తామని ఈసందర్భంగా అయన తెలిపారు. ఈ పరిశీలనలో మైనింగ్ ఏజీ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



గ్రాసాన్ని పరిశీలిస్తున్న డీపీఎం మోహన్

చినగంజాం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగ అడిషనల్ డీపీఎం మోహన్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కే.శారద అధ్యక్షతన ప్రకృతి వ్యవసాయ సప్తసూత్రలపై గురవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీపీఎం మోహన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా పండించిన ఆహారోత్పత్తులు తినడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. చినగంజాంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులుతో పండించిన గడ్డిని పరిశీలించి, మెజర్మెంట్స్‌ను తీసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం గద్దె పెదసుబ్బారావు, సీసీలు, వీవోఏలు, ప్రకృతి వ్యవసాయ డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, యూనిట్ ఇన్‌చార్జ్‌లు జయమ్మ, శ్రీలక్ష్మిలు పాల్గొన్నారు.

అటవీ భూములలోకి వస్తే చర్యలు

బల్లికురవ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ఎవరైన ఫారెస్టు భూముల్లోకి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కూకట్లపల్లి ఫారెస్టు బీట్ ఆఫీసర్ రమేష్ హెచ్చరించారు. గురువారం మండలంలోని ఉప్పుమాగులూరు ఫారెస్టు భూములను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొందరు రైతులు ముళ్లచెట్లను ఫారెస్టు భూములలోకి వేయడంతో రైతులతో అయన మాట్లాడారు. ఎవరైన తమ భూములలో చెట్లను కొట్టిన, మట్టిని తవ్విన చర్యలు తప్పవన్నారు. ఎస్ఎల్ గుడిపాడు గ్రామం వద్ద ఉన్న అటవీ భూమిని కూడా అయన పరిశీలించారు. కొందరు మట్టిని తవ్వుతున్నారని మట్టి తరలించే భూమి తమది కాదని ప్రభుత్వ భూమి అని అయన తెలిపారు.

విజయవంతంగా ముగిసిన ఏఐ వర్క్‌షాపు

చీరాల, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎడ్జ్ ఏఐ అండ్ యుఏవీ(డ్రోన్) టెక్నాలజీ వర్క్‌షాపు విజయవంతంగా ముగిసినట్లు సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు పేర్కొన్నారు. హైదరాబాద్ రామ్‌సిరి అగ్రి ఎల్‌ఎల్‌పీ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అవగాహన పొందారు. అందుకు సంబంధించి గురువారం ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ డా.అనీల్‌కుమార్, డా.లక్ష్మీతులసీ, మనోజ్‌కుమార్, డా.సురేష్‌కుమార్, హరీష్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ తల్లి మృతి

అద్దంకి, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): అత్త,మామలు ఇళ్లు ఖాళీ చేయాలని చెప్పడంతో మనస్తాపంతో తల్లి, కుమార్తెలు ఆత్మహత్యకు యత్నించిన ఘటనలో తల్లి కొల్లూరి శ్రావణి (35) మృతిచెందారు. పదవ తరగతి చదువుతున్న కుమార్తె శ్రీదేవి వైద్యశాలలో చికిత్స పొందుతోంది. పూర్ణయ్య, కోటమ్మలకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కాగా అందరికి వివాహమైంది. అయితే పూర్ణయ్య, కోటమ్మలు అద్దె ఇంటిలో ఉంటున్నారు. ఈ నేపధ్యంలో కుమారుడు సుబ్బారావు, శ్రావణిలు ఉండే ఇళ్లు ఖాళీ చేసి అద్దె ఇంట్లోకి వెళితే తాము ఆ ఇంట్లో ఉంటామని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. దీంతో సోమవారం శ్రావణి, కుమార్తెలు ఎలుకల మందు తిన్నారు. ఇది గమనించిన కుటుంబసభ్యులు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ గురువారం శ్రావణి మృతి చెందింది. శ్రావణికి భర్త సుబ్బారావు, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

దివ్యాంగునికి ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ అందజేత



ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వలపర్ల గ్రామంలోని దివ్యాంగుడైన తన్నీరు శివలక్ష్మణ్‌కు ఎలక్ట్రికల్ ట్రైసైకిల్‌ను గురువారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయన తండ్రి శ్రీనివాసరావుకు అందజేశారు. టీడీపీ నాయకులు కంభంపాటి హనుమంతరావు ఎమ్మెల్యే ఏలూరి దృష్టికి తన్నీరు శ్రీనివాసరావు విషయాన్ని తీసుకువెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గ్రామ టీడీపీ నాయకుల సమక్షంలో కుమారునికి అందజేయాలి శ్రీనివాసరావుకు ఎలక్ట్రికల్ ట్రైసైకిల్ ను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూరగవీరయ్య, యర్రా రమేష్, గంజి మణికంఠ, తన్నీరు శ్రీను, మాలపాటి రాఘవయ్య, బూరగ రమేష్, మూకిరి రమేష్, షేక్ రజాక్, కామినేని జనార్దన్, అడుసుమల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో బోరు ఏర్పాటు

● విద్యార్థుల కోరికను నెరవేర్చిన ఎమ్మెల్యే ఏలూరి



బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్

మార్టూరు, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వలపర్ల గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో గురువారం బోరును ఏర్పాటు చేశారు. ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆ పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు హాజరయ్యారు. కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులు హైస్కూల్‌లో మంచినీటి సమస్య ఉందని పరిష్కరించాని కోరారు. దీంతో స్పందించిన ఆయన గురువారం హైస్కూల్‌కు బోరును మంజూరుచేయగా, గ్రామ సర్పంచ్ తాళ్లూరి బ్రహ్మయ్య బోరు వేసేందుకు శంకుస్థాపన చేసి బోరును పూర్తి చేయించారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

దేవాలయ నిర్మాణానికి నిధుల మంజూరు



అసంపూర్తిగా ఉన్న దేవాలయం నిర్మాణ పనులు

అద్దంకి, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): గుండ్లకమ్మ రిజర్వాయర్ ముంపు గ్రామమైన పాత కొటికలపూడి పునరావాస కాలనీగా ఉన్న వేణుగోపాలపురంలో దేవాలయం నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి రూ.1.39 కోట్లు మంజూరైనట్లు సర్పంచ్ పూనాటి విక్రమ్, మాజీ సర్పంచ్ కంచర్ల వెంకట్రావులు తెలిపారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక కృషితో కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఆంజనేయస్వామి, వేణుగోపాలస్వామి, గంగమ్మ, పోలేరమ్మ దేవాలయాల చుట్టూ ప్రహరీల నిర్మాణం, అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరయ్యాయి. టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసే విషయమై గురువారం మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి వివరించగా వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులు త్వరలో పూర్తయితే దేవాలయ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

తల్లి పాలతో రోగనిరోధక శక్తి

చినగంజాం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : తల్లిపాలు చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని చినగంజాం పీహెచ్‌సీ వైద్యాధికారి పి.సాయిశ్రీచరణ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఎన్.సుమలతలు అన్నారు. 11వ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా కొత్తపాలెం గ్రామ పంచాయతీ, మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అడవీధిపాలెం గ్రామంలో గర్భిణులు, తల్లులుకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. తల్లిపాలు అమృతంతో సమానమని, పోతపాలుతో పెరిగిన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని వైద్యాధికారి అన్నారు. గర్భిణులు, బాలింతలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలుండే ఆహారం తీసుకోవాలని సూచించారు. తల్లిపాల వలన ఉపయోగాలు తీసుకోవలసిన ఆహారం గురించి అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడవీధిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం. మాధవీలత, ఆయా గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్టూరుకు చేరిన ఇస్కాన్ సభ్యుల పాదయాత్ర



యువకులకు భగవద్గీత ప్రతులను అందజేస్తున్న ఇస్కాన్ సభ్యులు

మార్టూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): భగవద్గీత ప్రచారాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఇస్కాన్ సభ్యులు చేస్తున్న పాదయాత్రలో భాగంగా గురువారం మార్టూరుకు యాత్ర చేరింది. అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇ స్కాన్) సంపూర్ణ భారతదేశ యాత్రలో భాగంగా ద్వారక నుంచి యాత్ర బయలుదేరింది. దాదాపుగా 25 మందితో కూడిన సభ్యుల బృందానికి మార్టూరు ఎమ్మెల్యే కార్యాలయం ఆహ్వానం పలికింది. వారికి కావలసిన అన్నివసతులను వారు సమకూర్చారు. భక్తులకు సభ్యులు ప్రసాదాన్ని, తీర్థాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రచార బృందం గురువు ఆచార్య దాసు మాట్లాడుతూ తిరుపతి, చెన్నై, శ్రీరంగం, రామేశ్వరంధామ్, చివరగా కన్యాకుమారి వరకు పాదయాత్ర చేస్తామన్నారు. అక్కడ నుంచి కేరళ, కర్నాటక రాష్ట్రాలలో ప్రచారం నిర్వహిస్తామన్నారు. వారి బృందానికి ఆహ్వానం పలికిన వారిలో కొమ్మినేని నవ్యసాయి, అనిల్, వెంకట్, రమేష్, మణి,సంపత్ తదితరులు ఉన్నారు.


బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి



మాదవ్‌ను కలిసిన ఇంకొల్లు నాయకులు

ఇంకొల్లు, ఆగస్టు7, (ఆంధ్రజ్యోతి) : బీజేపీలో సభ్యత్వం పెంచి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కోరారు. ఇంకొల్లు మండల బీజేపీ నాయకులు గురువారం మాధవన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బాపట్ల జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు వెనిగండ్ల వెంకటేశ్వర్లు, ఇంకొల్లు మండల బీజేపీ అధ్యక్షుడు నల్లూరి సాహితీ, కొల్లూరి హరిబాబు, నాదెండ్ల పార్థసారధి, కార్యకర్తలు కలవగా మాధవన్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరినట్లు నాయకులు తెలిపారు.

'సోమశిల'కు పెరిగిన ఇన్‌ఫ్లో



అనంతసాగరం ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : సోమశిల జలాశయానికి ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం పెరుగుతోంది. గురువారం 15,723 క్యూసెక్కులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. డ్యాంలో నీటి మట్టం 37.446 టీఎంసీలకు చేరుకోగా ఉత్తర కాలువకు 370, వరద కాలువకు 6,000, డెల్టాకు 3,600 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు.

ట్రంప్ సుంకం..

రొయ్యకు శోకం!

8 నుంచి 58 శాతానికి పెరిగిన పన్ను

- ఆక్వా రంగానికి భారీ కుదుపు
- ధరలపై తీవ్ర ప్రభావం
- స్థానిక వినియోగం పెంచుకునే దిశగా అడుగులు
- ఢిల్లీ స్థాయిలో నిపుణులతో చర్చలు ప్రారంభం



వేల ఎకరాల్లో సాగు... వందల కోట్ల పెట్టుబడి... వేల కోట్ల టర్నోవర్... ఇంతటి భారీ పరిశ్రమపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెంచిన సుంకం (పన్ను) భారం పిడుగుపాటే. సాధారణంగా ఒక వస్తువుపై రెండు నుంచి పది శాతం వరకు దిగుమతి సుంకం విధించడం సహజం. అయితే, రొయ్యలపై మొన్నటి వరకు 8 శాతం సుంకాన్ని 58 శాతానికి పెంచారు. ఎలాగైనా భారత్‌ను తన చెప్పు చేతల్లోకి తెచ్చుకోవాలనే కుట్రలో భాగంగా ఇక్కడ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై భారీస్థాయిలో పన్ను పెంచారు. 58శాతం పన్నుతో ఆ జాబితాలో రొయ్యలు మొదటి వరుసలో నిలిచాయి. రొయ్యల పరిశ్రమపై ఆధారపడిన జిల్లా రైతాంగాన్ని భారీ కుదుపునకు గురిచేశాయి.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)

పెరిగిన సుంకం కారణంగా అమెరికా మార్కెట్‌లో మన రొయ్యల ధర 60 శాతం పెరుగుతుంది. ఉదాహరణకు కిలో రూ.100 ఉన్న రొయ్యల ధర కొత్త పన్ను కారణంగా 160లకు చేరుతుంది. ఇదే సమయంలో భారత్‌తో పోల్చితే పక్క దేశాల నుంచి దిగుమతి అయ్యే రొయ్యలపై పన్ను శాతం తగ్గించారు. ఉదాహరణకు చైనా నుంచి దిగుమతి చేసుకునే రొయ్యలపై 30 శాతం పన్ను విధించారు. ఇలా మిగిలిన దేశాల దిగుమతులపై సుంకం తగ్గించడంతో మార్కెట్‌లో మన దేశం నుంచి దిగుమతి చేసుకున్న రొయ్యల కన్నా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న రొయ్యల ధరలు తక్కువగా ఉంటాయి. కాబట్టి అమెరికా వినియోగదారులు ఎక్కువ ధర ఇచ్చి మన రొయ్యలను కొనుగోలు చేయడానికి ఇష్టపడరు.

● జిల్లా రైతులపై పెను ప్రభావం


ట్రంప్ పన్ను పోటు అంతిమంగా ఆక్వా రైతులపై పెను ప్రభావం చూపుతుంది. ఇతర దేశాల ధరలతో పోటీ పడి మార్కెట్‌లో తట్టుకోవాలంటే మన రొయ్యలను తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుంది. ఆ క్రమంలో రైతులకు అందే రేటు తగ్గిపోతుంది. సాగుకు అయ్యే ఖర్చులు తగ్గవు కానీ రొయ్యల ధరలు మాత్రం తగ్గిపోతాయి. ఈ పరిణామం రైతులను తీవ్ర నష్టానికి గురి చేసే ప్రమాదం లేకపోలేదు. దేశంలో రొయ్యల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా ఏటా 10 లక్షల టన్నుల రొయ్యలు ఉత్పత్తి అయితే అందులో రాష్ట్రం వాటా 7 నుంచి 8లక్షల వరకు ఉంటుంది. ఉభయగోదావరి, కృష్ణా జిల్లాల తరువాతి స్థానం నెల్లూరుది. జిల్లాలో 40వేల హెక్టార్లలో ఆక్వా కల్చర్ ఉండగా, ఏటా రెండు లక్షల టన్నుల ఉత్పత్తి జరుగుతుంది. ప్రస్తుతం 100 కౌంట్ రొయ్య ల ఉత్పాదక వ్యయం కిలోకు 200 రూపాయల వరకు పుడుతుంది. ఎగుమతిదారులు కిలో 220లకు కొంటున్నారు. వాస్తవానికి 20 రోజుల క్రితం వరకు కిలో ధర 240గా ఉండేది. అయితే ట్రంప్ ఆంక్షల ప్రభావం ఇంకా అమెరికా మార్కెట్‌లో అమలులకి రాకముందే ఇక్కడ ధర పతనం ప్రారంభమైంది. పది రోజుల వ్యవధిలో కిలోపై రూ.20 తగ్గింది.

సాగుదారులూ ఆందోళన చెందొద్దు!



అమెరికా సుంకం పెంచిన కారణంగా రొయ్యల పరిశ్రమలో ఎదురయ్యే సమస్య తాత్కాలికమే. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ట్రంప్ విధించిన కొత్త పన్ను అమలులోకి రావడానికి ఇంకా 21 రోజుల సమయం ఉంది. ఈలోగా పరిస్థితిలో కొంత మార్పు వచ్చే అవకాశం ఉంది. ఈనెల 21వ తేదీన అమెరికా బృందం దేశానికి వస్తుంది. ఆ సందర్భంగా పెంచిన పన్నులపై దేశ పెద్దలు, నిపుణులు వారితో చర్చిస్తారు. ప్రపంచ మార్కెట్‌లో ఇంకా చాలా దేశాలు ఉన్నాయి. భారత్ వాటిని ఉపయోగించుకుంటుంది. ట్రంప్ బ్లాక్‌మెయిల్‌కు భారత్ భయపడదు. ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యామ్నాయ మార్కెట్‌ను సృష్టించుకోగలదు.

- బీద మస్తాన్‌రావు, ఎంపీ



స్థానిక మార్కెట్‌పై పాలకుల దృష్టి

సుంకాల ద్వారా భారత్‌ను గుప్పెట్లోకి తెచ్చుకోవాలని ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలను దేశ పాలకులు ఒక సవాల్‌గా తీసుకొంటున్నారు. సంక్షోభం నుంచి స్వమార్కెట్ వృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. గత మూడు రోజులుగా దేశంలోని ముఖ్యమైన ఎగుమతిదారులతో ఢిల్లీ పాలకులు, ఉన్నతాధికారులు సమాలోచనలు చేస్తున్నారు. ప్రధాన

- మిగతా 8లో



ప్రతానికి పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు

వరములీయగ రావే వరలక్ష్మీ

నేడు వరలక్ష్మీ వ్రతం

నెల్లూరు (సాంస్కృతికం), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : వరములిచ్చే దేవతగా, సంపదను.. సౌభాగ్యాన్ని అనుగ్రహించే తల్లిగా లక్ష్మీదేవిని కొలుస్తూ ఏటా శ్రావణ మాసంలో ముత్తయిదువులు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తుంటారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం జరుపుకోవడానికి ప్రజలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. పూజా సామగ్రి, వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేసే వారితో గురువారం బజార్లు కిటకిటలాడాయి. దీంతో పూలు, పండ్లు, నిత్యావసర సరుకులు, పూజా సామగ్రి ధరలు భగ్గుమన్నాయి. ఇక ఆలయాల్లోనూ భారీ స్థాయిలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరగనున్నాయి. భక్తుల కోసం పాలక మండళ్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. నెల్లూరులోని రాజరాజేశ్వరి, కన్యకా పరమేశ్వరి, శబరి శ్రీరామక్షేత్రం, ఇరుకళల పరమేశ్వరి, మహాలక్ష్మి ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు, విశేష పూజలు జరగనున్నాయి.

ఆ ప్రాంతాలకు ఉపశమనం కలిగేనా!?

- అశాస్త్రీయంగా నాడు జిల్లాల విభజన
- సీఎం ప్రకటనతో కందుకూరు, గూడూరు ప్రాంతవాసుల్లో ఆశలు

వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పుల మూలంగా కందుకూరు, గూడూరు ప్రాంతాల ప్రజల జీవనం అస్తవ్యస్తమైంది. నాడు అశాస్త్రీయంగా చేసిన జిల్లాల విభజన కారణంగా ఈ రెండు ప్రాంతాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. 'మమ్మల్ని మా జిల్లాల్లోనే ఉంచండి మహాప్రభో..' అంటూ నాడు ప్రజలు వేడుకున్నా పట్టించుకున్న నాథుడు లేడు. ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా జరిగిన జిల్లాల పునర్విభజనను అధికారంలోకి వచ్చాక సరిదిద్దుతామని ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఆ క్రమంలోనే కందుకూరు, గూడూరు ప్రాంతాలకు వచ్చినప్పుడు వీటిని తిరిగి పాత ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోనే కలుపుతామని ప్రకటించారు. అందులో భాగంగా తాజాగా జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనను చేపట్టేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే ఏడాది నుంచి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ ఏడాదిలోపు పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం వేగంగా కదులుతోంది. బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలోనూ ఈ అంశం ప్రధానంగా చర్చకు రాగా, నెల రోజుల్లోపు మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. ఆ సిఫార్సుల మేరకు అక్టోబరులోపు పునర్విభజన ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో గూడూరు, కందుకూరు ప్రాంతాల్లో మళ్లీ ఆందోళనలు మొదలయ్యాయి. తమను పాత జిల్లాల్లోనే కలపాలంటూ అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వివరాలు 8 లో..



ప్రధాన ఆలయాల పాలక మండళ్లకు నోటిఫికేషన్లు

నెల్లూరు (సాంస్కృతికం), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రవ్యాప్తంగా రూ.1 కోటి నుంచి 5 కోట్ల ఆదాయం కలిగిన 15 ఆలయాలకు పాలక మండళ్ల నియామకానికి దేవదాయ శాఖ గురువారం నోటిఫికేషన్లు జారీ చేసింది. 20 రోజుల్లోపు ఆసక్తి కలిగిన వారు పాలక మండలి సభ్యులుగా దరఖాస్తు చేసుకోవాలని కోరింది. అలాగే రూ.5 కోట్ల నుంచి 20 కోట్లు ఆదాయం కలిగిన ఆలయాల్లో జిల్లాలో రెండింటికి నోటిఫికేషన్ జారీ అయింది. అందులో రాపూరు మండలం పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, వలేటివారిపాళెం మండలం మాలకొండలోని శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాలు ఉన్నాయి. ఇక ఏడు ఆలయాల్లో బుచ్చి మండలం జొన్నవాడ, నెల్లూరులోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం, మూలాపేట మూలస్థానేశ్వరస్వామి ఆలయం, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, దుత్తలూరు మండలం నర్రవాడలో శ్రీవెంగమాంబ పేరంటాళ్లు అమ్మవారి దేవస్థానం, బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలోని శ్రీసిద్ధేశ్వర, వేణుగోపాలస్వామి ఆలయాలు ఉన్నాయి.

బీఎల్‌వోలకు తీపి కబురు!

- గౌరవ వేతనం రెండింతలు పెంపు
- ఈఆర్వో, సహాయ ఈఆర్వోలకూ జీతం
- ఉత్తర్వులు జారీ చేసిన ఈసీ

ఉదయగిరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ఓటరు జాబితా తయారీలో కీలకంగా వ్యవహరించే క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) తీపి కబురు అందించింది. ఏడాది కాలానికి వారికిచ్చే గౌరవ వేతనాన్ని రెట్టింపు చేసింది. ఇప్పటివరకు కేవలం బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌వో), సూపర్‌వైజర్లకు మాత్రమే గౌరవ వేతనం చెల్లించేవారు. తాజాగా అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్‌వో), సహాయ ఈఆర్‌వోలకు కూడా గౌరవ వేతనాన్ని చెల్లించనున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది.

● రెట్టింపు వేతనం

ఏడాది కాలానికి బీఎల్‌వోలకు రూ.6 వేల నుంచి 12 వేలకు, సూపర్‌వైజర్లకు రూ.12 వేల నుంచి 18 వేలకు పెంచారు. ఇక ఈఆర్‌వోలకు రూ.30 వేలు, సహాయ ఈఆర్‌వోలకు రూ.25 వేలు చొప్పున గౌరవవేతనం చెల్లిస్తారు. పనితీరులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీఎల్‌వోలకు ప్రోత్సాహం కింద మరో రూ.6 వేలు ఇవ్వనున్నట్లు ఈసీఐ ప్రకటించింది. 2015 తర్వాత ఇప్పుడు గౌరవ వేతనాలు పెరిగాయి. కాగా, జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా, ప్రతి నియోజకవర్గానికి ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు ఉంటారు. అలాగే బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు సుమారు 3 వేల మందికిపైగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను సైతం మంజూరు చేసింది.



చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించండి

● జాతీయ చేనేత దినోత్సవంలో జేసీ కార్తీక్

నెల్లూరు(వ్యవసాయం), ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ పిలుపు నిచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ అధికారులు వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని కోరారు. చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ మాట్లాడుతూ 1907లో విదేశీ వస్త్రాలు బహిష్కరించి స్వదేశీ వస్త్రాలని కొనుగోలు చేయాలని ఉద్యమం చేసిన ఆగస్టు 7వ తేదీని ప్రధాని నరేంద్రమోదీ చేనేత దినోత్సవంగా ప్రకటించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రకటించడంపై ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గాంధీబొమ్మ సెంటర్ నుంచి వీఆర్సీ వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ తాళ్ల నరసింహస్వామి, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు జానపాటి రామసుబ్బయ్య, గౌరవాధ్యక్షులడు చింతలపూడి పెంచలయ్య, టీడీపీ నాయకుడు గుత్తికొండ వెంకయ్య, వీవర్స్ ఎంప్లాయీస్ జిల్లా అధ్యక్షుడు సురేష్, పాల్గొన్నారు.

ఆస్తులకు ఆటో మ్యుటేషన్

నెల్లూరు (హరనాథపురం): స్థిరాస్తులకు సంబంధించిన అక్రమాలు, అవినీతి వ్యవహారాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఆటో మ్యుటేషన్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ విధానం అమలు చేయాలని నిర్ణయించింది. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఇందులో ఉంది. ఈ క్రమంలో నెల్లూరులోని జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ఐ విజయరాణి గురువారం తొలి ఆటో మ్యుటేషన్ రిజిస్ట్రేషన్ చేశారు. ఈ మేరకు ఆస్తిదారుకు రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందచేశారు.

నెల్లూరులో తొలి రిజిస్ట్రేషన్



రిజిస్ట్రేషన్ చేసిన పత్రాన్ని ఆస్తిదారుకు ఇస్తున్న జాయింట్ సబ్ రిజిస్ట్రార్ విజయరాణి

● వేగవంతంగా రిజిస్ట్రేషన్

ఆటో మ్యుటేషన్ పద్ధతిలో వేగవంతంగా ఆస్తుల రిజిస్ట్రేషన్ చేయడానికి అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఆస్తులు కొనుగోలు చేసిన తరువాత వారి పేర్లపై హక్కులను బదలాయించటం ద్వారా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేది. ఆ తరువాత మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆస్తి పన్ను, కొళాయి పన్ను అసెస్‌మెంట్లలో పేరు మార్పు కోసం స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. ఇందుకోసం ఆస్తి మార్కెట్ విలువలో ఒక శాతం డబ్బును మ్యుటేషన్ ఫీజుగా చలానా రూపంలో చెల్లించాల్సి ఉండేది. సచివాలయంలో డాక్యుమెంట్లు సమర్పించిన తర్వాత ఆర్ఐ, ఆర్‌వో లాగిన్లలో ప్రక్రియ పూర్తయి చివరికి కమిషనర్ లాగిన్‌కు చేరుతుంది. ఇందుకోసం రోజుల తరబడి కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరిగాల్సి ఉండేది. ఆటో మ్యుటేషన్ విధానం అమలుతో ఈ కష్టాలు తీరనున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆస్తి బదలాయింపుతోనే అన్నీ ప్రక్రియలు ఆటోమేటిక్‌గా పూర్తవుతాయి.

● కొత్తపద్ధతిలో రిజిస్ట్రేషన్ ఇలా...

రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆస్తి విలువలో ఒక శాతం చలానా చెల్లిస్తే చాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోనే ఆ మ్యుటేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఆస్తి అమ్మకందారు, కొనుగోలు దారుల వేలి ముద్రలు తీసుకున్న వెంటనే వారి వివరాలు కంప్యూటర్‌లో వస్తాయి. ఆ తర్వాత రిజిస్ట్రేషన్‌తోపాటు మ్యుటేషన్ కూడా జరిగిపోతుంది.

ఈ-ఆఫీస్‌లో

చోర్.. చోర్!

- కలెక్టరేట్‌లో ఫైళ్లు భద్రమేనా!?
- ఉన్నతాధికారుల లాగిన్లలో దస్త్రాల తస్కరణ
- ఓ మహిళా అధికారి బాగోతం వెలుగులోకి..
- కలెక్టర్ సీరియస్.. షోకాజ్ నోటీసు జారీ

పాలనలో మరింత సౌలభ్యం కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ ఆఫీస్ విధానం అమలులో ఉంది. ఒక అంశానికి చెందిన ఫైల్‌ను వ్యక్తిగతంగా కాకుండా అధికారుల లాగిన్లలోనే కంప్యూటర్ల ద్వారా మార్పు, చేర్పులు చేసుకోవచ్చు. కలెక్టరేట్‌లో ఈ విధానం వల్ల ఫైళ్లకు త్వరగా పరిష్కారం లభిస్తోంది. అయితే, డిప్యూటీ తహసీల్దారు హోదా కలిగిన ఓ మహిళా అధికారి తన స్వలాభం కోసం ఉన్నతాధికారుల లాగిన్‌లోని ఫైళ్లను వారికే తెలియకుండా మరో అధికారికి పంపుతున్నట్టు వెలుగు చూసింది. ఇది గ్రహించిన కలెక్టర్ ఆనంద్ ఆమెకు షోకాజ్ నోటీసు ఇవ్వాలని డీఆర్వోను ఆదేశించారు. వెలుగులోకి వచ్చింది ఈ ఒక్క సంఘటనే అయినా వెలుగులోకి రానివి ఎన్ని ఉన్నాయోననే అనుమానం అందరిలోనూ నెలకొంది.





నెల్లూరు (హరనాథపురం), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కలెక్టరేట్‌లో ఈ ఆఫీస్ విధానం అమలులో ఉంది. ఈ విధానం ద్వారా ఏ ఫైల్ అయినా ఉన్నతాధికారుల ఆమోదం కోసం కంప్యూటర్ల ద్వారా పంపవచ్చు. సంబంధిత క్లర్క్ నుంచి ఏఓకు, డీఆర్వోకు ఆ తరువాత జాయింట్ కలెక్టర్, చివరగా కలెక్టర్‌కు ఆ ఫైల్ చేరుతుంది. అయితే, డిప్యూటీ తహసీల్దారు హోదాలో పని చేస్తున్న ఓ మహిళా అధికారి ఉన్నతాధికారుల లాగిన్‌లో చొరబడి తనకు అవసరమైన ఫైల్‌ను తీసుకుంటున్నట్లు సమాచారం.

● అసలు కథ ఇదీ...

కలెక్టరేట్‌లో ప్రకాష్ సెక్యూరిటీ ఏజెన్సీ తరఫున 11 మంది సెక్యూరిటీ గార్డులు పని చేస్తున్నారు. వీరిలో ఏడుగురు కలెక్టరేట్‌లో ఉండగా, ముగ్గురు జేసీ బంగ్లా వద్ద, ఒకరు పినాకినీ అతిథిగృహం వద్ద పని చేస్తున్నారు. ఈ బాధ్యతలు తన భర్తకు చెందిన ఏజెన్సీకి అప్పగించాలంటూ ఆ మహిళా అధికారి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. నిబంధనల ప్రకారం సెక్యూరిటీ ఏజెన్సీని మార్చాల్సి ఉండగా ఇందుకు విరుద్ధంగా ఫైల్ నడిపినట్లు తెలిసింది. తన భర్తకు సంబంధించిన ఫైల్‌ను రకరకాలుగా ఆ అధికారిణి కలెక్టర్‌కు చేరేలా చేశారు. కలెక్టరేట్‌లో కొంతమంది ఉన్నతాధికారుల సహాయ సహకారాలతో ఆమె ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

● లాగిన్లలో చొరబడి..

తన భర్తకు చెందిన సెక్యూరిటీ సర్వీస్ ఫైల్‌ను కలెక్టరేట్‌లో సెక్యూరిటీ వివరాలు చూసే సీనియర్ అసిస్టెంట్ ద్వారా ఉన్నతాధికారులకు పంపాలి. ఆయన అనుమతితో ఏఓకు, డీఆర్వోకు కంప్యూటర్ ద్వారా ఫైల్ వెళ్లాలి. సీనియర్ అసిస్టెంట్ సలాఉద్దీన్ గతంలో పనిచేసిన డీఆర్వో ఉదయ భాస్కర్‌రావుకు ఆ ఫైల్ పంపారు. ఆ ఫైల్‌ను సీ-సెక్షన్‌లో పనిచేస్తున్న సదరు మహిళా అధికారి డీఆర్వో లాగిన్‌లో ఉన్న ఫైల్‌ను ఆయన అనుమతి లేకుండా తన కంప్యూటర్‌కు తెప్పించుకున్నారు. అదే ఫైల్ కలెక్టర్ కంప్యూటర్ లాగిన్‌కు వెళ్లింది. కలెక్టర్ ఆనంద్ తన లాగిన్‌లో ఉన్న ఆ ఫైల్‌ను చూసినట్లు సమాచారం. ఈ ఫైల్ విషయం దృష్టిలో పెట్టుకున్న కలెక్టర్ మళ్లీ ఆ ఫైల్‌ను పరిశీలించినప్పుడు ఆ ఫైల్ లాగిన్ నుంచి మాయమైంది. ఈ విషయమై ఆరా తీయగా సీనియర్ అసిస్టెంట్ సలావుద్దీన్ కలెక్టర్ లాగిన్ నుంచి ఆ ఫైల్‌ను తన లాగిన్‌కు తీసుకున్నట్లు గ్రహించారు. వెంటనే ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ షోకాజ్ నోటీసు జారీ చేయాలని ప్రస్తుత డీఆర్వో హుస్సేన్ సాహెబ్‌ను ఆదేశించారు. షోకాజ్ నోటీసు అందుకున్న సలాఉద్దీన్ తనకేపాపం తెలియదని, సెక్యూరిటీ ఏజెన్సీని మార్చాలని, సీ-సెక్షన్‌లో ఉన్న డిప్యూటీ తహసీల్దారే ఇలా చేశారని అధికారుల వద్ద మొరపెట్టుకోవటంతో ఆ మహిళా అధికారి బాగోతం వెలుగులోకి వచ్చింది. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆమెకు శుక్రవారం నోటీసు జారీ చేశారు.

షోకాజ్ నోటీసులు జారీ చేశాం

డిప్యూటీ తహసీల్దారు ప్రియాంక గతంలో పనిచేసిన డీఆర్వో ఉదయభాస్కర్‌రావు కంప్యూటర్ నుంచి ఆమె కంప్యూటర్ లాగిన్‌కు ఫైల్ తీసుకుంది. మళ్లీ డీఆర్వోకు పంపింది. ఈ విషయం తనకు తెలియకుండా జరిగిందని ఉదయభాస్కర్‌రావు చెప్పారు. సీనియర్ సహాయకుడు, ఫైల్ వ్యవహారం చూసిన సలావుద్దీన్ ఫైల్‌ను కలెక్టర్ లాగిన్ నుంచి, ఆయన కంప్యూటర్‌కు తిరిగి తీసుకున్నాడు. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా అధికారులకు తెలియకుండా వారు అలా చేయడంతప్పు. వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశాం. వివరణ కోరాం. వారు నోటీసులకు సమాధానం ఇవ్వగానే చర్యలు తీసుకుంటాం.

- హుస్సేన్ సాహెబ్, జిల్లా రెవెన్యూ అధికారి

● ఇప్పటికే రెండుసార్లు సస్పెన్షన్

ఇదిలా ఉంటే సదరు మహిళా అధికారి కొడవలూరులో ఆర్ఐగా పనిచేస్తూ ఒకసారి, ఓజిలిలో ఆర్ఐగా పనిచేస్తూ రెండోసారి సస్పెండ్ అయ్యారు. ప్రస్తుతం దుత్తలూరులో రీసర్వే డీటీగా పనిచేస్తూ కలెక్టరేట్‌కు డిప్యూటేషన్‌పై వచ్చారు. ఇలాంటి దస్త్రాల వ్యవహారాలు కలెక్టరేట్‌లో ఎన్ని జరుగుతున్నాయోనని ఆందోళన ఉద్యోగుల నుంచి వ్యక్తం అవుతోంది.

చికెన్ ధరలు
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో (రూ.లలో)
బాయిలర్ లైవ్	102
స్కిన్ చికెన్	190
స్కిన్‌లెస్	212

కోడిగుడ్ల ధర (100): 490

నాణ్యమైన ఉత్పత్తులను వినియోగించండి

అల్లూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పాల ఉత్పత్తుల్లో నాణ్యమైన వాటిని ఎంచుకొని వినియోగించుకోవాలని విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి అన్నారు. పట్టణ పరిధిలో విజయ డెయిరీ ఉత్పత్తుల కేంద్రాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థ అయిన విజయ డెయిరీలో తయారయ్యే పాల ఉత్పత్తులు సహజంగా ఉంటాయని, వాటిని వినియోగిస్తే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ కృష్ణమోహన్, డైరెక్టర్ ఎన్.దశరథరామిరెడ్డి, సిబ్బంది పఠాన్ అబ్దుల్, శ్రీహరి ఈశ్వరయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


డెయిరీ ప్రారంభోత్సవంలో ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి

న్యూస్ బాక్స్

సెప్టెంబరు నాటికి అమృత్ పథకం పూర్తి

నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు నాటికి కావలిలో అమృత్ పథకం పూర్తవుతుందని కేంద్రగృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ మంత్రి తోఖాన్‌సాహు చెప్పారు. గురువారం లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఏపీలో అమృత పథరాల అమలుపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన ఇచ్చారు. కావలిలో రెండు అమృత్ పథక ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని, ఈ ఏడాది సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వివరించారు.

నేడు సీఎం చిత్రపటానికి పాలభిషేకం

కావలి, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): సెలూన్లకు ఉచిత విద్యుత్‌ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచటం హర్షణీయమని నాయీ బ్రాహ్మణ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పుటూరి బాలగురుస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాయీ బ్రాహ్మణులు సీఎంకు కృతజ్ఞత తెలుపుతూ శుక్రవారం సీఎం చిత్రపటానికి పాలభిషేకం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

169 పొగాకు బేళ్ల తిరస్కరణ

కలిగిరి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక పొగాకు వేలం కేంద్రానికి గురువారం రైతులు మొత్తం 396పొగాకు బేళ్లు అమ్మకానికి తీసుకువచ్చారు. వేలంలో 11కంపెనీ ప్రతినిధులు పాల్గొని 227బేళ్లు కొనుగోలు చేశారు. నోబిడ్-150, సీఆర్-10, జంపింగ్‌లాట్స్-9 కారణాలతో 169బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. కిలో పొగాకు గరిష్ఠ ధర రూ.280, కనిష్ఠ ధర రూ.150, సగటు ధర రూ.206.18గా నమోదైనట్లు వేలం నిర్వహణాధికారి శివకుమార్ తెలిపారు.

ఆహార పదార్థాల తనిఖీలు చేపట్టాలి

కావలి(టౌన్),ఆగస్టు7(ఆంధ్రజ్యోతి) ఆహార పదార్థాలను తనిఖీ చేయాలని జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఐ. సాయిప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. రోజురోజుకు ఆహార పదార్థాలుగా నాసిరకంగా, కల్తీమయం అవుతున్నాయన్నారు. అంతేకాక నాణ్యత కొరవడి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఫుడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణ కొరవడిందని, తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలన్నారు. తనిఖీలు నిర్వహించినప్పుడే విక్రయదారులు నాణ్యతా, ప్రమాణాలు, శుభ్రత పాటిస్తారని ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు హక్కులు తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బీసీ హాస్టల్‌లో ఫ్రెషర్స్ డే వేడుకలు


హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న సహాయ సంక్షేమాధికారి షేక్ జబ్బార్

వలేటివారిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక బీసీ హాస్టల్‌లో గురువారం సాయంత్రం వెల్ఫేర్ ఆఫీసర్ మాల్యాద్రి అధ్యక్షతన ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డివిజన్ బీసీ సహాయ సంక్షేమాధికారి షేక్ జబ్బార్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు కొత్తగా చేరే విద్యార్థులకు తోడునీడగా ఉండాలన్నారు. అనంతరం సావిత్రి సోలార్ కంపెనీ ప్రతినిధులు విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ మాల్యాద్రి, ట్యూటర్ దాసరి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు

సూపర్‌సిక్స్ పథకాల పేరిట మోసం

వలేటివారిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాల పేరిట అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఏ ఒక్క పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండల వైసీపీ అధ్యక్షుడు అనుమోల లక్ష్మీనరసింహం విమర్శించారు. మండలంలోని చుండిలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వైసీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల క్యూఆర్ కోడ్‌స్కాన్‌తో కూడిన కరపత్రాలను చూపిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గుత్తా గోపి పొట్టేళ్ల క్రిష్ణయ్య, ఇరపని సతీష్, ఇరపని అంజయ్య, కామినేని నరసింహం, చప్పిడి రాధాకృష్ణ పాల్గొన్నారు.

కేజీబీవీలో వేగంగా నిర్మాణ పనులు

● త్వరలోనే తీరనున్న తరగతి గదుల సమస్య ● అందుబాటులోకి రానున్న డార్మెంటరీ

లింగసముద్రం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): గ్రామ పరిధిలోని జంపాలవారిపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ప్రాంగణంలో డార్మెంటరీ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. సమగ్రశిక్ష నిధులు సుమారు రూ.1.25 కోట్లతో రెండునెలల కిందట అధికారులు ఈ పనులను ప్రారంభించారు.ప్రస్తుతం పిల్లర్లు వేసి, ఫ్లింత్ బీమ్ వేసేందుకు గోడ నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఏఈఈ ఎన్ మస్తానయ్య మాట్లాడుతూ ఈ నిధులతో గ్రౌండ్‌ఫ్లోర్‌లో మూడు అదనపు తరగతి గదులు, టాయిలెట్లు, మొదటి అంతస్తులో డార్మెంటరీ గదులు, టాయిలెట్లను నిర్మిస్తామన్నారు. ఈ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు.కానీ గడువుకు ముందే పనులు పూర్తి చేస్తామని చెప్పారు.

● అనుమతుల కోసం అంచనాలు

గత ప్రభుత్వ హయాంలో ఇదే ప్రాంగణంలో నాడు-నేడు-2 పథకం కింద ఇంటర్ విద్యార్థినులకు ప్రారంభించిన తరగతి గదుల నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. అయితే అధికారులు రూ.30 లక్షలతోగ్రౌండ్‌ఫ్లోర్‌లోని 4 గదులను అసంపూర్తిగా నిర్మించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వీటిని పూర్తి చేసేందుకు అనుమతుల కోసం అంచనాలను రాష్ట్ర ఉన్నతాధికారులకు పంపారు. అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామని ఏఈఈ తెలిపారు.


కేజీబీవీలో జరుగుతున్న డార్మెంటరీ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు

ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే తనిఖీ

● డయాలసిస్ సెంటర్ పనితీరుపై అసంతృప్తి

కందుకూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పటల్‌లోని ఔట్‌పేషెంట్ విభాగం, అత్యవసర విభాగం, జనరల్ వార్డులు, ప్రసూతివిభాగాలను పరిశీలించిన ఆయన అక్కడి రోగులతో మాట్లాడారు. వారికి అందుతున్న చికిత్స, మందుల లభ్యత, ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల హాజరుపట్టికలను, రికార్డులను పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వైద్యులు ఎవరైనా ఎట్టిపరిస్థితుల్లో బయటి మెడికల్ షాపులకు మందులకు రాస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

● సిబ్బంది లేకపోవడంపై ఆగ్రహం

డయాలసిస్ సెంటర్‌లో పేషెంట్లకి తగినట్లుగా సిబ్బంది లేకపోవటంపై అక్కడి మేనేజరుపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. డయాలసిస్ సెంటర్‌కు షాట్ టైమింగ్ ప్రకారం వైద్యసేవలు అందటంలేదని కొందరు రోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. డయాలసిస్ పేషెంట్లకి సరైన చికిత్స అందించేలా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. సమయపాలన పాటించని వైద్యాధికారులు, ఆసుపత్రి సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ శకుంతల, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు ఏరియా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

● ఎమ్మెల్యే ఇంటూరికి కృతజ్ఞతలు

లింగసముద్రం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చినపవనిలో గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ధూపదీప నైవేద్యాలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రభుత్వం నుంచి ప్రతి నెల రూ.10 వేలు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు.దీంతో గురువారం సాయంత్రం ఆలయ అర్చకులు పీ. రమణాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే నాగేశ్వరరావును కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు నాగేశ్వరరావును శాలువా కప్పి, పూలమాలతో సన్మానించారు.

వినాయక చవితి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ


వినాయక చవితి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు

కావలి,ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): భగత్‌సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి సెప్టెంబరు2 వరకు కావలి బ్రిడ్జి సెంటర్‌లో నిర్వహించనున్న వినాయకచవితి ఉత్సవాల పోస్టర్లను గురువారం ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో చవితి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. ఈ కర్యాక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సిద్దూ, కండ్లగుంట మధుబాబు నాయుడు, ఇస్కా విక్రమరెడ్డి, దేవరకొండ శ్రీనివాసులు, ఆలా శ్రీనివాసులు, బాబీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి


సన్మానం అందుకున్న బదిలీపై వెళుతున్న సచివాలయ సిబ్బంది

కలిగిరి, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలగపాడు సచివాలయంలో పనిచేస్తూ బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన ఉద్యోగులకు స్థానిక సచివాలయంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వెలగపాడు, కావలిముస్తాపురం సర్పంచులు దేవనబోయిన వెంకటసుబ్బయ్య, పోలవరపు సుబ్బానాయుడు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ప్రారంభమైన తరువాత సచివాలయ సిబ్బంది ప్రభుత్వ పథకాలు అమలులోను, గ్రామాలభివృద్ధిలో సమర్థవంతంగా విధులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సీనియర్, జూనియర్ సహాయకులు గోపీనాథ్, శ్రీనివాస్ దీక్షితులు, పంచాయతీ కార్యదర్శి తనూజ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీకళాశాల అధ్యాపకుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

కందుకూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు గురువారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకసంఘాల నాయకులు మాట్లాడుతూ అన్ని విభాగాలలో బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం తమ విభాగంలో మాత్రం బదిలీలు నిర్వహించలేదని, తక్షణం అధ్యాపకుల బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో ఎయిడెడ్ అధ్యాపకులను ప్రభుత్వ కళాశాలల్లో నియమిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో 42ను రద్దుచేయాలని, ఇతర రాష్ట్రాల్లో ఉన్నవిధంగా తమను అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్లుగా గుర్తించాలని, ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణచర్యలు చేపట్టకుంటే ఈనెల 18న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకసంఘాల నాయకులు పీ. రాజగోపాలబాబు, ఎన్. తిరుపతిస్వామి, బీ. కమలబాబు, ఎన్వీ శ్రీహరి, ఏడుకొండలు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసనకు బోధనేతర సిబ్బంది డీ. రాంబాబు నేతృత్వంలో సంఘీభావం తెలిపారు.

చేనేతకు రాయితీలు శుభపరిణామం : సీపీఐ

నెల్లూరు (వైద్యం), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించటం శుభపరిణామమని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయం వద్ద చేనేత జెండాను ఆవిష్కరించారు. అంకయ్య, చేనేత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేషయ్య మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా చేనేత ఉత్పత్తులపై ఉన్న 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట సురేష్, పముజుల చంద్రశేఖర్, బైన రాజశేఖర్ పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో చేనేత దినోత్సవం

నెల్లూరు (వైద్యం), ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం 11వ జాతీయ చేనేత దినోత్సవం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సవిత చిత్రపటాలకు పాలబిషేకం చేశారు. ఉత్తమ చేనేత కళాకారులను సత్కరించారు. నాయకుడు పీఎల్ రావు మాట్లాడుతూ చేనేతల మగ్గానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పవర్ మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం శుభపరిణామమన్నారు. అలాగే క్యాబినెట్‌లో నేతన్న భరోసా కోసం రూ.2500 ఇస్తామని పేర్కొనడం ఆనందంగా ఉందన్నారు.

ముగిసిన తల్లిపాల వారోత్సవాలు


వీవీ పాలెం : తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సునీత

వలేటివారిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెర్లోపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సునీత మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే మొదటి టీకాలాగా పనిచేస్తుందని తెలిపారు. శిశువుకు కావాల్సిన పోషకాలు లభిస్తాయని తెలిపారు. అంతేకాక జీర్ణక్రియను సులభతరం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ టీచరు వసుంధర, అంగన్‌వాడీ కార్యకర్తలు రమ, భారతి, మనోహర, హైమ, తదితరులు పాల్గొన్నారు.

● కొండాపురం : ఐసీడీ ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలు గురువారం ముగిశాయి. సాయిపేట (మెయిన్) అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఆరోగ్య ఉపకేంద్రం ఎమ్ఎల్‌హెచ్‌పీ మార్గరెట్ మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమన్నారు. అనంతరం ఆమె గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందచేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మమత, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు,

● చిట్రగుంట : పసిబిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేష్ఠమని కావలి ఐసీడీఎస్ సీడీపీవో సౌజన్య అన్నారు. బోగోలు మండలం ఏబీకండ్రికలో తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనమ్మ, ప్రశాంతి, సుశీల, లక్ష్మీకాంతమ్మ, ఎంఎస్‌కే ప్రియాంక, ఏఎన్ఎం సలోమి పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణానికి పటిష్ట ఏర్పాట్లు

కావలి, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి పటిష్ట ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఆర్టీసీ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ (డీసీటీ) మేనేజరు ఆర్. రమేష్ తెలిపారు. కావలి డిపోను గురువారం ఆయన సందర్శించి డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సుప్రయాణ పథకం విజయవంతం కావాలంటే డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ల పాత్ర ముఖ్యమన్నారు. ఈ పథకం ప్రారంభమయ్యాక కండక్టర్, డ్రైవర్ ప్రయాణికులతో సానుకూలంగా స్పందించి, ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అలాగే మెకానిక్‌లు బస్సుల లోపాలను గమనించి మంచి కండిషన్‌లతో సర్వీస్‌లను అందించాలన్నారు. అనంతరం బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపోమేనేజరు ఆదినారాయణ, అసిస్టెంట్ మేనేజరు ఎం. కల్పనారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్‌కే ఖాజామొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటిండెంట్ ఎం. రామకృష్ణ పాల్గొన్నారు.


కావలి డిపో ఆవరణాన్ని పరిశీలిస్తున్న డీసీటీ మేనేజరు రమేష్ తదితరులు

● కందుకూరు, (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపోలో డిప్యూటీ సీటీఎం కె.రమేష్ గురువారం తనిఖీలు నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు, కార్మికులతో గేటు మీటింగు ఏర్పాటు చేసి ఈనెల 15 నుంచి మహిళాస్త్రీశక్తి పథకం ప్రారంభం కానున్న తరుణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తపై సలహాలు ఇచ్చారు. మహిళల రద్దీని దృష్టిలో ఉంచుకుని వారికి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఎం శ్రీనివాసరావు, ఏఎం శివప్రసాద్, ఎంఎఫ్ రాజ్యలక్ష్మి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రేమించినందుకు కక్ష సాధింపులా!?

దళిత గ్రామంపై అగ్రకులాల దాడి అమానుషం

అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

అల్లూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : అగ్రకులానికి చెందిన ఓ యువతిని నిజాయితీగా ప్రేమించి పెళ్లిచేసుకున్న పాపానికి వారి దౌర్జన్యానికి దళిత గ్రామమే బలైందని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లు సాల్మన్‌రాజు అన్నారు. ఈ ఘటనకు నిరసనగా అల్లూరు పాతబస్టాండు కూడలిలో గురువారం దళితులతో కలసి నిరసన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోగోలు మండలం తెల్లగుంట పంచాయతీ దళితవాడపై అదే మండలం సిద్దనపాలెంకు చెందిన అగ్రకులాలవారు ఈనెల 2న ఎవరూ లేని సమయంలో గ్రామంలోకి ప్రవేశించి ఇళ్లపై దాడులు చేసి మహిళలు, పిల్లలు అనికూడా చూడకుండా దాడులు చేయడం దారుణమన్నారు. ఇటువంటి దాడులు చేసినా పోలీసులు కేసు కట్టకుండా నీరుగార్చే కుట్ర చేశారని, తామంతా ఏకతాటిపై నిలవడంతో కేసు నమోదు చేశారని అన్నారు. కులవివక్ష లేకుండా రాజ్యాంగబద్ధంగా బాధితులకు న్యాయం చేయాలని తామంతా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పప్పు సుధాకర్, గంగపట్నం సతీష్, దర్శిగుంట వాసు, కాకాని ప్రభాకర్, పంగులూరు సుధాకర్, కర్రా మల్లికార్జున, ఇమ్మానియేలు తదితరులు పాల్గొన్నారు.


పాతబస్టాండు కూడలిలో నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు

ఇంజనీరింగ్ తరగతుల ప్రారంభం


పూజలో పాల్గొన్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కందుకూరు, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషిచేస్తే.. మేము వారిని సాంకేతికంగా కమ్యూనికేషన్ స్కిల్స్‌తో, ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో తగిన నైపుణ్యాలతో తీర్చిదిద్దుతామని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల విజయ్‌శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాలలో ఫస్ట్ఇయర్ ఇంజనీరింగ్ తరగతులను గురువారం పూజా కార్యక్రమంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి భవిష్యత్తును బలంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం జరుగుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ రవికుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థి కళాశాలలో అడుగుపెట్టిన మొదటిరోజే మార్గదర్శకంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వీ. హరిబాబు, సూరియాషిహాబ్, డీ. కొండలరావు, జీ. సురేష్, జే. సింగయ్య, శర్మ, జీ. ప్రసాద్, శైలేష్‌కుమార్, షరీఫ్, ఆశామాధవి, హిమబిందు, సులోచన తదితరులు పాల్గొన్నారు.

ఈ రోడ్డుపై ప్రయాణం నరకం!

వలేటివారిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వలేటివారిపాలెం నుంచి లింగసముద్రం మండలం ముక్తేశ్వరం గ్రామానికి వెళ్లే మట్టిరోడ్డు అధ్వానంగా ఉంది. రోడ్డుకు రెండు వైపులా చిల్లచెట్లు పెరిగాయి. వర్షాలు కురవడంతో ఈ రోడ్డుపై ట్రాక్టర్లు, ఇతర వాహనాలు తిరగడంతో పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ గోతులతో ద్విచక్ర వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా మరమ్మతులు కూడా చేయలేదు. లింగసముద్రం మండలం బంగారక్కపాలెం, ముక్తేశ్వరం, విశ్వనాథపురం, మాలకొండ్రాయుడుపాలెం, వీఆర్‌కోట, కల్లవళ్ల తదితర గ్రామాలకు నిత్యం ఈ రోడ్డుపై పదుల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



ఎండిన చెట్టు కూల్చకుంటే ముప్పే

వలేటివారిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయం పక్కనే వేపచెట్టు ఎండిపోయి కూలిపోయేలా ఉంది. కార్యాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలు ఆ చెట్టు కింద నిల్చుంటారు. ఆ సమయంలో కూలి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రమాదం జరగకముందే ఆ చెట్టును తొలగించాలి.





కుంకుడాకుపై లక్ష్మీదేవి

వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని మండలంలోని మహమ్మదాపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ డ్రాయింగ్ మాస్టర్ పచ్చా పెంచ లయ్య కుంకుడు ఆకుపై వరలక్ష్మీ దేవి సూక్ష్మ చిత్రాన్ని గీశారు. లక్ష్మీ దేవిని పూజిస్తే అష్టైశ్వర్యాలు లభిస్తా యని భక్తుల విశ్వాసం. అందుకే ఆ తల్లి కరుణా కటాక్షాలు అందరి పైన ఉండాలని ఈ చిత్రాన్ని గీసినట్లు ఆయన తెలిపారు. పెంచ లయ్య కుంచె నుంచి జాలువారిన ఈ చిత్రం కళాత్మకంగా .. భక్తిప్రబోధకంగా ఉందని భక్తులు అభినందించారు.

- పొదలకూరు, (ఆంధ్రజ్యోతి)

విద్యార్థుల 'వృక్షాబంధన్'!

ప్రకృతి పరిరక్షణలో ప్రధాన భూమిక పోషించే చెట్లను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొంటూ అనంతసాగరం మండలం చిలకల మర్రి ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తుగా గురువారం 'చెట్లకు రాఖీలు కడదాం.. ప్రకృతిని కాపాడుకుందాం.' అంటూ విద్యార్థులు చెట్లకు రాఖీ కట్టి ప్రతిజ్ఞ చేశారు. ఆ సందర్భంగా ఆ పాఠశాల హెచ్ఎం ప్రసాద్‌రెడ్డి మొక్కలు పెంచడంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు

- అనంతసాగరం, (ఆంధ్రజ్యోతి)





మాలకొండ హుండీల ఆదాయం రూ. 72,15,189

వలేటివారిపాలెం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాల కొండ శ్రీమాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామికి 7 శనివారాలగానూ 20 హుండీల ద్వారా రూ72,15,189 ఆదాయం లభించినట్లు ఆలయ డిప్యూటీ కమి`షనర్ ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. మాలకొండ ఆలయంలోని కల్యాణ మండపంలో అమరావతి శ్రీఅమరలింగేశ్వరుడి ఆలయ సహాయ కమిషనర్ కే. రేఖ పర్యవేక్షణలో గురువారం హుండీల లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో నగదుతోపాటు 278 గ్రాములు బంగారం, 885 గ్రాములు వెండి కూడా వచ్చినట్లు ఆలయ డీసీ వివరించారు.

ఈ కలప ఇంతేనా!?

- హైవే నిర్మాణంలో తొలగించిన చెట్లు
- సేకరించిన కలప వేలం నిర్వహణలో అలసత్వం
- ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తున్న వైనం
- ప్రభుత్వ ఆదాయానికి గండి

ఉదయగిరి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : అటవీ శాఖాధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ ఆదాయానికి శాపంగా మారుతోంది. జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి రిజర్వు ఫారెస్టులో తొలగించిన చెట్ల నుంచి వచ్చిన కలపకు వేలం నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఉదయగిరి అటవీ శాఖ పరిధిలోని సీతారామపురం వద్ద జాతీయ రహదారి (గ్రీన్‌ఫీల్డ్) నిర్మాణం జరుగుతోంది. ఈ రహదారి నిర్మాణం రిజర్వు ఫారెస్టు మీదుగా వెళుతుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రిజర్వు ఫారెస్టులో ఉన్న వివిధ రకాల చెట్లను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకుగాను ప్రభుత్వం కూలీలు, రవాణాకు సుమారు రూ.17.50 లక్షలు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు ఈ ఏడాది మార్చిలో చెట్లను నరికి సుమారు 300 టన్నుల కలపను టిప్పర్ల సహాయంతో ఉదయగిరి అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణానికి తరలించి నిల్వ చేశారు. అయితే, 5 నెలలు కావస్తున్నా ఇంతవరకు అధికారులు వేలం నిర్వహించలేదు. దీంతో కలప ఎండకు ఎండు తూ, వానకు తడుస్తూ పురుగు పట్టి పుచ్చిపోతోంది. ప్రస్తు తం టన్ను కర్ర ధర రూ.3వేల నుంచి రూ.3,500 వరకు పలుకుతోంది. అప్పట్లోనే అధికారులు కలపకు వేలం నిర్వహించి ఉంటే ప్రభుత్వానికి ఆదాయం వచ్చి ఉండేది. ప్రస్తుతం కర్ర ఎండిపోయి, పురుగు పట్టడంతో బరువు తగ్గి ప్రభుత్వానికి నష్టం చేకూర్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కలపకు వేలం నిర్వహిస్తే ప్రభుత్వానికి కాస్తయినా ఆదాయం చేకూరుతుందని పలువురు పేర్కొంటున్నారు.



ఉదయగిరి అటవీ శాఖ కార్యాలయంలో నిల్వ చేసిన కలప

ఉన్నతాధికారులకు నివేదించాం

మా కార్యాలయ ఆవరణలో నిల్వ ఉంచిన కలపకు వేలం వేసేందుకుగాను ఉన్నతాధికారులకు నివేదికలు పంపాం. తదుపరి ఆదేశాల ప్రకారం త్వరలో వేలం నిర్వహిస్తాం.

- బీఎస్ కుమారరాజా, అటవీ శాఖాధికారి, ఉదయగిరి

కొండాపురంలో

ప్రభుత్వ భూముల ఆక్రమణ

- ఆపై పక్కా భవనాల నిర్మాణం, పట్టించుకోని అధికారులు
- భూముల ధరలు పెరగడమే ఇందుకు కారణం
- ఫిర్యాదుచేస్తేనే కదులుతున్న యంత్రాంగం

కొండాపురం, ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): ఆక్రమణలకు హద్దులు లేవంటూ మండలంలోని ప్రభుత్వ భూములను బడాబాబులు ఆక్రమించుకుంటున్నారు. అంతేకాక కంచె వేసుకుని, పక్కా నిర్మాణాలు కూడా చేపడుతున్నారు. వ్యవసాయానికి పనికి వచ్చే భూముల్లో సాగు చేస్తున్నారు. ఇదంతా తెలిసినా పంచాయతీ పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదని మండలవాసులు అంటున్నారు.

ధరల పెరుగుదలే కారణం

భూముల ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో ఆక్రమణలు ఎక్కువయ్యాయి. దీంతో ఖాళీగా ఉన్న సర్కారు భూములపై అక్రమార్కుల కన్నుపడింది. విలువయిన ఖాళీ స్థలాల్లో గద్దల్లా వాలిపోతున్నారు. ఇలా ఆక్రమించుకుంటూపోతే రానున్న రోజుల్లో ప్రభుత్వ భూమే ఉండదు. మండలంలోని 19 పంచాయతీల్లోనూ భూ ఆక్రమణలు జరుగుతున్నాయి. గ్రామస్థులు ఫిర్యాదుచేస్తేనే అధికారులు కదులుతున్నారేతప్ప లేకుంటే తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని గానుగపెంట పంచాయతీలో ఖాళీగా ఉన్న వాగులు, మేత పోరంబోకు, మందబయలు భూములను ఎకరాలకు ఎకరాలను బడాబాబులు ఆక్రమించుకుంటున్నారు.ఆ గ్రామంలో 2150 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉండగా, అందులో అటవీ పోరంబోకు 1500, మాగాణి సుమారు 250, అసైన్డ్ భూమి సుమారు 390 ఎకరాల వరకు ఉంది. ఒక్క గానుగపెంటలోనే దాదాపు ఐదు ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయినట్లు గ్రామస్థులు తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు.



గానుగపెంట పంచాయతీలోని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన కట్టడాలు

అన్నీ గ్రామాల్లోనూ ఆక్రమణలే..

ఇలా మండలంలోని అన్నీ గ్రామాల్లోనూ 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురయినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నేకునాంపేట పంచాయతీలో కుంట భూమిని పక్కనే ఉన్న రైతు కుంటను పూడ్చడానికి ప్రయత్నిస్తుంటే గ్రామస్థులు అడ్డుకొని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అలాగే సాయిపేటలో మందబయలు భూమిని ఆక్రమించి కట్టడాలు చేస్తుంటే గ్రామస్థులు సబ్‌కలెక్టరుకు ఫిర్యాదుచేశారు. పరిశీలించిన ఆమె సర్వేచేసి కట్టడాలను తొలగించాలని ఆదేశించినా ఫలితంలేదు. ఈవిషయంపై తహసీల్దార్ సురేష్‌బాబును వివరణకోరగా ప్రభుత్వ భూములు ఆక్రమణపై ఫిర్యాదులు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. గానుగపెంట పంచాయతీలో యజమాని తన పొలం పక్కనే ఉన్న సర్వే నంబరు 18లో పోరంబోకు భూమిలో సుమారు 2 ఎకరాలు ఆక్రమించుకొన్నారు. నేడు మార్కెట్లో దాని విలువ సుమారు రూ. 50 లక్షల వరకు ఉంటుందని, రెవెన్యూ అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు సర్వేచేసి సదరు భూమిని ఖాళీ చేయమని అక్రమణదారుడికి చెప్పినా ఫలితం లేకపోయింది.

13న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రాక

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈ నెల 13న జిల్లాలో పర్యటించనున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు సీపా రెడ్డి వంశీధర్‌రెడ్డి తెలిపారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన మాధవ్ అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నారని, ఈ క్రమంలో నెల్లూరుకు వస్తున్నట్లు చెప్పారు. 13వతేదీ ఉదయం వేదాయపాళెం సెంటర్‌లో చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం ఆత్మకూరు బస్టాండ్ వద్దనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పిస్తారని తెలిపారు. వీఆర్సీ మైదానం నుంచి కస్తూర్బా కళాక్షేత్రం వరకు జరిగే ర్యాలీలో పాల్గొంటారని, ఆ తర్వాత జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారని వెల్లడించారు. మధ్యాహ్నం మీడియాతో చిట్‌చాట్ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం 5 గంటలకు చిన్నబజార్‌లో స్వర్ణకారులతో సమావేశం అవుతారని తెలిపారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

రొయ్యకు శోకం

(5వ పేజీ తరువాయి)

ఎగుమతి సంస్థ బీఎంఆర్ సంస్థ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు మంత్రులు, అధికారుల బృందాలతో సంక్షోభం నుంచి బయటపడే మార్గాలను అన్వేషిస్తున్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఇలాంటి విపత్తులను శాశ్వతంగా ఎదుర్కొనే దిశగా స్థానిక మార్కెట్‌ను వృద్ధి చేసుకోవాలని ప్రాథమికంగా నిర్ణయం జరిగింది. దేశంలో స్థానికంగా రొయ్యల వినియోగం చాలా తక్కువగా ఉంది. లక్ష టన్నుల దిగుబడి వస్తే దేశం లోపల 10వేల టన్నులు కూడా తినడం లేదు. స్థానిక వినియోగం పెరిగేలా చేయడానికి అవసరమైన చర్యలకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

అగ్నిమాపక శాఖ డీజీకి సత్కారం

నెల్లూరు(క్రైం) : అగ్నిమాపక శాఖ రాష్ట్ర డైరెక్టర్ జనరల్(డీజీ)గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరమణను ఆ శాఖ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే చంద్రశేఖర్ విజయవాడలో మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సత్కరించారు.

ఆ ప్రాంతాలకు

ఉపశమనం కలిగేనా!?

అశాస్త్రీయంగా నాడు జిల్లాల విభజన ● కందుకూరు, గూడూరు ప్రాంతాలకు అన్యాయం

పాత జిల్లాల్లో కలిపేందుకు మంత్రులతో ప్రత్యేక కమిటీ

రెండుప్రాంతాల్లోనూత చిగురిస్తున్న ఆశలు

నెల్లూరు, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనను చేపట్టేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడంతో కందుకూరు, గూడూరు ప్రాంతవాసుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. 1970కు ముందు వరకూ కందుకూరుతోపాటు కనిగిరి, దర్శి, పొదిలి ప్రాంతాలు నెల్లూరులోనే ఉన్నాయి. అయితే ఒంగోలుకు చుట్టూ ఉన్న ప్రాంతాలు తమను ప్రత్యేక జిల్లా కిందకు తీసుకురావాలని డిమాండ్లు చేశాయి. జిల్లా కేంద్రం చాలా దూరంలో ఉండటంతో తమకు పాలనా పరంగా అన్యాయం జరుగుతోందంటూ నాడు ప్రజలు ఆందోళనలు చేశారు. ఆ క్రమంలోనే నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలను వేరు చేసి ప్రకాశం జిల్లాగా 1970లో ఏర్పాటు చేశారు. అప్పటినుంచి కందుకూరు ప్రాంతానికి ఒంగోలుతో మంచి అనుబంధం ఏర్పడింది. అయితే ఎక్కడైనా అభివృద్ధి చెందే కొద్దీ పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేస్తుంటారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో మాత్రం అందుకు భిన్నంగా పాలన సాగింది. ఎప్పుడో 52 ఏళ్ల క్రితం నెల్లూరు నుంచి విడిపోయిన కందుకూరును మళ్లీ తిరిగి నెల్లూరులోకి తీసుకొచ్చారు. కందుకూరు నుంచి నెల్లూరుకు 120 కిలోమీటర్ల దూరం. అక్కడ నుంచి ప్రజలు పనులపై జిల్లా కేంద్రానికి రావాలంటే ఒక పూట పడుతోంది. రెండు, మూడు బస్సులు మారాల్సిన పరిస్థితి. అదే ఒంగోలుకు కేవలం 45 కిలోమీటర్లు మాత్రమే.



కుందుకూరు పట్టణం

పాలనా పరిస్థితులు

గూడూరు, కందుకూరు ప్రాంతాలు రెండు జిల్లాల కేంద్రాలకు సుదూర దూరంలో ఉన్నాయి. దీంతో జిల్లా అడ్మినిస్ట్రేషన్ పరంగా చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లా స్థాయి అధికారులు ఆయా ప్రాంతాలపై ఎక్కువగా దృష్టి పెట్టలేకపోతున్నారు. నెల్లూరు నుంచి కందుకూరుకు అధికారులు వెళ్లిరావాలన్నా, అక్కడి నుంచి ఉద్యోగులు నెల్లూరుకు వచ్చి వెళ్లాలన్నా అవస్థలు పడుతున్నారు. 2022లో జిల్లాల విభజన సమయంలో గూడూరును నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని అప్పటి కలెక్టర్ ప్రతిపాదించారు. కానీ ప్రభుత్వ స్థాయిలో ఈ ప్రతిపాదనను పరిగణలోకి తీసుకోలేదు. ఇప్పుడు కూడా అధికారులు, ఉద్యోగులు కందుకూరును ప్రకాశం జిల్లాలోకి మార్చి, గూడూరును నెల్లూరు జిల్లాలోకి తీసుకురావడం మంచిదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

- నెల్లూరు, ఆంధ్రజ్యోతి

గూడూరు ప్రాంతం

గూడూరు ప్రాంతం మొదటి నుంచీ నెల్లూరు జిల్లాలోనే భాగమై ఉంది. భౌగోళికంగా చూసుకున్నా, సంప్రదాయాల పరంగా చూసుకున్నా సారూప్యత ఒకేలా ఉంటుంది. నెల్లూరుకు 30 కిలోమీటర్ల దూరంలోనే ఉండే ప్రాంతం కావడంతో ఎక్కువగా నెల్లూరుతో సంబంధాలు ఉన్నాయి. మానవ, ఆర్థిక, వ్యాపార, రాజకీయ సంబంధాలు నెల్లూరు, గూడూరు మధ్య బలంగా ఉన్నాయి. ఇంతటి బలమైన సంబంధాలున్న ప్రాంతాన్ని అక్కడి ప్రజల మనోభావాలకు విరుద్ధంగా తిరుపతి జిల్లాలో కలిపారు. గూడూరు నుంచి తిరుపతికి సుమారు 100 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ముఖ్యంగా కోట, వాకాడు ప్రాంతాల ప్రజలు తిరుపతికి వెళ్లాలంటే నానా అవస్థలు పడాలి. తమను తిరుపతిలో కలపొద్దని, నెల్లూరులోనే కొనసాగించాలంటూ మొదటి నుంచీ అక్కడి ప్రజలు కోరుతున్నారు. ఇప్పుడు కూడా అక్కడ ఆందోళనలు జరుగుతున్నాయి. గూడూరు డివిజన్ తిరుపతి జిల్లాలోకి వెళడంతో ఆ ప్రభావం పక్కన ఉండే సైదాపురం, రాపూరు, మనుబోలు మండలాలపై పడింది.



మార్గదర్శి, బంగారు కుటుంబాల ఎంపిక వేగవంతం

సీఎస్‌తో కలెక్టర్ ఆనంద్

నెల్లూరు(హరనాథపురం), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పీ-4 కార్యక్రమం ద్వారా మార్గదర్శి, బంగారు కుటుంబాలను ఎంపిక చేసేందుకు చర్యలు వేగవంతం చేశామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి స్వర్ణాంధ్ర పీ-4పై ప్రభుత్వ ప్రధాన కార్య దర్శి విజయానంద్ జిల్లా కలె క్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించా రు. నెల్లూరులోని కలెక్టరేట్ శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్ పాల్గొన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 18,870 బంగారు కుటుంబాలు, సుమారు 5వేల మార్గదర్శులను ఎంపిక చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 30వేల బంగారు కుటుంబాలను ఎంపిక చేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ కూడా పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, పక్కన జేసీ కార్తీక్

ఉత్సాహంగా జిల్లాస్థాయి క్రీడాపోటీలు

నెల్లూరు(విద్య), ఆగస్టు 7 (ఆంధ్ర జ్యోతి) : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో గురువారం జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. బాల, బాలికలు ఉత్సా హంగా పాల్గొన్నారు. ఈ పోటీలను ప్రారంభించిన డీఎస్‌డీవో యతిరాజ్ మాట్లాడుతూ నాలుగు రోజులు జరిగే ఈ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను జోనల్ పోటీలకు, అక్కడ విజయం సాధించిన వారిని రాష్ట్ర పోటీలకు పంపిస్తామని చెప్పారు.



బాక్సింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీఎస్‌డీవో యతిరాజ్

రూ.10.25 కోట్లతో బిలకూట క్షేత్రం అభివృద్ధి

బిట్రగుంట, ఆగస్టు 7 (ఆంధ్ర జ్యోతి): బోగోలు మండలం కొండ బిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో రూ.10.25 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన నిలిచిపోయిన శ్రీవారి పుష్కరిణి పనులను పరిశీలించారు. అనంతరం కోనేటికి చుట్టూ రక్షణ వలయం, ఆలయ మహాప్రాకార నిర్మాణంపై ఈవో రాధాకృష్ణ, విశ్రాంతి ఇంజనీరు గోపీకృష్ణతో చర్చించారు. ఆలయా నికి దక్షణ దిక్కున వేదపాఠశాల నిర్మాణానికి సంబంధిం చిన స్థలాన్ని కూడా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కోనేటి పనులను ఎంపీ వేమిరెడ్డి దంపతులు రూ.2 కోట్ల సొంత నిధులతో చేపట్టనున్నట్లు చెప్పారు. స్వామి, అమ్మవార్లను దర్శించేం దుకు వచ్చే ప్రముఖు లు విశ్రాంతి తీసుకునేం దుకుగాను అతిథి గృహాల నిర్మాణానికి దేవదాయశాఖ ఆనం రామనారాయణరెడ్డి రూ. 2 కోట్లు విడుదల చేయించారని తెలిపారు. దక్షిణ గాలిగోపుర నిర్మాణానికి రూ. 2.65 కోట్లను టీటీడీ మం జూరు చేయగా, త్వరలో టెండర్లు పిలువను న్నట్లు వివరించారు. మండలానికి చెందిన ప్రవాస భారతీయులు బచ్చు కృష్ణకుమార్- సంధ్య దంపతులు రెండు కోట్లతో పడమర గాలిగోపుర నిర్మాణం చేసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. ఈ నెల 10న నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎం.నాగేశ్వరరావు, కే.మధు బాబు, ఆర్.విజయ్‌కుమార్, సీహెచ్.వెంకటే శ్వర్లు కే.వెంకటేశ్వర్ల రెడ్డి, రంగయ్య, మహేష్ రెడ్డి, సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



శ్రీవారి ఆలయ మహాప్రాకారంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి

చేనేత రంగానికి ప్రత్యేక స్థానం

- కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం
- డీఆర్వో హుస్సేన్ సాహెబ్

నెల్లూరు(వ్యవసాయం), ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): దేశంలో చేనేత రంగానికి ప్రత్యేక స్థానం ఉందని జిల్లా రెవెన్యూ అధికారి(డీఆర్వో) హుస్సేన్ సాహెబ్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మన చేనేతలు తయారుచేసిన వస్త్రాలు దేశవిదేశాల్లో ఖ్యాతిని గడించాయని చెప్పారు. అయితే ప్రాశ్చాత్య వస్తువుల మోజులో పడి మన దేశ సంపదను మర్చిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. ప్రతిఒక్కరూ చేనేత వస్త్రాలు ధరించడం, చేతన కళను బతికించుకోవడం ఒక బాధ్యతగా భావించాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమానికి ముందు కలెక్టరేట్ ప్రాంగణంలో చేనేత వస్త్రాల ప్రదర్శనను డీఆర్వో ప్రారంభించారు. చేనేత, జౌళిశాఖ ఏడీ శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారి మారుతీ ప్రసాద్, ఎల్‌డీఎం మణిశేఖర్, డీసీవో గుర్రప్ప, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, చేనేత కార్మిక సంఘాల నాయకులు బుధవరపు బాలాజీ, కడిమి వెంకట శేషయ్య, సజ్జా వెంకట సురేష్, పముజుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు చేనేత కార్మికులు, కార్మిక సంఘాల నాయకులను సన్మానించారు.



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను తిలకిస్తున్న డీఆర్వో హుస్సేన్‌సాహెబ్, పక్కన చేనేత సంఘాల నాయకులు

ఐఆర్ ప్రకటించాలి

నెల్లూరు(విద్య) : ప్రభుత్వం పీఆర్సీ కమిటీని వేసి ఐఆర్‌ను ప్రకటించాలని బీటీఏ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వేణుగోపాల్ కోరారు. నెల్లూరులోని పలు పాఠశాలల్లో గురువారం బీటీఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే పీఆర్సీని అమలు చేయాలని, బకాయిలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి మాస ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధ్యా యులకు ఓపీఎస్ అమలు చేయాలన్నారు. సమస్యలపై త్వరలో సంఘాల న్నీ కలిపి ఉమ్మడి పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆదినారాయణ, నాయకులు చెన్న కేశవులు, సంపత్‌కుమా ర్, రాజశేఖర్, సుజాత, రాంబాబు, మహేంద్ర పాల్గొన్నారు.